
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-3-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 30 పేజీలు: 12 వెల: 6.50



సూపర్-8లో విండీస్‌పై భారత్ గెలుపు
సెమీస్‌లోకి అడుగిడిన టీమిండియా
5న వాంఖడేలో ఇంగ్లండ్‌తో తలపడనున్న భారత్
ఆటలో



ఆదివారం అమెరికా, ఇజ్రాయెల్ దళాల క్షిపణిదాడులకు భస్మీపటమవుతున్న ఇరాన్‌లోని పలుప్రాంతాలు



# ఖమేనీ ఖతం

ఇరాన్ రక్షణమంత్రి, మరో ఐదుగురు కమాండర్లనూ హతమార్చిన అమెరికా, ఇజ్రాయెల్ దళాలు

ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అలీ రెజా అరాఫీ 2లో



ఖమేనీ నివాసం పూర్తిగా నేలమట్టం
ఇరాన్ ప్రజలకు మహోపకారం చేశామన్న ట్రంప్
తాజా పరిణామాలతో పశ్చిమాసియా అల్లకల్లోలం
ఎటు చూసినా డ్రోన్‌లు, మిసైళ్లు, బాంబు పేలుళ్లతో జనం హాహాకారాలు
ప్రతీకారం తీర్చుకొంటామన్న ఇరాన్
అంతు చూస్తామని ట్రంప్ తీవ్ర హెచ్చరిక

**టెహ్రాన్, మార్చి 1:** ఇరాన్ సుప్రీం లీడర్ అయొతొల్లా అలిఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్ సేనలు అంతం చేసాయి. ఈ రెండుదేశాలు జరిపిన సంయుక్త దాడులతో ఖమైనీ చనిపోయారని ముందుగానే ప్రకటించినా ఇరాన్ మాత్రం ధృవీకరించలేదు. చివరకు ఖమైనీ ఆశ్రయం పొందుతున్న నివాసంపూర్తిగా నేలమట్టం కావడంతో సుప్రీం లీడర్ ఇక లేనట్లుగానే నిర్ధారించిన టెహ్రాన్ ఖమైనీ మృతిచెందారని ప్రకటించింది. ఇరాన్ మతపెద్ద అమరుడయ్యారని ప్రభుత్వ ప్రసార సంస్థ ఇరిబ్ ఆదివారం ఉదయం ప్రకటించింది. 86 యేళ్ల ఖమైనీ ఆయన ఆఫీసులోనే శనివారం ఉదయంవేళల్లో చనిపోయారని ఇరాన్ ధృవీకరించింది. ఇజ్రాయెల్ ముందు రోజే ఇరాన్ అగ్రనేతను అంతంచేసామని, ఆయన కాంపౌండ్‌లోనే చంపివేసినట్లు ప్రకటించింది. సీనియర్ ఇజ్రాయెలీ అధికారి ఆయన మృతదేహాన్ని గుర్తించామని కూడా ప్రకటించారు. ఇజ్రాయెల్ ఛానెళ్లు ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు ఖమేనీ మృతదేహం చూపిస్తున్న ఫోటోలను ప్రసారం చేసాయి. ఆయన మృతదేహాన్ని టెహ్రాన్ కాంపౌండ్‌లోనే స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. ఇక ఇరాన్ అగ్రనేతను అంతంచేయడంతో ఇపుడు ఇరాన్‌లో రాజకీయ అనిశ్చితి నెలకొంది. ఇస్లామిక్ రిపబ్లిక్ రెండో అగ్రనేత కూడా హత్యకు గురికావడంతో టెహ్రాన్ భవిష్యత్తు సందేహాస్పదంగా మారింది. ముందురోజే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్‌మీడియా ట్రూత్‌లో >>2



## వేట్లపాలెం విస్ఫోటం
# నలుగురు సస్పెన్షన్

మృతుల కుటుంబాలకు తక్షణ సాయం రూ.20లక్షలు ఇచ్చాం
అధికారుల బాధ్యతారాహిత్యంపై కఠిన చర్యలు
నిర్లక్ష్య అధికారుల ఆస్తులు బాధితులకు అప్పగిస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** వేట్లపాలెం బాంబు విస్ఫోటనం ఘటనలో అధికారు బాధ్యతారాహిత్యం స్పష్టంగా కన్పిస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు వాఖ్యానించారు. ఈ ఘటనలో నలుగురు కీలక అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేసామన్నారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సంఘటన స్థలాన్ని తాను స్వయంగా పరిశీలించానన్నారు.అక్కడి బాధిత కుటుంబాలను. ఘటనలో గాయపడిన వారిని పరామర్శించామన్నారు.మృతుల కుటుంబాలు ఒక్కంటికి తక్షణసాయంగా రూ. 20లక్షలను అందజేసామన్నారు. క్షతగాత్రులకు ఎక్స్ గ్రేషియా ఇస్తామని వెల్లడించారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని తెలిపారు. కొద్దిరోజుల క్రితమే ఒక సంఘటన జరిగింది, దాని తర్వాత ఇది రెండో ఘటన. రాబోయే రోజుల్లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. ఈ ఘటనపై విచారణ చేసి బాధ్యులను ఫిక్స్ చేస్తాం. ఆర్డీఓ, డీఎస్పీ, జిల్లా లేబర్ ఆఫీసర్, ఫైర్ ఆఫీసర్లను తక్షణం సస్పెండ్ చేస్తున్నాం. విచారణ అనంతరం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం. కొందరు విచ్చల విడితనానికి అలవాటు పడి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. వారిని అరెస్టు చేయడంతోపాటు ప్రాసిక్యూట్ చేస్తాం. వాళ్ల ఆస్తులు కూడా జప్తు చేసి బాధితులకు అప్పగిస్తాం. ఇష్ట ప్రకారం చేయడానికి వీల్లేదు. అనుమతులు వచ్చాక మనుషులను నియమించుకున్నారు తప్ప జాగ్రత్తలు తీసుకోలేదు. పేలుడు పదార్థాలు ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోలేదు. ఎన్ని బాణసంచా కేంద్రాలు ఉన్నాయో సమాచారం తీసుకుంటాం. ఉన్న ప్రొసీజర్స్ కూడా సరిపోవడంలేదు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూములకు అనుసంధానిస్తాం. బాణాసంచా >>2



ఆదివారం అమరావతిలో ఎపి జ్యుడీషియల్ అకాడెమీకి శంకుస్థాపన జరిపిన సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్. చిత్రంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, సిఎం చంద్రబాబు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్ నర్సింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్విఎన్ భట్టి,జస్టిస్ జోయ మాల్య బాగ్చి తదితరులు

న్యాయవ్యవస్థలో మరో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం
శంకుస్థాపన చేసిన సుప్రీం సిజె జస్టిస్ సూర్యకాంత్
అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.165 కోట్లతో నిర్మాణం
పాల్గొన్న హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, సిఎం చంద్రబాబు, పలువురు న్యాయమూర్తులు

# అమరావతిలో న్యాయ అకాడెమీ

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి వేదికగా న్యాయ వ్యవస్థలో మరో చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. పిచ్చుకలపాలెం వద్ద ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో శం కుస్థాపన చేశారు. రూ.165 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే అకాడమీ మొత్తం 2.05లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. ఇక్కడ ఒకేసారి 120మందిట్రైనీజడ్జిలకు శిక్షణఇచ్చేలా రూపకల్పన చేశారు. అకాడమీలో 500సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆడిటోరియంను నిర్మిస్తారు. జీప్లస్ 8 అంతస్తులతో భారీ హాస్టల్ బ్లాక్ నిర్మాణం ఉంటుంది. అలాగే అమరావతిలో హైకోర్టు జడ్జిల అతిథిగృహానికి సీజేఐ శంకుస్థాపన చేశారు. రూ.69.4కోట్ల వ్యయంతో 50 వేల చదరపు అడుగుల్లో దీని నిర్మాణం ఉంటుంది. శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సీఎం చంద్రబాబుతోపాటు,సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్ నర్సింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్విఎన్ భట్టి,జస్టిస్ జోయ మాల్య బాగ్చి, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, జిఏడి ముఖ్య కార్యదర్శి శ్యామల రావు, మున్సిపల్‌శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందు జుడీషియల్ అకాడమీ, అమరావతి రాజధాని అభివృద్ధి పనులపై రూపొందించిన ఆడియో, వీడియో డాక్యుమెంట్‌ను వీరు తిలకించారు. అనంతరం అమరావతి సీఆర్‌డీఏ పరిధిలో మొత్తం 6,300 చదరపు గజాల స్థలవిస్తీర్ణంలో రూ.69 కోట్ల 40లక్షల అంచనా వ్యయంతో 50వేల చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంలో గ్రౌండ్+3 >>2



ఆదివారం మదురైలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపిన ప్రధాని మోడీ

**మదురై, మార్చి 1:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమిళనాడు అధికార డీఎంకేపై తీవ్ర స్థాయిలో ప్రధాని మోడీ విరుచుకుపడ్డారు. తిరిగి అధికారంలోకి వస్తామని చెబుతున్న డీఎంకేకు అది పీడకలగానే మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం >>2

# తమిళనాట డబులింజన్ ఖాయం

డిఎంకెవన్నీ పీడకలలే: మదురై ర్యాలీలో ప్రధాని మోడీ

## మధ్యవర్తిత్వం ప్రపంచానికి భారత్ సందేశం

విజయవాడలో సుప్రీం సిజె జస్టిస్ సూర్యకాంత్
కోర్టులపై భారం తగ్గించడానికి అదే సరైన మార్గం

2లో





ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

భూమన, సుబ్బారెడ్డి
# ఏం చేశారో బయటపెట్టనా?

వారి దుర్మార్గాలు బయటకు వస్తాయనే నాపై బురద..
టిటిడి పతిష్టను దెబ్బతీస్తున్న వారిని వదలను
వైసిపి వ్యాఖ్యలపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుపతి,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** తెలిసింది మంచి చేయడమేనని వైసిపి నాయకుల్లా అవినీతిఅక్రమాలకు పాల్పడటం కాదని, గతంలో భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన దుర్మార్గాలు బయటకు వస్తాయనే ప్రతీకారంతో బురదజల్లుతున్నారని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తీవ్రంగా విమర్శించారు. తాను వ్యాపారస్థుడినని తనకు ఎన్నో అవకాశాలు వచ్చినా వద్దని దేవునికి సేవచేయాలనే టిటిడికి వచ్చానని ఉద్ఘాటించారు. తాను టిటిడి ఛైర్మన్ అయిన మొదటి రోజు నుండి తనను రాజీనామాచేయాలని ప్రస్తావిస్తున్నారని, దీనివెనుక భూమన చేసిన దుర్మార్గాలు బయటకు వస్తే తిరుపతి ప్రజలే కరుణాకర్‌రెడ్డిని తరిమి తరిమి కొడతారని నాయుడు హెచ్చరించారు. రెండు దశాబ్ధాల క్రిందటి వీడియోను మార్ఫింగ్ చేసి తనపై అసత్య ఆరోపణలు, బురదజల్లే పనులు చేస్తున్న వైసిపిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుచానూరు రోడ్డులో ఓ హోటల్‌లో ఆదివారం మధ్యాహ్నం ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలు వెల్లడించారు. శ్రీవారి దర్శనానికి సంబంధించి గతంలో వాళ్లు భారీగా టికెట్లు అమ్ముకు >>2



మరో మావోయిస్టు నేత
# ముప్పిడి సాంబయ్య లొంగుబాటు

**జమ్మికుంట/హుజురాబాద్, మార్చి1 ప్రభాతవార్త:** దేశ అంతర్గత భద్రతకు విప్లవపార్టీలతో ముప్పు పొంచి ఉందన్న ఇంటలిజెన్స్ వర్గాల బలమైన సమాచారంతో భారత ప్రభుత్వం 16రాష్ట్ర ప్రభుత్వాలను ఒక్క సారిగా మేల్కొలిపి మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థలను కూకటివేళ్లతో పీకిపాడేస్తామంటూ కేంద్ర హోం శాఖమంత్రి అమిత్‌షా ఏముహుర్తంలో నిర్ణయం తీసుకున్నాడో 2024 జనవరి >>2

# తెలుగు మన ఆత్మ గౌరవానికి ప్రతీక



మాతృ భాషను మరింతగా ప్రోత్సహించాలి
తెలుగు ఉనికిని కాపాడుకోవాలి
మహాసభలలో గవర్నర్ అబ్దుల్ నజీర్

**అమలాపురం,మార్చి 1, ప్రభాతవార్త:** సుదీర్ఘ చరిత్రను, మహోన్నత సాహిత్య సంపదను, అద్భుతమైన సాంస్కృతిక వైభవాన్ని కలిగిన తెలుగుభాష తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకని దేశ భాషలందు తెలుగు లెస్సనీ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అన్నారు.డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా కిమ్స్ ప్రాంగణము నందు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ,కిమ్స్ సంయుక్తంగా అధినేత చైతన్య రాజు ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన మూడవ ప్రపంచ తెలుగు మహా సభలలో రెండో రోజు ఆదివారం గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసిన తెలుగు వారందరికీ, హృదయ పూర్వక వందనాలు తెలిపారు.ఈ మూడవ ప్రపంచ తెలుగు మహా సభల వేదికపై మీ ముందు ప్రసంగించడం గొప్ప గౌరవంగా, ఆనందంగా భావిస్తున్నానన్నారు. దేశభాష లందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవ రాయలు మాటలు ఈనాటికి మనకు స్ఫూర్తిని నింపుతున్నా యన్నారు. వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి తెలుగు భాషా వికాసంలో మహత్తర పాత్ర పోషించిన భాషావేత్త, సంస్కర్త అని, ముఖ్యంగా వ్యవహారిక తెలుగు ప్రాచుర్యానికి కృషి చేసి, తెలుగు భాషను ప్రజలకు చేరువ చేశారన్నారు.అమృత భాష తెలుగని మన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేస్తుందన్నారు. నేటి ఆధునిక యుగంలో తెలుగు భాష ప్రాచుర్యం పొందుతూనే ఉందన్నారు. తెలుగు భాషను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. భావితరాలు తెలుగు భాష సంస్కృతిని ఔన్న త్యాన్ని విలువలను కాపాడడానికి ముందడుగు వేయాలన్నారు. సుమారు 100 మిలియన్ల ప్రజలు వివిధ రాష్ట్రాలలో తెలుగువారు ఉన్నారని తెలుగు భాష గొప్పదనాన్ని విస్తృతం చేసి తెలుగు భాష ఉనికిని కాపాడు కోవడానికి కృషిచేయాలన్నారు. తెలుగు భాష ఔన్నత్యం, మాధుర్యం, వైభవం గురించి కృషి చేసిన అనేక మంది మహానుభావులను ప్రశంసించారన్నారు. సంస్కృత మహాభారతాన్ని తెలుగులో ప్రారం భించి, తెలుగు భాషకు శాస్త్రీయ బలంచేకూర్చా డన్నారు.తెలుగు కూడా శాస్త్రీయ రచనలకు తగిన గొప్ప భాషని నిరూపించారన్నారు.తెలుగు భాషలో శాస్త్ర, కవిత్వ రచనలు చేయగల సామర్థ్యం ఉందని రుజువు చేశారన్నారు. తెలుగుభాష >>2



ఆదివారం విజయవాడలోని లోక్‌భవన్‌లో సిజెఐ సూర్యకాంత్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి గౌరవిస్తున్న డిసిఎం పవన్ కళ్యాణ్

## నాగపూర్‌లో భారీ పేలుళ్ళు

### ఎస్బిఎల్ పరిశ్రమ ధ్వంసం 17 మంది మృతి

ముంబై, మార్చి 1: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. నాగ్‌పూర్‌లోని కటోల్ ప్రాంతంలో పేలుడు పదార్థాల తయారీ పరిశ్రమ ఎస్బిఎల్ ఎనర్జీ లిమిటెడ్‌లో జరిగింది. ఈ పరిశ్రమలో డిటోనేటర్లు, కాస్ట్ బూస్టర్లు, భూకంప పేలుడు పదార్థాలు తయారుచేస్తారని తెలుస్తోంది. ఓ యూనిట్‌లో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ సమయంలో 20 మందికిపైగా ఉద్యోగులు వివిధ యూనిట్లలో పనిచేస్తున్నారు. ఈ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించడంతో 17 మంది మరణించారు. ఈ ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం ఆ ప్రాంతంలోని ప్రజలు భయాందోళనలను గురైయ్యారు. స్థానికులు వెంటనే అగ్నిమాపక, పోలీసు అధికారులకు సమాచారం చేర్చారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదంలో 12 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సుమారు 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. వీరిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి ఈ పరిశ్రమ గోదాము పూర్తిగా నేలమట్టమైంది. ఈ ప్రమాదం ధాటికి చుట్టుపక్కల ఉన్న ఇతర భవనాలు కూడా దెబ్బ తిన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్నారు. అగ్నిమాపక యంత్రాలు గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయి. ఈ గోడౌన్‌లో అనుమతించిన పరిమితి కంటే ఎక్కువ మొత్తంలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడంతోనే ప్రమాద తీవ్రత పెరిగిందని సమాచారం. భవనం శిథిలాల కింద ఎవరైనా చిక్కుకున్నారేమోనని అనుమానంతో సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. పేలుడుకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. బాణసంచా కేంద్రాల్లో భద్రతా తనిఖీలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.



ఆదివారం జ్యుడీషియల్ అకాడెమీ భవన నిర్మాణ ప్రాంగణంలో మొక్కను నాటుతున్న సిజెఐ సూర్యకాంత్

## అమరావతిలో న్యాయ అకాడెమీ

>> ఫ్లోర్స్ తరహాలో నిర్మించనున్న అతిథి గృహ భవనానికి శంకుస్థాపన చేశారు. హైకోర్టు భవనం నుంచి కేవలం 1.2 కిలోమీటర్ల దూరంలో ఈ భవనం ఉంటుంది. డి, 25 మీటర్లు మరియు 50 మీటర్ల వెడల్పైన రహదారుల ద్వారా సులభంగా చేరుకోవచ్చు. ఏపీ జుడీషియల్ అకాడమీని 165 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తుండగా ఇందులో బ్లాక్ తీలో జీ+3 అంతస్తులతో అకాడమిక్ బ్లాక్ నిర్మిస్తున్నారు. అలాగే జీ+8 అంతస్తులతో హాస్టల్ బ్లాక్, జీ+3 అంతస్తుల్లో ఇండోర్ స్పోర్ట్స్, గెస్ట్ ఫెసిలిటీస్ కల్పిస్తున్నారు. 120 మంది బ్యాచ్ ఆఫ్ ట్రైనీ జడ్జిలకు సామర్థంతో నిర్మిస్తున్నారు. మొత్తం భవన విస్తీర్ణం 2.05 లక్షల చదరపు అడుగులు. ఏపీ హైకోర్టు నుంచి ఈ జుడీషియల్ అకాడమి 5.7 కి.మీల దూరంలో 50 మీటర్ల వెడల్పు కలిగిన రహదారి సౌకర్యం కలిగి ఉంది. బ్లాక్ ఏ, జీ+ 3 అంతస్తులతో కూడిన అడ్మినిస్ట్రేటివ్, అకాడమిక్ బ్లాక్ 500 సీట్ల సామర్థంతో ఆడిటోరియంతో కూడిన స్టేజ్, ఫ్రీ ఫంక్షన్ ఏరియా,120 సీట్లతో కూడిన సెమినార్ హాల్,70 సీట్లతో కూడిన 2 క్లాస్ రూమ్‌లు,70 సీట్లతో మూట్ కోర్టు హాల్, 60 సీట్లతో ఫోరెన్సిక్ ల్యాబ్ కలిగి ఉంటుంది. అంతేగాక 50 సీట్లతో కంప్యూటర్ ల్యాబ్, 48 సీట్లతో లైబ్రరీ, రీడింగ్ రూమ్, డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, జడ్జిల లాంజ్, ఫ్యాకల్టి రూమ్, కొలాబరేషన్ స్పేస్స్,హెల్తు యూనిట్, క్రెచే సౌకర్యం, 3 మీటర్ల వెడల్పు కలిగిన కారిడార్స్, సెంట్రల్ లిఫ్టు వంటి ఆధునిక సౌకర్యాలు కలిగి ఉంటుంది. బ్లాక్‌బి జిప్లస్ 3 అంతస్తులతో కూడిన ఈ భవనంలో రెసిడెన్షియల్, ఎమినీటీస్ సౌకర్యాలు ఉంటాయి. దీనిలో ముఖ్యంగా 108 సీట్లతో డైనింగ్ హాల్, 10 సీట్ల వీఐపీ డైనింగ్ హాల్, పూర్తి స్థాయి సౌకర్యాలతో కూడిన కిచెన్, సర్వీస్ ఏరియా జిమ్, 2 బ్యాడ్మింటన్ కోర్టు హాళ్లు, స్క్వాష్ కోర్టు,టేబుల్ టెన్నిస్ హాల్, యోగా, మెడిటేషన్ కు ప్రత్యేకంగా మల్టీ పర్పస్ హాల్ కలిగి ఉంటుంది. బ్లాక్ బి 2 జి ప్లస్ 8 అంతస్తులతో కూడిన భవనంలో జ్యుడీషియల్ అధికారులు, ట్రైనీలకు రెసిడెన్షియల్ ఎకామిడేషన్, 98 సీట్లతో టిఫికల్ హాస్టల్ యూనిట్, 5 సూట్ రూమ్‌లు, ప్రతి అంతస్తులో లాంజ్ స్పేస్, ప్యాంట్రీ యుటిలిటీ సౌకర్యాలుంటాయి. బ్లాక్ బి 3 జి ప్లస్ 1 అంతస్తులతో కూడిన భవనంలో స్విమ్మింగ్ పూల్, పార్కింగ్, సపోర్టింగ్ స్టాఫ్ వసతి సౌకర్యాలు ఉంటాయి. పార్కింగ్ ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి బేస్మెంట్ పార్కింగ్, రెండు జోన్లలో ద్విచక్ర వాహనాల పార్కింగ్, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ ఉంటాయి. డ్రైవర్స్ డార్మిటరి, రెండు సర్వీస్ క్వార్టర్స్ ఉంటాయి.

## తమిళనాట డబులింజన్ ఖాయం

>> సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి కీలక టర్నింగ్ పాయింట్‌గా మారుతుందన్నారు. మదురైలో నిర్వహించిన ఎన్‌డీఏ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. తమిళనాడులో తిరిగి అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు. కానీ ఎన్‌డీఏ ర్యాలీని చూస్తే వారి కలలు పీడకలలగానే మిగిలిపోతాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు తమిళనాడుకు టర్నింగ్ పాయింట్. డీఎంకేను ఇం టికి పంపాలని ఇప్పటికే ప్రజలు నిశ్చయించుకున్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వంతోనే మార్పు సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని మోడీ అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్‌డీఏ ప్రభుత్వమేనని 25ఏళ్ల తర్వాత 2021లో పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కానీ వారు సరైన సుపరిపాలనను అందించలేదు. మొత్తం రాష్ట్రాన్ని లూటీ చేశారు. వారసత్వ రాజకీయాల గురించి ఆలోచిస్తూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. మదురైను ప్రేమించిన ఎంజీఆర్‌తో ఇక్కడి ప్రజలు అండగా నిలిచారు. అందుకే డీఎంకేకు మదురై అంటే ఇష్టం లేదు. ఇంకా మదురైకు మాఫియా తరహా రాజకీయాలను తీసుకువచ్చారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ సరిగ్గా లేదు. జాతీయ శుభ్రత ర్యాకింగ్స్‌లో అట్టడుగు స్థానానికి తీసుకెళ్లింది. అవినీతి వల్ల మేయర్ కూడా రాజీనామా చేయాల్సి వచ్చింది. డీఎంకే పేదల కోసం పనిచేయదు ఇతరులను కూడా చేయనియ్యదు. తమిళనాడులో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద దాదాపు ఆరు లక్షల ఇళ్లు పూర్తయ్యాయని, ఆ కుటుంబాలు సొంత ఇల్లు వచ్చిందన్న గౌరవంతో ఉంటున్నారన్నారు. ఇదే సమయంలో మరో మూడు లక్షల ఇళ్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. డీఎంకే ప్రభుత్వం సర్వేలు చేయకుండా కాలయాపన చేయడమే కారణమని విమర్శించారు. డీఎంకే చిల్లర రాజకీయాల వల్ల పేద కుటుంబాలు ఎందుకు ఇబ్బందులు పడాని మోడీ ఆరోపించారు. తమిళనాడులోని మహిళలు కష్టాల్లో చిక్కుకుపోయారు.

రాష్ట్రంలో రోజురోజుకూ క్రైమ్ పెరిగిపోతుంది. ఆల్కహాల్, డ్రగ్ మాఫియాతో తమ కుటుంబాలు నాశనం అవ్వడాన్ని వారుకళ్లా రా చూస్తున్నారు. అమ్మ జయలలిత పాలనలో ఎంత మెరుగ్గా జీవించామో అని వారు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. ప్రతీ ఒక్క తమిళ తల్లి, సోదరి, కూతురుకి ఒక మాట ఇస్తున్నాను. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌పై దృష్టి పెడతాం. డ్రగ్ మాఫియా, క్రిమినల్స్‌ను జైలులో వేస్తాం. రామేశ్వరానికి ఉన్న పాత పంబన్ వంతెనకు దాదాపు వందేళ్లు పూర్తయ్యా యి. ఇంత కాలం తర్వాత దానిని మార్చాల్సిన పరిస్థితి ఏర్పడిదన్నారు.

## ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అలీ రెజా అరాఫీ

టెహ్రాన్, మార్చి 1: ఇరాన్ సుప్రీం లీడర్ అయెుతుల్లా ఖమైనీ హత్యతో ఏర్పడిన ఖాళీని భర్తీచేసేందుకు తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతొల్లు అలిరెజా అరాఫిని ఎంపికచేసారు. దేశ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అరాఫి వ్యవరిస్తారు. అలాగే శాశ్వత సుప్రీం లీడర్ ఎంపిక జరిగేంతవరకూ అలిరెజాయే సుప్రీంగా కొనసాగుతారు. సుప్రీం లీడర్‌నియామకం కోసం అధ్యక్షుడు పెజెష్కియాన్, చీఫ్‌జస్టిస్ ఘోలమ్ హోస్సేన్ మెహసేని ఎజెయీా, గార్డియన్ కౌన్సిల్‌నుంచి ఒక సభ్యుడు ఉంటారు. సుప్రీం లీడర్ అధికారాలను విస్తృత స్థాయిలో శోధించి అందుకు అర్హతలున్న వ్యక్తిని ఎంపికచేస్తారు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం సుప్రీం లీడర్‌ను నిపుణుల కమిటీ నియమిస్తుంది. 88 మంది సభ్యులున్న మతపెద్దల కమిటీ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తుంది. ఇరాన్ సుప్రీం లీడర్‌కు ఈ మతపెద్దల రాజ్యాంగం ప్రకారమే సుప్రీం అధికారాలు సంక్రమిస్తాయి. విదేశాంగ విధానాన్ని కూడా సుప్రీం లీడరే నిర్ణయిస్తారు. 1959లో ఇరాన్‌లోని మేబోద్‌లో జన్మించిన అయతొల్లా అరాఫీ, షియా మతగురువుగా, ఇస్లామిక్ న్యాయనిపుణుడిగా పేరు పొందారు. 2016 నుంచి ఇరాన్ ఇస్లామిక్ సెమినరీస్ మేనేజ్‌మెంట్ సెంటర్ హెడ్‌గా, ప్రఖ్యాత కోమ్ సెమినరీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. దేశ చట్టాలను, ఎన్నికలను పర్యవేక్షించే శక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్‌లో కూడా ఆయన సభ్యుడిగా ఉన్నారు. గతంలో 2008 నుంచి 2018 వరకు అల్‌ముస్తఫా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అధ్యక్షుడుగా కూడా అరాఫీ పనిచేశారు.

## వేట్లపాలెం విస్ఫోటం: నలుగురు సస్పెన్షన్

>> కేంద్రాలకు అనుమతులు కఠినతరం చేస్తాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు .బాణసంచా ఘటన చాలా దురదృష్టకరం. విచారకర ఘటన. ఇప్పటి వరకు 20 మంది చనిపోయారు. 9 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇద్దరు సురక్షి తంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. మృతుల్లో 12 మంది ఎస్సీలు, 9 మంది మహిళలు ఉన్నారు. కూలీ పని కోసం పూట గడవడం కోసం బాణాసంచా తయారీ పనికి వెళ్లారు.ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తాం. కేంద్రం రూ.2 లక్షలు ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారిని కూడా ఆదుకుంటాం. చిన్న పిల్లలు ఉండి, చదువుకునే వారిని రెసిడెన్షియల్ స్కూళ్లలో చేర్పిస్తాం. ఇళ్లు లేని వారికి ఇళ్లు నిర్మిస్తాం. చనిపో యిన వారిని తీసుకురాలేము. కానీ వారి కుటుంబాలను అండగా

## మధ్యవర్తిత్వం ప్రపంచానికి భారత్ సందేశం

విజయవాడ, మార్చి1 ప్రభాతవార్త ప్రతినిధి: న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వం ప్రత్యామ్నాయం కాదని, ఓ ప్రాధాన్యాంశమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఉద్ఘాటించారు. మధ్యవర్తిత్వం భారతీయులు డీఎన్‌ఏలోనే ఉందని ఉదహరించారు. రెండు పక్షాలకు మేలు చేకూర్చేలా చేయడంలో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. కోర్టులపై కేసుల భారం ఎక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో మధ్యవర్తిత్వాన్ని విస్మరించడం ఏ మాత్రం సహేతుకం కాదన్నారు. విజయవాడలో జరిగిన ఏపీ న్యాయ సేవా ప్రాధికార సంస్థ (స్టేట్ లీగల్ సర్వీసెస్ అథార్టీ) మధ్యవర్తిత్వంపై నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సుకు జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర. మధ్యవర్తిత్వం వల్ల అనేక కేసులు సులువుగా పరిష్కారం అవుతాయి. ప్రతి సమస్యకు కోర్టుకు రావడమే పరిష్కారం కాదు. కుటుంబ తగాదాల వల్ల కోర్టుల్లో కేసులు బాగా పెరుగుతున్నాయి. మధ్యవర్తిత్వం వల్ల న్యాయం జరుగుతుందని ఇరుపక్షాలకు నమ్మకం ఉండాలి. న్యాయవ్యవస్థపై ఎంతో నమ్మకంతోనే ప్రజలు కోర్టులకు వస్తున్నారు. కొన్ని కేసుల్లో కోర్టులు కూడా మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలి. మధ్యవర్తిత్వం అనేది ఇవాళ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. మధ్యవర్తిత్వం వల్ల కలిగే ప్రయోజనాలను అనేక దేశాల్లో చూశా. మనదేశంలోనూ ప్రతి స్థాయిలో మధ్యవర్తిత్వం రావాలి. మనదేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన దేశంలో పరిశ్రమలు, స్టార్టప్స్ పెరుగుతున్నాయి. వ్యాపారం, వాణిజ్య పరంగా అనేక వివాదాలు రావడం సహజం. అనేక రాష్ట్రాల్లో మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషిస్తుంది. మధ్యవర్తిత్వం వహించే వారికి శిక్షణ ఇవ్వడం చాలా కీలకం." అని సూర్యకాంత్ తెలిపారు. మధ్యవర్తిత్వానికి మూలాలు మన పురాణాల్లోనే ఉన్నాయి. మహాభారతంలో శ్రీకృష్ణుడు మొదటి మధ్యవర్తి. కురుపాండవుల యుద్ధాన్ని ఆపేందు కు కృష్ణుడి రాయబారం మనకు తెలుసు. మధ్యవర్తిత్వం విఫలమైతే నాశనం తప్పదని చరిత్ర చెబుతోంది. మధ్యవర్తిత్వం విజ యవంతం కావాలంటే 3 అంశాలు తప్పనిసరి.

మధ్యవర్తిత్వంపై ఇరుపక్షాలకు పూర్తి నమ్మకం ఉండాలి. మధ్యవర్తి మాట్లాడే తీరు అనుసరించే పద్ధతి చాలా కీలకం. మధ్యవర్తుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి. మలేషియా, సింగపూర్‌లో మధ్యవర్తిత్వ ప్రక్రియ ను ప్రత్యక్షంగా చూశా. దేశం కోసం మధ్యవర్తిత్వం అని పిలుపునిచ్చా." అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వెల్లడించారు.

## తెలుగు ఆత్మ గౌరవానికి ప్రతీక

>> సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనంగా భావించారన్నారు. తెలుగు భాషలో తీర్పు చెప్పే వారికి సహనం, చదువులు బోధించే వారికి ఓర్పు ఉండాలని సూచించారు. ఆదికవి నన్నయ్య మహాభారతానికి సంస్కృత శైలిని తెలుగు భాషలో ప్రవేశపెట్టి తెలుగు సాహిత్యానికి పునాది వేశారన్నారు.తిక్కన మహాభారతాన్ని కొనసాగించి, సులభమైన భాషలో రచనలు చేసి ప్రజల్లో తెలుగు ప్రాచుర్యం పొందేలా చేశారన్నారు. ఎర్రాప్రగడ మహాభారతాన్ని పూర్తిచేసి తెలుగు సాహిత్యాన్ని మరింత బల పరిచారన్నారు. వీరిని కవిత్రయమని పిలుస్తా రన్నారు.వీరి కృషితో తెలుగు భాష సాహి త్యరంగం స్థిరపడింద న్నారు.తెలుగు భాషా వ్యాప్తికి కృషి చేసినఎందరో మహనీయులకు ఆయన ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలుగు కళా ప్రతిభను చాటేలా పోటీలు స్టాల్స్ నిర్వహిస్తూ భావిత రాలకు తెలుగు ఔన్నత్యాన్ని తెలుగు ప్రాచుర్యాన్ని విశ్వ వ్యాప్తం చేసేలా చైతన్య రాజు చేస్తున్న కృషిని గవర్నర్ ఈ సందర్భంగా అభినందించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ తెలుగు భాష రచయితల ను స్ఫూర్తిగా తీసుకొని చైతన్య రాజు కృషిని అభినందించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ భాషలకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని దీన్ని దీటుగా ఎదుర్కొని తెలుగు భాషను ముందుకు తీసుకెళ్తాం అన్నారు.

## మరో మావోయిస్టు నేత ముప్పిడి సాంబయ్య లొంగుబాటు

>> 1నుండి ఆపరేషన్ కగార్ ప్రారంభించడంతో కేంద్రం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల భద్రతా బలగాలు కలిసికట్టుగా ఆపరేషన్ కగార్‌ను శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో అమలు చేయడంతో రెండు సంవత్సరాల కాలంలో 70సంవత్సరాల మావోయిస్టు పార్టీ కార్యకలాపాలను అతలాకుతలం చేయడంతో వందల సంఖ్యలో అగ్రనేతలతో సహా పలువురు మావోయిస్టు సభ్యులు ఎన్‌కౌంటర్‌లో మృత్యువాత పడగా, వేలాది మంది ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ముందు లొంగిపోయారు. అందులో భాగంగానే ఆదివారం రాత్రి తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా తారాలపల్లికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ అగ్రనేత ముప్పిడి సాంబయ్య అలియాస్ వికాస్ మరో 15మంది మావోయిస్టులతో కలిసి ఆయుధాలతో యుక్తంగా చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని మహాసముంద్ జిల్లాలో బలింగిర్ బర్‌గఢ్-మహాసముంద్ (బిబిఎం) డివిజన్‌కు చెందిన కీలక నేతలతో వచ్చి ఆయుదాలతో సహా పోలీసు అధికారుల ముందు లొంగిపోవడం సంచలనం రేపింది. స్పెషల్ జోన్ కమిటీ నాయకుడిగా, ఒరిస్సా మావోయిస్టు పార్టీ కార్యదర్శిగా ముప్పిడి సాంబయ్య విధులు నిర్వర్తిస్తున్నట్లు చత్తీస్‌ఘడ్ పోలీస్ ఉన్నతా ధికారులు అధికారికంగా వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముప్పిడి సాంబయ్యతోపాటు దినేష్ (ప్లాటూన్ సభ్యుడు), కవిత (ప్లాటూన్ సభ్యురాలు), సవిత (ప్లాటూన్ సభ్యురాలు), మంగేష్ (డివిజన్ కమిటీ సభ్యుడు), రింకూ (ఏరియా కమిటీ సభ్యుడు), జుగ్ను (ప్లాటూన్ సభ్యుడు), అస్మిత (ఏరియా కమిటీ సభ్యురాలు), సస్మిత (ఏరియా కమిటీ సభ్యురాలు), సాస్మిత (ఏరియా కమిటీ సభ్యురాలు), రీటా (ఏరియా కమిటీ సభ్యురాలు), నీల (ఏరియాకమిటీ సభ్యురాలు), మీనా (ప్లాటూన్ సభ్యురాలు), బేబి (డివి జన్‌కమిటీసభ్యురాలు) లొంగిపోయిన వారిలో ఉన్నట్లు పోలీస్ ఉన్నతాధికా రులు వెల్లడించారు.మార్చి 31గడువు ముంచుకస్తుండడంతో ఉద్యమంలో అనేకఒత్తిళ్లకు గురవుతున్న మావోయిస్టులు రానున్న 30 రోజుల్లో ఇంక ఎంతమంది లొంగిపోతారోనన్న కోణంలో నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పోలీస్ యంత్రాంగంఎదురుచూస్తుంది. ముప్పిడి సాంబయ్య లొంగుబాటు మావోయిస్టు పార్టీకితీరని నష్టమని ప్రజాసంఘాలు పేర్కొంటున్నాయి.

## ఖమేనీ ఖతం

>> పోస్టు చేస్తూ 86 ఏళ్ల ఇరానియన్ అగ్రనేత మరణాన్ని ధృవీకరిస్తూ ఇరాన్‌ప్రజలు తమ దేశాన్ని తిరిగి పొందేందుకు ఒక గొప్ప అవకాశం సాధించుకున్నారని ప్రకటించారు. అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక బాంబుదాడులతో ఇరాన్ మిలిటరీ, ప్రభుత్వ స్థలాలన్నీ ధ్వంసం అయ్యాయి. అమెరికన్ కమాండర్‌ఇన్‌ఛీఫ్ మాట్లాడుతూ తమ దేశం ఇజ్రాయెల్‌తో కలిసి పర్యవేక్షణ చేసిందని 1989నుంచి ఉన్న ఈ నేతను అంతంచేయడమే లక్ష్యంగా చెప్పారు. అణ్వాయుధ తయారీని ఎంతమాత్రం అంగీకరించబోమని, ఇరాన్‌తో తమకు అణుముప్పు ఉన్నందువల్లనే దాడులుచేసామని ముందుగా హెచ్చరించినా ఫలితం లేకపోయిందని చెపుతూ వచ్చిన అమెరికా ఇజ్రాయెల్‌తో కలిసి దాడులకు పూనుకుంది. ఇంటెలిజెన్స్ ట్రాకింగ్ వ్యవస్థలు ఖమైనీ ఎక్కడ ఉంటున్నదీ పసిగట్టాయి. ఖమైనీతోపాటే ఇరాన్ రక్షణ మంత్రి ఆమిర్ నాసిర్‌జాదె, రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ మహ్మద్ పాక్‌పోర్‌లు కూడా ఈ దాడుల్లోచనిపోయారు. ఇజ్రాయెల్ మిలిటరీ కూడా తమ మిలిటరీలోని ఐదుగురు సీనియర్ కమాండర్లుకూడా చనిపోయారని, వారిలో ఇరాన్‌సుప్రీం లీడర్ సలహాదారు ఆలి షమ్‌ఖాని కూడా ఉన్నట్లు వెల్లడించింది.ఇరాన్ మతపెద్ద కుమార్తె, మనవరాలు, అల్లుడు, కోడలు కూడా చనిపోయారని ప్రకటించింది. అమెరికా ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ ఆగ్రహావేశాలతో ఊగిపోతూ దాడులు ముమ్మరంచేసింది. ఇజ్రాయెల్‌తోపాటు మరో ఏడు దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులుచేసింది. ప్రత్యేకించి గల్ఫ్‌దేశాల్లోనే ఈ దాడులు జరిగాయి. 86 ఏళ్ల అయొతుల్లా అలీఖమేనీ ఇరాన్‌ను 1989నుంచి పాలించారు. ప్రభుత్వం, మిలిటరీ, న్యాయవ్యవస్థలపై పూర్తిస్థాయి పట్టును నిరూపించారు. షియా ఇస్లామిక్ రిబిప్లక్ దేశంలో అగ్రనేతగా కొనసాగారు. ఇరాన్ వ్యవస్థాపకుడుగా పేర్కొంటున్న ఆవిష్కర్త అయొతొల్లా రుహోల్లాఖొమైనీ తర్వాత ఈ అయొతుల్లా ఖమైనీనే ఎంపికచేసారు. ప్రాథమికంగా అంతగా పట్టుసాధించలేకపోయినా గడచిన వందేళ్లలో ఐదుగురు శక్తివంతమైన ఇరాన్ మతపెద్దల్లో ఒకరిగా క్రమేపీ ఎదుగుతూ వచ్చారు. తన పాలనలో నిరంతరం అమెరికాను ఖమైనీ ఎండగడుతూనే వచ్చారు. డొనాల్డ్‌ట్రంప్ రెండోసారి ఎన్నికయిన తర్వాత కూడా ఈ విమర్శలు, వివాదాలు కొనసాగుతూనే వచ్చాయి. దీనితోనే ట్రంప్ నిరంతరం నియంతకు మరణం తప్పదు అంటూ నినాదాలిచ్చేవారు. శతృవుకు ఎప్పుడూ ఇరాన్ లొంగదంటూ వచ్చిన ఖమైనీ తన పాలనశైలిలోనే కొనసాగారు. ఖమైనీ తన పాలనలో స్వతంత్రతను తెచ్చారు. ఎన్నికైన అధ్యక్ష తరహా పాలనను పూర్తిగా రద్దుచేసి మతపరమైన పాలనకు బీజం వేసారు. దీనితోనే ఇరాన్ ఇతర ప్రపంచదేశాలతో ఏకాకిగా మారిపోయింది.

## వారం - వర్జ్యం

02-03-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
చతుర్దశి సా.5.59
ఆశ్లే ఉ.7.52
వర్జ్యం : రా.7.42-9.16
దు.మ.12.44-1.32, మ.3.06-3.53
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆధ్యాతిక కార్యక్రమాలు ప్రసంగాలు, ఆరోగ్య సూత్రాలు మీపై చెప్పుకోదగిన ప్రభావం చూపుతాయి.

**వృషభం:** ఓర్పుతో, ధైర్యముతో చేయ వలసిన పనిని సఫలము చేయగలుగుతారు. మిత్రుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**మిథునం:** విధి నిర్వహణలో గానీ, వ్యాపారములో గాని మార్పులు జరుగ వచ్చును. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**కర్కాటకం:** రాజకీయములు, సంఘములు, యూనియన్‌లు మొదలగు కార్యములకు అనుకూల కాలము.

**సింహం:** కుటుంబసభ్యులతో కలిసి దేవాలయ సందర్శనము చేసుకుంటారు. మిత్రుల ఒత్తిడివలన కొంత బాధ కలుగుతుంది.

**కన్య:** వైరి వర్గంలోని అనైక్యత మీకు లాభిస్తుంది, మొండి బాకీలు రాబట్టుకోవడానికి కొత్త విధానాలు అవలంభిస్తారు.

**తుల :** వ్యక్తిగత సౌకర్యాలకు గాను, ఈరోజు అధికంగా ధనాన్ని ఖర్చు చేస్తారు. ఆరోగ్యపరంగా విశేషమైన జాగ్రత్తలు తీసుకుంటారు.

**వృశ్చికం:** ప్రముఖవ్యక్తి ద్వారా ఒక ముఖ్యమైన వ్యవహారాన్ని విజయవంతంగా పూర్తి చేస్తారు.విందు, వినోదాలు పాల్గొంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు వాయిదా పడే సూచనలు ఉన్నాయి. రచన, వ్యాపారాల పట్ల ఆసక్తి చూపుతారు. వస్త్రలాభం.

**మకరం:** జీవిత భాగస్వామితో భేదాభిప్రాయాలు ఏర్పడకుండా ముందు చూపులతో వ్యవహరించండి. వృత్తిలో అనుకోని మార్పులు.

**కుంభం:** నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంది. కొన్ని విషయాలలో పట్టిందల్లా బంగారంగా ఉంటుంది.

**మీనం:** సన్నిహితుల సహాయంతో కొన్ని వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎపిలో నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటు చేయండి: చంద్రబాబు

విజయవాడ, మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతిలో నేషనల్ జ్యుడిషియల్ అకాడమీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను కోరారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నేతృత్వంలో ఆదివారం విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. సదస్సుకు వచ్చిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు సిఎం చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "రాజధాని నిర్మాణంలో జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. జ్యుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి వాటిని ఇంటిగ్రేట్ చేస్తూ బెస్ట్ జ్యుడిషియల్ సిటీని నిర్మిస్తాం. వీటికి అవసరమైన భూములు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అమరావతిలో నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. ఈ అకాడమీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తాం. అమరావతిలోని జస్టిస్ సిటీని దేశంలోనే బెస్ట్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. దీనికి సిజెఐ సహకారం కావాలి. గ్రామాల్లో మధ్యవర్తిత్వం ద్వారా చాలా సమస్యలను పరిష్కరించేవారు. మా తండ్రి కూడా పెద్దరికం వహించి గ్రామంలో సమస్యలను పరిష్కరించారు. మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ.10 వేలు ఇస్తాం. కేసులు పరిష్కారం కాకున్నా రూ.3 వేలు ఇస్తాం. కేసులు పరిష్కారమై సత్వర న్యాయం అందితే త్వరితగతిన అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ క్రమంలో మధ్యవర్తిత్వంతో పరిష్కారమైన కేసులకు రూ.10 వేలు ఇవ్వడం పెద్ద కష్టం కాదు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నాం. బ్లూగ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. ల్యాండ్ పూలింగ్ ద్వారా 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా రాజధానికి భూములు ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా, పర్యావరణ హితంగా, ఆర్థికంగా బలమైన రాజధాని ఉండేలా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్లు తదితరులు హాజరయ్యారు.

## ఏంచేశారో బయటపెట్టనా?

>> న్నారని ఆరోపించారు. ఆ వివరాలు పూర్తిగా తన వద్ద ఉన్నాయన్నారు. ఇవ్వన్నీ బయటపెడుతానని తనపై ఆరోపణలకు దిగుతున్నారన్నారు. ఆయన చేసిన దుర్మార్గాలన్నీ బయటపెట్టేవాడినని, ఎన్ని స్కామ్‌లు ఉంటే అన్నీ బయట పెడతానని చెబితే సీఎం చంద్రబాబు నాయుడు తనను ఆపారని ప్రస్తావించారు. తిరుమల పవిత్రత దెబ్బతీయొద్దని సూచనలు చేశారన్నారు. చెత్త పనులు, నీచపు రాజకీయాలు చేయొద్దని బీఆర్ నాయుడు హితవు పలికారు. టిటిడిలో గత వైసిపి హయాంలోని ఏ ఫైల్ చూసినా అన్నీ దొంగ లెక్కలేనని, చెన్నైకి పోయి కరుణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి ఏమి చేశారో బయట పెట్టమంటారా?అని సవాల్ విసిరారు. తాను పరిశోధనాత్మక జర్నలిజం చేయించి వీళ్ల అంతు తేలుస్తానని హెచ్చరించారు. ప్రపంచం మొత్తం జగన్ గజదొంగ అని తెలుసునని,తాను కొత్తగా చెప్పాల్సిన పని లేదన్నారు. తనకు ఇది బ్రతుకు తెరువు కాదని, నా వ్యాపారాలు హైదరాబాద్‌లో ఉన్నాయన్నారు. కోటి పుస్తకాలు భగవద్గీత పేరుతో 50 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టారన్నారు. ఆ భగవద్గీతలో ఏమీలేదని, ఆ పుస్తకాల వెనుక కరుణాకర్‌రెడ్డి కొడుకుఉన్నాడని నాయుడు వెల్లడించారు. వీఐపీల దర్శనాల్లో తన కోటాలో 50శాతం కూడా నేను ఇవ్వటంలేదని, బంధువులకు, మిత్రులకు నిష్టూరం అయిపోయానన్నారు. టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర జరుగుతోందని ,దీని వెనుక వైసీపీ నేతలుఉన్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారంపై ఆయన తీవ్రంగా స్పందించారు. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ టిటిడి పతిష్ఠను దెబ్బతీస్తున్న వ్యక్తులను, దుష్ట శక్తులను వదిలే ప్రసక్తే లేదని బీఆర్ నాయుడు హెచ్చరించారు. దోషులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని ఆయన తేల్చి చెప్పారు.

వార్త

ఇతరులను పరిహాసం చేయవద్దు,
నిన్ను పరిహసించడానికి అవకాశం ఇవ్వవద్దు.

-సోక్రటీస్

# నైపుణ్యత మెరుగుపడిన భారత్ దౌత్యనీతి

**నిన్నగాక మొన్న ఇజ్రాయిల్‌లో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా ఇజ్రాయెల్ పార్లమెంట్ బలమైన దేశం, ప్రత్యే కత కలిగిన దేశంగా ఇండియాను అభివర్ణించటం పైపై పొగడ్తలుగా తీసుకోవాల్సిన అవసరం లేదు. నిజాయితీగా భారత్ ప్రత్యేకతను గుర్తించడం వల్లే ఇజ్రాయిల్ మరింతగా భారత్‌కు దగ్గర కావాలని ప్రయత్నిస్తున్న మాట నిజం. ఇండియా పట్ల చైనా వైఖరిలో మార్పు కనపడుతున్నా,అను కూల శత్రువుగానే ప్రస్తుతం భావించక తప్పదు. బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వం ఇండియాకు స్నేహహస్తం చాచింది. పాకి స్థాన్ రాజకీయంగా క్షీణిస్తున్న పరిస్థితులను అధిగమించలేక పోతున్నది. అందుకనే భారత్ సహజ రీతిలో ప్రతిభతో నాయకత్వ పటిమను కాపాడుకుంటూ ఆర్థిక ఎదుగుదలను చేజారినివ్వకుండా, అంతర్గత పరిస్థితులనుచక్కదిద్దుకుంటూ వ్యవహార దక్షతను ప్రదర్శించినప్పుడే దటీజ్ భారత్ అన్న ప్రత్యేకతను కాపాడుకోగలదు.**



రావులపాటి సీతారాం రావు

డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ సమస్య ఇంకా సర్దుబాటు కాలేదు. కారణం అక్కడి సుప్రీంకోర్టు మెజార్టీ ఓటుతో ట్రంప్ హెచ్చు సుంకాల విధింపును రద్దు చేసింది. ప్రభుత్వాధికారులు విభజనకు లోనవుతే ముఖ్యమైన మూడు లెజిస్లేచర్, జ్యుడిషియరీ, అధికార యంత్రాంగం ఎవరి పని వారు చేయక తప్పదు. అందుకే ట్రంప్ సుంకాల పెంపును నిర్ణయిస్తే జ్యుడిషియరీ కుదరదు పొమ్మన్నది! అంతటి స్వతంత్ర నిర్ణయాలు ఇతర దేశాల్లో ప్రభుత్వాలు తీసుకోవడం కష్టం. సర్దుబాట్లే ఎక్కువ.మొదటి నుంచీ అమెరికా 'డివిజన్ ఆఫ్ పవర్స్'ను రాజ్యాంగపరంగా ఏర్పరుచుకొని ఫెడరల్ వ్యవస్థను నడుపుతున్నది. రాష్ట్రాలు కొంత మేర స్వయంప్రతిపత్తితోనే వ్యవహరిస్తాయి. ఫెడరల్ వ్యవస్థ 'టాజ్'గా ఏర్పడినదవటం వల్ల ఒక్కొకప్పుడు రాష్ట్రాలూ, గవర్నర్లు, సెనేట్, జ్యుడిషియరీ స్వతంత్రంగా అవసరమైతే అధ్యక్షుడికి వ్యతిరేకంగా కూడా నిర్ణయాలు తీసుకొనేందుకు వెనకాడవు. సుప్రీంకోర్టు నిర్ణయం డోనాల్డ్ ట్రంప్‌విదేశాంగ విధానానికి గట్టిదెబ్బగా మారింది. ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్‌ను (ఐఇఇపిఎ) వినియోగించి సుంకాలను ఇతర దేశాల మీద హెచ్చురీతిలో వేయటం చట్టానికి వ్యతిరేకమని కొట్టివేయడం ట్రంప్ నాటకీయ నిర్ణయాలకు, నాటకీయంగానే చెక్ పెట్టినట్లుఅయింది. ట్రంప్ నియమించిన చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్‌మరో ఇద్దరు మాత్రం మెజార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. కాంగ్రెషనల్ ఆథరైజేషన్ లేకుండా ప్రెసిడెంట్ ట్రంప్ అసాధారణ రీతిలో అన్‌లిమిటెడ్ ఎమోంట్, కాలపరిమితిని పట్టించుకోకుండా ఈ సుంకాలను వేయటం సరికాదని తేల్చి చెప్పిజ్యుడిషియరీ తన ప్రత్యేకతను చాటుకుంది. మరొక ముఖ్యమైన అంశాన్ని కూడా సుప్రీంకోర్టు తన ఆర్డర్‌లో పొందుపర్చటం గమనించదగ్గ విషయంగా అందరూ భావిస్తున్నారు. ఐఇఇపిఎకి సంబంధించినంతవరకు ఎగ్జిక్యూటివ్ (అంటే ఒక విధంగా ప్రెసిడెంట్) టారిఫ్స్‌ను కానీ డ్యూటీస్‌ను కానీ రెగ్యులేట్ చేసే స్టాట్యూతోను గుర్తించలేదని, అందువల్ల టాక్సేషన్‌ను ఆథరైజ్ చేసే విధానం ఉన్నట్లు చట్టంలో ఎత్తి చూపలేదని కూడా తమ ఆర్డర్‌లోపేర్కొంది. ఇంతవరకూ ఏ అధ్యక్షుడూ ఈ విధానాన్ని అమలు పర్చిన దాఖలాలు లేకపోవడంతో పాటు సాక్షాధారాలు ఏవీ తమ దృష్టికి రాకపోవటంతో అధ్యక్షుడి నిర్ణయాన్ని రద్దు చేస్తున్నామని స్పష్టంగా సుప్రీం పేర్కొంది. యధావిధిగా ప్రెసిడెంట్ కోపంతో ఊగిపోతూ సుప్రీం ఆర్డర్‌ను దాదాపు త్రోసివేసాడు. గ్లోబల్ టారిఫ్‌ను మొదట 15 శాతానికి పెంచుతున్నానని, అటు తర్వాత 10శాతం వరకు వైట్‌హౌస్‌కు ఉన్న అధికారాల మేర (122 సెక్షన్, ట్రేడ్ యాక్ట్ 1974) పెంచుతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు చేయడం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న ధోరణిని గుర్తు చేసినట్లయింది. అయితే ఈ రూలింగ్ ముందుముందు అనేక ఛాలెంజిలకు జ్యుడిషియల్ రివ్యూకు గురికాక తప్పకపోవచ్చు. భారతదేశం మీద సుప్రీం కోర్టు నిర్ణయం ట్రంప్ 15శాతం టారిఫ్ విధింపు, అంతకు ముందే భారత్‌తో చేసుకున్న ఇంటరిమ్ అగ్రిమెంట్ లాంటివి ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయో ఎవరికీ అంతుపట్టడం లేదు. ట్రంప్ నిముషానికొక మాట అనటం ఇండియాతో చేసుకున్న నిర్ణయంపై ఎలాంటి ప్రభావం ఉండదని చెప్పటం రష్యా, దగ్గర నుంచి ఆయిల్ దిగుమతి చేసుకోకూడ



దని స్పష్టంగా చెప్పటం ఎన్నో మరెన్నో చిక్కుముడులను విప్పాల్సిన పరిస్థితి భారత్‌కు ఎదురయింది. ఈ పరిణామాలు నిశితంగా పరిశీలిస్తున్న భారత్ ప్రభుత్వం ప్రధాని మోడీ బహుశా ఈ అనిశ్చిత పరిస్థితిని దాటటానికి ఇజ్రాయిల్, కెనడా, లాంటి మరికొన్ని దేశాలతో సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పుకోవటంతో పాటు ఆర్థిక స్థితిగతులను, మిలటరీ పరంగా ఆయుధసంపత్తిని, మన ఎగుమతులు పెంపొందించుకొని వాణిజ్యపరంగా బలోపేతం కావడానికి రాజకీయంగా విమర్శలూ అవరోధాలను అధిగమిస్తూ సాహసోపేత నిర్ణయాలకు సిద్ధమవుతున్న సూచనలు కనపడుతున్నాయి. అమెరికా, రష్యాలు ఒకప్పుడు ప్రపంచ దేశాలను ఏలాయి. రెండూ బలమైన దేశాలు. కొన్ని దేశాలను తమ వైపు మరల్చుకొని నాటో లాంటి కూటములు ఏర్పరుచుకొని, అణ్వాయుధ ఉత్పత్తులతోసహా తాము చెప్పిందే వినాలనే రీతిలో వ్యవహరించటం జరిగింది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. సోవియట్ రష్యా రిపబ్లిక్ చీలిపోయింది. అప్పటి యుస్.యస్.యస్.ఆర్ ఇప్పుడు రష్యాగా ఉంది. కానీ ఆనాటి బలం ఇప్పటి రష్యాకు లోపించింది. యూనియన్ నుంచి చీలిన ఉక్రెయిన్‌గుడా సమవుజ్జీనన్న ధోరణిలో అమెరికా అండదండలతో రష్యాకు తలనొప్పులు తెచ్చిపెట్టున్నది. ఇరాన్ లాంటి దేశం అమెరికా బెదరింపులకు లొంగకుండా సై అంటే సై అనటంతో అమెరికా ప్రస్తుత బలమేమిటలో ఎవరూ సరియైన అంచనాలు వేయలేకపోతున్నారు. చివరకు రష్యా కూడా అప్పుడప్పుడు అమెరికాతో సత్సంబంధాలు ఏర్పరుచుకొనే పరిస్థితిని చవిచూస్తున్నది. రష్యా, అమెరికా, ఉక్రెయిన్ లాంటి దేశాలు చమురు మీద, గనుల మీద ఆధిపత్యం సంపాదించుకొని గ్లోబల్ వ్యవస్థను శాసించే ప్రయత్నంలో ఉన్నాయి. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య పోరు ఇప్పట్లో తెగే సూచనలు కన్పడటం లేదు. ట్రంప్ తానే సంధి కుదురుస్తున్నానని చెబుతున్నాడు. కానీ యుద్ధ విరమణ, కాల్పుల విరమణ నిర్ణయాలు ఎప్పుడూ ఏవిధంగా సమాప్తమై, మళ్లీ యుద్ధవాతావరణ ప్రజ్వలిస్తుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఇలాంటి వాతావరణంలో భారత్ మాత్రం గుంభనగా ఉంటూ, అవసరమనుకున్నప్పుడు అన్నిదేశాలతో సామరస్య ధోరణితో వ్యవహరిస్తూ స్నేహ వాతావరణాన్ని చెడగొట్టుకోవటం లేదు. ప్రధాని మోడీ, ఇజ్రాయెల్ పర్యటన ఒక విధంగా బలమైన దేశాల కళ్లు తెరిపించింది. ఇజ్రాయెల్ చిన్న దేశమైనా సాంకేతికంగా, ఆధునిక యుద్ధ శైలిని ఆయుధ సంపత్తిని సమకూర్చుకొని సమయం వచ్చినప్పుడు వెరవకుండా సంఘర్షణలలో పై చేయి తనదే అని నిరూపించుకుంటున్నది.యూరప్ దేశాలు ఇదివరకటి మాదిరి అమెరికాను గుడ్డిగా నమ్మటం లేదన్న భావనను కలిగిస్తున్నట్లు దౌత్య నిపుణులు భావిస్తున్నారు. వెస్ట్‌ఏషియా, సౌత్ ఏషియా, గల్ఫ్ దేశాలు, రాజకీయంగా ఎలాంటి ఛాలెంజినైనా ఎదుర్కోగలం అన్న నమ్మకంతో ఈ మధ్యకాలంలో వ్యవహరిస్తున్నారు. అరబ్ దేశాల వైఖరిలో మార్పు అంచనా వేయటం కష్టంకానీ, స్వతంత్ర ప్రతిపత్తితో ఏ బలమైన దేశం వెనక తోకలా ఉండకుండా వ్యవహరించే దిశగా క్రమంగా బలోపేతమవుతున్నాయన్న అంచనాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు, భారతదేశం పొరుగు దేశాలతో సఖ్యతను కాపాడుకోవటం కోసం అహర్నిశలు ప్రయత్నిస్తూ గౌరవప్రదంగా దౌత్య విధానాలను ఆచరిస్తున్నదన్న నమ్మకం దాదాపు అన్ని దేశాలలో కలుగుతున్నది. నిన్నగాక మొన్న ఇజ్రాయెల్‌లో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా ఇజ్రాయెల్ పార్లమెంట్ బలమైన దేశం, ప్రత్యేకత కలిగిన దేశంగా ఇండియాను అభివర్ణించటం పైపై పొగడ్తలుగా తీసుకోవాల్సిన అవసరం లేదు. నిజాయితీగా భారత్ ప్రత్యేకతను గుర్తించడం వల్లే ఇజ్రాయెల్ మరింతగా భారత్‌కు దగ్గర కావాలని ప్రయత్నిస్తున్న మాట నిజం. ఇండియా పట్ల చైనా వైఖరిలో మార్పు కనపడుతున్నా,అనుకూల శత్రువుగానే ప్రస్తుతం భావించక తప్పదు. బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వం ఇండియాకు స్నేహహస్తం చాచింది. పాకిస్థాన్ రాజకీయంగా క్షీణిస్తున్న పరిస్థితులను అధిగమించలేక పోతున్నది. అందుకనే భారత్ సహజ రీతిలో ప్రతిభతో నాయకత్వ పటిమను కాపాడుకుంటూ ఆర్థిక ఎదుగుదలను చేజారినివ్వకుండా, అంతర్గత పరిస్థితులనుచక్కదిద్దుకుంటూ వ్యవహార దక్షతను ప్రదర్శించినప్పుడే దటీజ్ భారత్ అన్న ప్రత్యేకతను కాపాడుకోగలదు. ●

# విద్యాలయాల్లో 'బోగస్' నీలినీడలు

'అన్నీ ఉన్నాయనుకున్న చోట ఐదో తనం' లేదన్న విషయాన్ని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆలస్యంగానైనా గుర్తించినట్లుంది. దేశంలోని 12 రాష్ట్రాలలో 30బోగస్ విశ్వవిద్యాలయాలను గుర్తించారు. దేశవ్యాప్తంగా లోపభూయిష్టమైన విద్యావిధానం, బోధనా పద్ధతులపై సంస్కరణలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. విద్యపై బడ్జెట్‌లో సరిపడా నిధులు ఉన్నా లేకపోయినా విద్య గురించి ఎన్నో సెమినార్లు, అడ్వయిజరీ కౌన్సిళ్లు ఉండనే ఉన్నాయి. కానీ యుజిసి అనుమతులతో బడా విశ్వవిద్యాలయాల జాబితాలోకి ఎన్నో బోగస్ వర్సిటీలు చొచ్చుకు వచ్చేస్తున్నాయి. నిత్యం ఆయా విశ్వవిద్యాలయాలు దాని అనుబంధ కళాశాలలకు తాము ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని యుజిస స్పష్టం చేస్తోంది. కాగా విశ్వవిద్యాయాల అధికారాలు మాత్రం వాటిపై చర్చలుతీసుకోవడానికి మీనమేషాలు లెక్కిస్తాయని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఆయా విశ్వవిద్యాలయాల నిర్వహణలో ఎన్ని లోపాలున్నా వాటిని ఎవరో ఒకరు ఫిర్యాదులు చేస్తే తప్ప వాటిపై తనిఖీలు, నిఘా ఉంచడాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుత విద్యా విధానం గురించి కన్నాతొలుత ఆలోచించాల్సింది ప్రభుత్వాలే. కానీ వారాపని చేయడానికి ఏళ్లాపూళ్లు గడిచిపోతాయి. ఢిల్లీ,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఇలాంటి బోగస్ వర్సిటీలు ఎక్కువగా దొరికిపోతున్నాయి. విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు ఒక వంతైతే ఆ తరువాత విద్యాబోధనా కార్యక్రమాల స్థాయి బోధనాంశాలు, వాటిని బోధించే వారి టీచింగ్‌సత్తాపై కూడా దృష్టి సారించాల్సింది యుజిసియే. దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు అన్నిటికి యుజిసి ప్రణాళికలను అమలు చేయాల్సిన బాధ్యత ఉంది. ఆ సంస్థ సూచిస్తున్న విధంగా విద్యా నైపుణ్యాలను పెంచుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది. కానీ వాటి విషయం గూర్చి ఆలోచించడం మాని యాజమాన్యాలు తమ ఖర్చులు మిగుల్చుకునే ధోరణిలో పక్కన పెడతారు. అదేమీ వ్యయకర్తనం కాదు. ధనలబ్ధి కోసమే. యుజిసి తాజాప్రయత్నంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కొన్ని సలహాలు ఇస్తోంది. ఉన్నత విద్యాసంస్థల్లో కొన్ని బోగస్ విద్యాసంస్థలున్నాయని అవి అందించే పట్టాలకు గుర్తింపు, విలువ లేవని చెబుతోంది. ఈకళాశాలల్లో చదివిన ఉద్యోగార్థుల పట్టాలు ఉద్యోగార్హతను ఇవ్వలేవని, ఉన్నత విద్యకు పనికి రావని హెచ్చరిస్తున్నాయి. ప్రజల్లో తమ విద్యావ్యాపార ప్రచారం విస్తృతంగా వెళ్లిపోయాక వాటిపట్ల ఆకర్షితులైన విద్యార్థులను ఆపడం చాలాకష్టం. విస్తృత ప్రచారం ద్వారా జనంలోకి వెళ్లినప్పుడే యుజిసి స్పష్టమైన ప్రకటన ఇవ్వకపోవడంతో కొందరు వాటిలో జాయిన‌య్యారు కూడా. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు విశ్వవిద్యాలయాల్లో పలువురు విద్యార్థులు జాయినయ్యారు. గత యేడాది కూడా ఈ రెండు విశ్వవిద్యాలయాలనుబోగస్‌గా ప్రకటించినా వారు ఈఏడాది సక్రమమైన గుర్తింపు తెచ్చుకోలేదు. దాంతో యుజిసి ఈసారికూడా వాటిని బోగస్‌గా ప్రకటించింది. అప్పటికే చేరిన విద్యార్థులు ఆచిక్కుల్లోంచి బయటపడడానికి నానా యాతన పడ్డారు. బోగస్ సంస్థలుగా గుర్తించిన ఆయా విశ్వవిద్యాలయాలు జారీ చేసే పట్టాలు చెల్లుబాటు కావు. వాటికి ఎలాంటి చట్టబద్ధత లేదు. ఇతర ఉపాధి,అధికారిక ప్రయోజనాలు ఈ పట్టాలతో పొందడం సాధ్యం కాదు. 12బోగస్ విశ్వవిద్యాలయాలున్న ప్రధానకేంద్రంగా ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్‌లో ఈ బాపతు విశ్వవిద్యాలయాలు నాలుగు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ,మహారాష్ట్ర,పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్‌లలో రెండేసి బోగస్ కళాశాలల చొప్పున యుజిసి గుర్తించింది. హర్యానా, అరుణాచల్ ప్రదేశ్, జార్ఖండ్ రాజస్థాన్‌లలో ఒక్కొక్కటి చొప్పున ఇలాంటి విశ్వవిద్యాలయాలున్నాయి. ఆ వివరాలన్నిటినీ విద్యార్థులకు అందే విధంగా వెబ్‌సైట్‌లో ఉంచింది. తమ బిడ్డల భవిష్యత్‌ను తల్లిదండ్రులను మధ్యపెట్టే విధంగా గొప్ప గొప్ప పేర్లు , నినాదాలతో వారి విస్తృత ప్రచారం ఉంటుంది. కనుక ఎవరైనా వారిఉచ్చులో పడతారు.పైగా మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ వంటి జాతి నేతల పేర్లతో బాగాఆకట్టుకునే విధంగా ఆయావిశ్వవిద్యాలయాల పేర్లుకూడా పెట్టుకున్నారు. బోగస్‌విద్యాలయాల్లో సరైన సౌకర్యాలుండవు. విద్యాప్రమాణాల పరిస్థితిఅంతే. నకిలీ సంస్థలపై కేసులు పెట్టాలనియూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆదేశించింది. ఎంతో సురక్షితమైన భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు పేరొందిన విద్యాలయాల్లో చేరతారు. వాటి వెనుకనున్న విశ్వవిద్యాలయాలు విద్యాప్రమాణాలు ఏమేరకు ఉన్నాయి.విద్యాప్రమాణాలు లేకుండానే విద్యార్థులను ఆకట్టుకునే బోగస్ విశ్వవిద్యాలయాలపై యుజిసి నిరంతర నిఘాఅవసరముంది.ఈమధ్య యుజిసి ప్రమాణాలు ఉల్లంఘించిన విశ్వవిద్యాలయాలపై కఠినంగా వ్యవహరించి మూడుసంస్థలో కొత్తగా పిహెచ్‌డి విద్యార్థులను ఐదేళ్లపాటు చేర్చుకోకుండా నిషేధం విధించింది. అలాంటి కఠిననియంత్రణ నిబంధనలున్న యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ నిరంతర నిఘావ్యవస్థను ఏర్పాటుచేయాల్సిన అవసరముంది.విద్య జీవిత మార్గదర్శకంగాకాక కాలక్షేప వ్యవహారంగా ఎప్పుడు మారుతుందో అప్పుడే విద్యార్థుల్లో విద్యాసక్తి తగ్గిపోతుంది.అందుకే విద్యాప్రమాణాలు మెండుగా కలిగిన విశ్వవిద్యాలయాలనువాటి అనుబంధ కళాశాలలను ఉత్తమ విద్యాలయాలుగా తీర్చిదిద్దే దిశగామరిన్ని మార్గదర్శకాలను రూపొందించాల్సిన ఆవశ్యకతఉంది. ప్రాంతీయ పర్యవేక్షణ కేంద్రాలు చైనత్యవంతంగా వ్యవహరిస్తే బోగస్‌విద్యాసంస్థలకు తావుండదు.

మన మంచి గుణాలను మనం మరచిపోవచ్చు. కానీ దేవుడు మాత్రం మరవడు. మన మనసు వక్రమైతే ఈ విశాల విశ్వమంతా వక్రమే.



షేక్‌స్పియర్

సరిగా వినియోగించుకుంటే పుస్తకాలంత మంచివి ఏవీ లేవు. సరిగా వినియోగించుకోకపోతే వాటంత నిరుపయోగమైనవీ లేవు.



స్వామి వివేకానంద

# మాటల్లో కాదు..చేతల్లో చూపాలి!

డా.పోలం సైదులు

రైతులను వెంటాడుతున్న సమస్య పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం.పంట పండించడానికి వేల రూపాయలు ఖర్చు పెట్టినా,మార్కెట్‌లో ఆ ఖర్చులకు సరిపడే ధర కూడా దక్కడం లేదు. ప్రభుత్వం మద్దతుధర ప్రకటించినా,చాలాచోట్ల ఆధరకు కొనుగోలు జరగడం లేదు. దళారులు, మధ్యవర్తుల చేతుల్లో రైతు మోసపోతున్నాడు. ఇక సాగు ఖర్చులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగాయి.కానీ పంటధరలు మాత్రం అదేస్థాయిలో ఉన్నాయి.పెట్టుబడి పెరిగి లాభంతగ్గడంతో వ్యవసాయం రైతుకు భారంగామారి మరింత ఇబ్బందుల్లోకి నెట్టి అప్పులపాలు చేస్తుంది. బ్యాంకుల నుంచి రుణాలు సమయానికి దొరకక, ప్రైవేట్ వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సివస్తోంది. అధికవడ్డీలతో అప్పులు తీరని పరిస్థితి ఏర్పడుతోంది. పంటనష్టమైతే ఆ అప్పుల భారమే రైతుకుటుంబాన్ని మరింత కుంగదీస్తోందని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే వాతావరణమార్పులు కూడా రైతుకు పెద్దసవాల్‌గా మారాయి. అకాల వర్షాలు, వరదలు, కరువులు పంటలను నాశనం చేస్తున్నాయి. పంట బీమా ఉన్నా, నష్టపరిహారం ఆలస్యం కావడం లేదా పూర్తిగా అందకపోవడం వల్ల రైతుకు ఆశ్రయం లేకుండాపోతోంది. చాలా ప్రాంతాల్లో గ్రామాల నుంచి ప్రజలు వలస వెళ్లడంతో వ్యవసాయ కూలీల కొరత ఏర్పడింది. కూలీలు దొరకకపోవడం, కూలీ ఖర్చులు పెరగడం వల్ల రైతుకు మరింత భారమవుతోంది. యాంత్రీకరణ ఉన్నా, చిన్న రైతులకు అది అందుబాటులో లేదు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా రైతు ఆవేదన మాత్రం అలాగే ఉంది. వ్యవసాయరంగంలో మౌలిక మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్న మాటలు చెబుతున్నప్పటికీ అవి అమల్లోకి రావడంలేదు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందంటారు. కానీ అదే యువతనేడు విద్య, ఉద్యోగ రంగాల్లో తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటోంది. చదువుకున్నా ఉపాధి దొరకని పరిస్థితి, ప్రైవేట్ రంగంలో ఉద్యోగం దొరికినా భద్రతలేని స్థితి యువతను ఒకింత ఆందోళనకు గురిచేస్తోంది. విద్యావ్యవస్థలో అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల లేమి, నాణ్యత తగ్గడం యువతను ప్రైవేట్ విద్యవైపు నెట్టేస్తోంది. కానీ ప్రైవేట్ విద్య ఖర్చులు సామాన్య కుటుంబాలకు అందని స్థాయిలో ఉన్నాయి. ఫలితంగా విద్యేయువతకు భారంగా మారుతోంది. డిగ్రీలు, పీజీలు,పీహెచ్డీలు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్ల ఆలస్యం కావడంవల్ల యువత ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఈ నిరీక్షణ కాలంలో వయసు పరిమితులు, మానసిక ఒత్తిడి, ఆర్థిక భారాలు పెరుగుతున్నాయి. ప్రైవేట్ రంగంలో ఉద్యోగం దొరికినా తక్కువ జీతాలు, భద్రతలేని పని పరిస్థితులు యువతను నిరుత్సాహ పరుస్తున్నాయి. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు పెరిగిపోవడంతో ఉద్యోగ స్థిరత్వం తగ్గుతోంది. పనిగంటలు ఎక్కువగా ఉండటం,వేతనం తక్కువగా ఉండటం వల్ల జీవన భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇవన్నీ కలిసి యువతలో మానసిక ఒత్తిడి పెరగడానికి కారణమవుతున్నాయి. నిరుద్యోగం, పోటీ, కుటుంబఒత్తిళ్లు యువతను ఆత్మవిశ్వాసం కోల్పోయేలా చేస్తున్నాయి. కొందరిలో డిప్రెషన్, నిరాశ పెరుగుతున్న పరిస్థితి కూడా కనిపిస్తోంది.ఈ పరిస్థితి మారాలంటే విద్య, ఉద్యోగ విధానాల్లో సమగ్ర మార్పులు అవసరం.నాణ్యమైన ప్రభుత్వవిద్య, సమయానికి ఉద్యోగ నియామకాలు,పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణ,యువతకు భద్రత కలిగించే ఉద్యోగ విధానాలు అమలవ్వాలి.మాటలకే పరిమితమవకుండా కార్యాచరణ జరిగితేనే యువత ఆశలు నిలబడతాయి. ఆరోగ్యం, విద్య వంటి మౌలికరంగాలు సైతంక్రమంగా వ్యాపారాలుగా మారడంతో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు బలహీనపడుతుండగా, ప్రైవేట్ సంస్థలు లాభాలపై దృష్టి పెట్టుతున్నాయి. ఉదాహరణకు ఒక పట్టణ కేంద్రాన్ని తీసుకుంటే పదుల సంఖ్యలో కార్పొరేట్ పాఠశాలలు, దవాఖానాలు దర్శనమిస్తాయి. కానీ ఉన్న ప్రభుత్వ సంస్థలలో అరకొర వసతులుండటం అందరికి సుపరిచితమే. పేద, మధ్యతరగతి కుటుంబాలు చిన్న అనారోగ్యానికి కూడా భారీ ఖర్చులు భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది సంక్షేమ పాలనకు విరుద్ధమని గ్రహించాల్సిన అవసరం ఉన్నది. ప్రజాస్వామిక దేశంలో ఇంకా రాజకీయాల్లో అధికార కేంద్రీకరణ పెరుగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే కేంద్రంగా ఉండాలి. కానీ వాస్తవంలో నిర్ణయాలు తీసుకునేఅధికారం కొద్దిమందికే పరిమితం అవుతున్నాయన్న భావన పెరుగుతోంది.రాష్ట్రంగానీ,దేశం గానీముందుకు వెళ్లాలంటే అభివృద్ధి ఫలాలు అందరికీ చేరాలి.ప్రభుత్వ విధానాలు ప్రజల అవసరాలపై ఆధారపడి ఉండాలి.అలాగే పాలకులు జవాబుదారీతనంతో వ్యవహరించాలి. ●

# ప్రజావాక్కు



## వ్యవస్థలు భ్రష్టుపడితే అంతర్యుద్ధం తప్పదు

**ఎనిమిదో** వతరగతి సాంఘికశాస్త్రంలో "న్యాయవ్యవస్థలో అవినీతి' అనేపాఠాన్ని చేర్చినందుకు ఎన్‌సిఆఆర్‌టి మీద సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ గారి అవేదన అర్థమైంది. ఈరోజు అన్నివ్యవస్థల కంటే ఒక్క న్యాయవ్యవస్థే కొంతమెరుగ్గావుంది. అలాంటి న్యాయ వ్యస్థమీద న్యాయవ్యవస్థలో అవినీతిఅనివ్రాయటం ఎన్‌సిఆఆర్‌టి తొందరపాటు చర్య అనిఅనుకోవచ్చు. న్యాయ వ్యవస్థలో కూడా కొన్ని లోపాలు ఉన్నమాట వాస్తవమే! చరిత్రను తొలగించి పుక్కిటిపురాణాలను పాఠ్యాంశాలుగా కేంద్రం ప్రవేశపెడుతుంది.అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టాయి. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి సూర్యకాంత్ అన్ని విషయాలపై అలోచించాలి.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## పేదరికం లేని రాష్ట్రం

**కేరళరాష్ట్రం** దుర్భర పేదరికంలేని రాష్ట్రంగా మారడంలో సమిష్టి కృషి ఫలితం మరియు వికేంద్రీకృత ప్రణాళికలు రూపకల్పన ఉంది ముందు ప్రమాణాలు సెట్ చేసి ఆ ప్రమాణాలుఅందుకోలేని కుటుంబాలనుగుర్తించి ఆ ప్రమాణాలను అందుకోలేని కుటుంబాలను గుర్తించి కనీస అవసరాలు అందుకోలేని కుటుంబాలను ఫోకస్ చేసి వాళ్లకు ప్రభుత్వ పరమయిన సహాయం అందేలా చేయడం ఒక చేయడం మూలంగ జీవన ప్రమాణ స్థాయిని అందుకునేల చేశారు తద్వారా పేదరికం స్థాయిలను తగ్గించుకుంటు వచ్చి పేదరికం లేకుండా చేశారు.

- భారత అవినాష్, జనగామ

## ఆలోచించాల్సిందే..

**పాలన** ఎంత బాగా చేసినా ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందించినాకొంతకాలానికి ప్రభుత్వాలపై వ్యతిరేకత రావటం సహజం. ప్రజావ్యతిరేకత కారణంతోనే రాష్ట్రాలలో ప్రభుత్వాలు మారుతుంటాయి. అయితే ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలోనే ఇలా జరుగుతోందని కాని బిజెపి పాలిత రాష్ట్రాలలో కాదు. ఇదంతా చూస్తుంటేఎక్కడోఏదోజరుగుతోందని అనిపిస్తోంది. ప్రభుత్వాలపై వ్యతిరేకత వచ్చినా పాలకులు పట్టించుకోకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తేనే ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది.

- ఎమ్. జగన్నాథం, హైదరాబాద్

## స్త్రీ శక్తిపథకం అమలు

**ఇటీవల** ఏపిలోఅమలైన స్త్రీశక్తి పథకంవల్ల ఆర్‌టిసిలో మహిళల ప్రయాణాలు బాగా పెరిగాయని, సిబ్బంది హెచ్చు ట్రాఫిక్‌తో విధులు భాధ్యత, అంకితభావంతో చేశారని,ఆదాయం వారికి బాగా పెరిగిందని ప్రభుత్వం అభినందనలు తెలియజేశారు. మహిళా ప్రయాణాల ద్వారా వారి వ్యక్తిగత సాధికారత, సగటు ఆదాయం పెరిగినట్లు, ఇతర మార్పులు ప్రకటించారు. ఐతే బస్సులకొరతను తీర్చేందుకు కొత్తగా రాష్ట్రానికి విద్యుత్ బస్సులు త్వరలో వస్తున్నాయని, ఆ కొరత ప్రజల అన్ని మార్గాలకు తృప్తి చేస్తుందని శుభవార్త తెలిసినది. ఐతే ఆ బస్సులను ప్రైవేటుగా వేరే సంస్థ నుండి కొనుగోలు చేయడం సహజమే.గానీ వాటి నిర్వహణకు డిపోలలోని స్థలాలనుఅప్పగించి పూర్తి నిర్వహణకు సొంతసిబ్బందిని శిక్షణఇచ్చి ఇప్పటి వారి అనుభవాన్ని తీసుకొని ఉపయోగిస్తే నూతన బస్సుల వినియోయం విజయవంతం అవుతుంది.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

## పూర్వ వైభవం రావాలి

**ఒకనాడు** తెలుగునాట పాడి పంటలు వెల్లివిరిసేయి. గ్రామాలలో నిత్యం పాలు,నెయ్యి, తేనెలు పుష్కలంగా లభించేవి. నదులలో నీరు నిండుగా ప్రవహించేవి. ఎప్పుడూ సరిసంపదలతో విలసిల్లుతూ లలితకళలు నాట్యమాడేవి. శాతవాహన, ఇక్ష్వాక, కాకతీయ, విజయనగర సామ్రాజాల కాలంలో తెలుగుతేజం వెలుగొంది అనంత కీర్తిని ఆర్జించింది. ఆనాటి సిరిసంపదలను తిరిగి తెలుగు రాష్ట్రాలుసాధించాలి. ప్రజాజీవితాన్ని సౌభాగ్యవంతం చేయాలి. అప్పటి తెలుగభాషను, కళాప్రాభవాన్ని పున: ప్రతిష్టించాలి. ఆ లక్ష్యసాధన కోసం రెండు తెలుగు రాష్ట్రాలు సహకరించుకుంటూ ముందుకు సాగితే పూర్వ వైభవం తథ్యం.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

## వ్యవస్థలు బాగా పని చేయాలి


**దేశంలోని** ముఖ్యమైన వ్యవస్థలు సక్రమంగా పని చేయాలి. పోలీసు, చట్టాలు, చట్ట సభలు, ఇతర రంగాల ఉద్యోగులు, పౌరులు బాగా పని చేయాలి. వ్యవస్థలను నియంత్రించి అణచివేసేది రాజకీయ శక్తులు కాబట్టి వ్యవస్థలుఅప్రమత్తంగా ఉంటే సరిపోతుంది. వ్యవస్థలు ఎవరి వత్తిళ్లకు లొంగకూడదు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు నిజాయితీగా పనిచేయాలి. అప్పుడే శాంతియుత స్వతంత్ర దేశంగా ఉంటుంది.

- డి చాంద్ బాషా, కర్నూలు

# మేల్కొనకుంటే మానవ మనుగడకు ముప్పే!

మహమ్మద్ ఆరిఫ్

వేసవి రాకముందే మధ్యాహ్నం వేళల్లో వేడి పెరుగుతున్నది. దీంతో మార్చి తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన వ్యక్తమవుతున్నది. గత కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగిపోయాయి. గతేడాది వేసవిలో ఢిల్లీ, రాజస్థాన్, మహారాష్ట్ర సహాపలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 50డిగ్రీల మార్క్‌ను దాటి రికార్డులు సృష్టించాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ వడగాల్పులు పదుల సంఖ్యలో ప్రాణాలను బలి తీసుకున్నాయి. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల వల్లే ఈ స్థాయిలో భూతాపం పెరుగుతున్నదని, ఇప్పటికైనా మానవ తప్పిదాలను సరిదిద్దుకోకపోతే 2070 నాటికి భూమిపై జీవరాశి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. భూమ్మీద రికార్డయిన అత్యధిక ఉష్ణోగ్రత 56.7 డిగ్రీలు. ఇది అమెరికాలోని కాలిఫోర్నియా డెత్ వ్యాలీలో 1913 జులై 10న రికార్డయింది. ఇప్పుడు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో రికార్డయిన ఉష్ణోగ్రత దీనికి దగ్గరగా ఉన్నది. 2024 మే 29న ఢిల్లీలోని ఒక ప్రాంతంలో 52.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 2016లో రాజస్థాన్లోని ఫలోడిలో 51 డిగ్రీలు, 2019లో రాజస్థాన్లోని చురూలో 50.8 డిగ్రీలు, 1956లో హర్యానాలోని సిర్సాలో 50.3 డిగ్రీలు భారతదేశంలో అత్యధిక ఉష్ణోగ్రతలు. ముమ్ముందు మరింత పెరిగే ప్రమాదం భారతదేశంలో సాధారణంగా వేసవి కాలమైన మార్చి నుంచి సెప్టెంబర్ వరకు వేడి, ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. అయితే గ్లోబల్ వార్మింగ్ కారణంగా భారత్‌లో తీవ్రమైన హీట్ వేవ్‌లు తరచుగా మారుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూమి సగటు టెంపరేచర్ 15 డిగ్రీ సెంటీగ్రేడ్లు. కొన్ని దశాబ్దాలుగా ఇది క్రమంగా పెరుగుతున్నది. నాసా ప్రకారం భూమిపై సగటు ప్రపంచ ఉష్ణోగ్రత 1880 నుండి ఇప్పటివరకు కనీసం1.1 డిగ్రీల సెల్సియస్ పెరిగింది. మానవ శరీరం సాధారణ ఉష్ణోగ్రత 37.5 డిగ్రీల సెల్సియస్ వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా పని చేస్తుంది. బయట ఉష్ణోగ్రతలు పెరిగితే శరీరంపై ఒత్తిడి పెరుగుతుంది. రక్తనాళాలు ఎక్కువగా తెరుచుకుంటే బీపీ తగ్గుతుంది. దీనివల్ల గుండెపై భారం పెరుగుతుంది. శరీరానికి కావలసిన రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె వేగం పెరుగుతుంది. దీంతో సమస్యలు మొదలవుతాయి. రక్తపోటు బాగా తగ్గిపోతే, అవయవాలకు కావలసిన రక్తం చేరుకోదు. హార్ట్ అటాక్ వచ్చే ప్రమాదముంటుంది. చెమటలు ఎక్కువగా పడితే శరీర సమతౌల్యం



దెబ్బతింటుంది. తీవ్రమైన ఎండలతో ప్రజలు అనారోగ్యాల బారిన పడతారు. వడదెబ్బకు గురై ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. ఎండల తీవ్రతతో ఎక్కువగా నష్టపోతున్నది పేదలే. నిర్మాణ రంగంలో పనిచేసే వలస కూలీలు, దినసరి కార్మికులపై ఈ అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ఎక్కువగా ఉంటున్నది. కార్మికులు, ఆటో, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్,గ్రాసరీ ట్రాన్స్ పోర్ట్ చేసే ఉద్యోగులు పని చేయడం కష్టంగా మారడంతో వారి జీవనోపాధిపై ప్రభావం పడుతుంది. వడదెబ్బలతో ఉపాధి కూలీలు మృతి చెందుతున్న వార్తలను తరచూ వింటున్నాం. నేచర్ కమ్యూనికేషన్స్ నివేదిక ప్రకారం హీట్ కారణంగా భారతదేశం ప్రతీ ఏడాది 101 బిలియన్ డాలర్లు (రూ. 7,73,064 కోట్లు) కోల్పోతున్నది. ప్రపంచంలో ఇదే అత్యధికం. పెరుగుతున్న వేడి, ఉక్కపోత కారణంగా కోల్పోయిన శ్రమ గంటలు 2030 నాటికి సుమారు 2.54.5 జీడీపీని ప్రమాదంలో పడేస్తాయని 2020 మెకిన్సే నివేదిక పేర్కొంది. బయట పనిచేయడానికి సురక్షితం కాని పగటి పని గంటల సంఖ్య 2030 నాటికి సుమారు 15 శాతం పెరుగుతుందని ఈ నివేదిక తెలిపింది. వాతావరణ మార్పులకు ప్రధాన కారణం మానవ తప్పిదాలే అంటున్నారు శాస్త్రవేత్తలు. గ్లోబల్ వార్మింగ్‌కు 95శాతం మనుషులే ప్రధాన కారణమని ఒక నివేదిక చెప్పింది. బొగ్గు, పెట్రోలియం, నేచురల్ గ్యాస్ వంటివి అవసరానికి మించి వినియోగిస్తుండడంతో గ్రీన్‌హౌజ్ వాయువులు ఎక్కువగా విడుదల అవుతున్నాయని చెబుతున్నారు. ఏసీలు, రిఫ్రిజిరేటర్ల వల్ల విడుదలయ్యే రసాయనాలు ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయి. అంతేకాకుండా మనం వాడుతున్న కరెంటు ఎక్కువగాబొగ్గు, ఇంధనాన్ని మండించి తయారు చేస్తుండడంతో కార్బన్ డై ఆక్సైడ్, నైట్రస్ ఆక్సయిడ్‌లు గాలిలో కలుస్తున్నాయి.కార్బన్ డై ఆక్సయిడ్‌ను గ్రహించే అడవులు ప్రతి ఏడాది సుమారు 12 మిలియన్ హెక్టార్ల వరకు నాశనమవుతున్నాయి. కార్లు, ట్రక్కులు, ఓడలు, విమానాలు అధిక వాడకంతో కార్బన్ డై ఆక్సయిడ్ పెరుగుతున్నది. అంతేకాకుండా పంటలను పండించడానికి మితిమీరిన ఎరువులను వాడుతుండడం వల్ల మిథేన్ తోపాటు మరికొన్ని గ్రీన్‌హౌజ్ వాయువులు వాతావరణంలో కలుస్తున్నాయి. వాతావరణ మార్పులపై ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ (ఐపీసీసీ) 2023 మార్చిలో ఇచ్చిన ఒక నివేదిక ప్రకారం మానవ కార్యకలాపాలు, గ్రీన్‌హౌజ్ వాయువులే గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణం. కర్బన ఉద్గారాలను తగ్గించలేకపోతే, భూతాపం అత్యంత వేగంగా పెరిగిపోయే ప్రమాదమున్నది అని పేర్కొన్నది. వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సయిడ్ లాంటి గ్రీన్‌హౌజ్ వాయువులు పెరగడం వల్లే టెంపరేచర్లు పెరిగిపోతాయి. ఉష్ణోగ్రతలు మరింత పెరిగితే భూమిపై జీవుల మనుగడకూ ప్రమాదం తప్పదు. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## శ్రీ సాయి స్కూల్ టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

**ఉలవపాడు, మార్చి 1, ప్రభాతవార్త**



ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ గాయత్రి రామకృష్ణ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి పాల్గొన్నారు. గాయత్రి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు 10వతరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకుని వచ్చి తమ ఉన్నత విద్యలో ఉన్నతశిఖరాలను అధిరోహించేలా చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. జాలిరెడ్డి మాట్లాడుతూ ఒక లక్ష్యాన్నిగురిగా పెట్టుకొని కష్టపడి చదివితే విజయం సొంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కేశవరపు శేషమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

# అక్షరం ద్వారానే అభివృద్ధి సాధ్యం

- వేమవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి



**బల్లికురవ, మార్చి 1, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాలలోని పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదనే అద్దంకి నియోజకవర్గంలో ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వేమవరం గ్రామంలో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు జరిగిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్, పాలిటెక్నిక్ చదివే పేద విద్యార్థులకు సైకిళ్ల ఉచితంగా అందచేస్తున్నామన్నారు. దాతల సహాయంతో ఇప్పటి వరకు 8వేలకు పైగా సైకిళ్లను ఉచితంగానే విద్యార్థులకు అందించగలిగామన్నారు. ప్రభుత్వాలే అన్ని పనులు చేయలేవు. మంచి పనులకు ప్రజలు కూడా సహాయం చేస్తారనడానికి అద్దంకి నియోజకవర్గంలో జరుగుతున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ప్రత్యేక ఉదాహరణ అన్నారు. అంతే కాకుండా దాతల సహాయ సహకారాలతో అవసరం ఉన్న 8 పాఠశాలల్లో త్వరలోనే సురక్షిత తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా విద్యార్థులందరికి ఆర్థిక సహాయం అందచేస్తూ ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. తల్లికి వందనం కోసం ఒకే రోజు రూ.10,000 కోట్లను తల్లిదండ్రుల ఖాతాల్లోకి జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుది అని గుర్తు చేశారు.



అసెంబ్లీలో ఏం జరుగుతుందో విద్యార్థులకు తెలియాలనే సమావేశాలకు పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక అనుమతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. చదువుల్లో రాజకీయాలకు తావు ఉండకూడదనే ఎటువంటి గుర్తులు లేకుండా యూనిఫాం, బ్యాగ్, పుస్తకాలను విద్యార్థులకు సకాలంలో అందజేస్తూ గ్రామీణ ప్రాంతాల విద్యాభివృద్ధికి మహాకూటమి ప్రభుత్వం తనకున్న చిత్తశుద్ధిని చాటి చెబుతుందన్నారు. రాష్ట్రంలోని బాలల భవిష్యత్తును మార్చే బలమైన ఆయుధం అక్షరం అని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. కఠినంగా శ్రమపడే తత్వం, ఆత్మ విశ్వాసం విద్యార్థులకు ప్రధాన లక్ష్యం కావాలన్నారు. నిరుపేద నేపథ్యం నుండి దేశ అత్యున్నత స్థానాలను అధిరోహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవిత చరిత్రలను వారికి వివరించారు. పేదరికం అనేది ఒక తాత్కాలిక స్థితి మాత్రమేనని, ప్రతి ఒక్కరిలో ఉన్న ప్రతిభ, పట్టుదల మాత్రమే శాశ్వతమైనవి అన్నారు. పేదరికం వల్ల ఏ ఒక్కరి చదువు ఆగిపోకూడదని, నేడు పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అందజేస్తున్న సకల సౌకర్యాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి మలినీడి గోవిందరావు, మండల అధ్యక్షులు దూళిపాళ హనుమంతరావు, తహసీల్దార్ రవినాయక్, తెలుగు యువనేత చిట్టిపోతు నరేంద్ర, ఏఎంసీ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, ఈఈ మస్తాన్‌రావు, గొట్టిపాటి మారుతి, దర్శి రామస్వామి, ఆళ్ల చంద్రమౌళి, గొట్టిపాటి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్‌సివికె నిలయం అధ్యక్షులుగా ఐ.సుబ్బారావు, కార్యదర్శిగా గుంటక సుబ్బారెడ్డి

**మార్కాపురం, ప్రభాతవార్త**




ప్రసిద్ధ శ్రీ కొప్పరవు వెంకట కృష్ణ సొసైటీ నిలయం సభ్యుల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఐ. బాల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ ఐ. బాల సుబ్బారావు, కార్యదర్శిగా గుంటక సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా శాసనాల వీరబ్రహ్మం, జాయింట్ సెక్రెటరీగా కనిగిరి బాల వెంకట రమణ, కోశాధికారిగా యక్కలి రమేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిరిగి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ రీడింగ్ రూమ్ సొసైటీ ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకొని వెళ్ళడంతో పాటు సామాజిక దృక్పథంతో పలుసేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సొసైటీ సభ్యులు పూలబొకేలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

## 34,596 మంది ఆడపిల్లలకు హెచ్పీవీ టీకా త్వరలో పీహెచ్సీల్లో ప్రారంభం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్)తో గర్భాశయ క్యాన్సర్ రాకుండా నిరోధించడానికి 14 ఏళ్లు నిండిన ఆడపిల్లలందరికీ టీకా వేయడానికి వైద్యఆరోగ్యశాఖ సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించగా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రెండు, మూడు రోజుల్లో టీకా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు 14 ఏళ్ల వయసు నిండిన బాలికలు ఎంతమంది ఉన్నారనేది పీహెచ్సీల వారీగా వివరాలు సేకరించి డీఎం హెచ్వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యాలయానికి పంపించారు. దీనికి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. మొత్తం 34,596 మంది బాలికలకు టీకా వేయడానికి ప్రణాళిక రూపొందించారు. పల్స్‌పోలియో తరహాలో కేంద్రాలు ఏర్పాటు చేయకుండా కేవలం పట్టణ, గ్రామీణ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు అందుబాటులో ఉంచుతారు. ఆయా ప్రాంతాల ఏఎన్ఎంలు తల్లిదండ్రుల ఆమోదం తీసుకుని ఆడపిల్లలకు టీకా వేస్తారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టిన ఈ టీకాతో భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చునని డీఎంహెచ్వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ తెలిపారు. 14 ఏళ్ల వయసు పూర్తయి 15 ఏళ్లు నిండని వారు అర్హులని, ప్రారంభ తేదీ నుంచి 90 రోజుల్లో 15 ఏళ్లు పూర్తయ్యేవారు కూడా అర్హులేనని తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మూడు నెలలుపాటు కార్యక్రమం కొనసాగుతుందని, తల్లిదండ్రుల సమ్మతితో చేతి కండరానికి టీకా వేయనున్నట్లు వారు తెలిపారు.



# రెవెన్యూ క్లినిక్ ... అంతా జిమ్మిక్

- మొక్కుబడిగా సాగుతున్న ప్రత్యేక కార్యక్రమం
- దీర్ఘకాలిక సమస్యలకు లభించని పరిష్కారం

**ఒంగోలు, ప్రభాతవార్త**

భూ సంబంధిత సమస్యలపై ప్రతి వారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్‌లకు వందల సంఖ్యలో అర్జీలు వస్తున్నా పరిష్కారం లభించడం లేదు. గత వైకాపా హయాంలో చేపట్టిన రీ సర్వే కారణంగా భూ యజమానులు నేటికి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని రైతుల సమక్షంలోనే తక్షణం పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ 29న రెవెన్యూ క్లినిక్ పేరిట ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల రెవెన్యూ అధికారులందరిని ఒక చోట కూర్చోబెట్టి అక్కడికక్కడే భూ సంబంధిత సమస్యలకు పరిష్కారం చూపాల్సి ఉండగా 75రోజులు గడువు ఇస్తున్నారు. ఆలోగా కూడా సమస్యలు పరిష్కారం కావడం లేదు. అధికారులు 50 శాతానికి పైగా సమస్యలు పరిష్కరించినట్లు చూపుతున్నా వాస్తవం ఇందుకు భిన్నంగా ఉందని బాధితులు చెప్తున్నారు. రెవెన్యూ క్లినిక్‌లోని నాలుగు కౌంటర్లలో ప్రత్యేక ఉప కలెక్టర్ పరిధిలో ఐదారు మండలాలకు చెందిన తహసీల్దార్ సేవలు అందించాల్సి ఉంది. కానీ కలెక్టరేట్‌లోని రెవెన్యూ విభాగంలో పని చేసే తహసీల్దార్లు, డీటీలు మాత్రమే కూర్చోబెడుతున్నారు. మండలాల తహసీల్దార్లు గైర్హాజరవుతున్నారు. వారు లేకుండా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని బాధితులు ప్రశ్నిస్తున్నారు. కలెక్టరేట్ రెవెన్యూ అధికారులకు క్షేత్ర స్థాయిలోని సమస్యలు ఎలా తెలుస్తాయని వాపోతున్నారు. భూ బాధితులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు విన్నవించుకోవాలని దూర ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి కలెక్టరేట్‌లో జరిగే రెవెన్యూ క్లినిక్‌లకు వస్తున్నారు. ఇక్కడ దరఖాస్తులను కంప్యూటర్ ఆపరేటర్లే తీసుకుంటున్నారు. భూబాధితులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను కలవకుండానే ఇంటికి పంపేస్తున్నారు. రెవెన్యూ క్లినిక్‌లో అర్జీ ఇవ్వడం ద్వారా నా భూమి సమస్య పరిష్కారమైందని ఒక్క భూబాధితుడు కూడా సంతృప్తి వ్యక్తం చేసిన దాఖలాలు లేవు. బాధితులంతా నిరాశతో వెనుతిరుగుతున్నారు. మర్రిపాడు మండలానికి చెందిన ఒక వ్యక్తి తమ భూమిని ఆన్‌లైన్ అడంగల్‌లో నమోదు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అత్యధికంగా ఆర్ఓఆర్ కేసులు నిషేధిత జాబితా నుంచి తమ భూమి తొలగించాలని, రీ సర్వే సమస్యలు భూ ఆక్రమణలు, రెవెన్యూ అధికారులపై ఫిర్యాదులు, భూకబ్జాలు, కుల ధృవీకరణ పత్రాలు పరిశీలన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు, అసైన్‌మెంట్ భూములు, గ్రామ వార్డు సచివాలయ రెవెన్యూ సమస్యలు, ఇనాం భూ సంబంధిత సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్ 29 నుంచి గత నెల 21వ తేదీ వరకు రెవెన్యూ క్లినిక్‌లకు రాష్ట్రంలో ఐదు జిల్లాలో ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ప్రకాశం జిల్లా నుంచి సుమారు 1200 దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం.

# అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల





**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలో గాంధీ పార్క్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించడం జరిగినది. గాంధీ పార్క్ నందు 50 లక్షలతో చేపట్టిన రోడ్డు విస్తరణ మరియు ఇతర అభివృద్ధి పనులు పరిశీలించడం జరిగినది. పార్క్ ఏదురుగా వున్న ది ఫ్యాన్సీ గూడ్స్ మార్చంట్ అసోసియేషన్ వారితో సమావేశం అవ్వడం జరిగిన, రోడ్డు విస్తరణకు సహకారం అందించాలి అన్ని వారితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడటం జరిగినది. ఈ సందర్భంగా జనార్దన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం.. అవినీతికి తావులేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని, ప్రజలు మెచ్చేలా పనులు చేసినప్పుడే ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరువస్తుందని శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. అనుకున్న సమయానికంటే ముందే పూర్తి చేయాలని వారికి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు తగినట్టుగా పనులు జరిగేలా చూడాలని, నిర్లక్ష్యం, అవినీతికి చోటులేకుండా సకాలంలో అభివృద్ధిపనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని దామచర్ల అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కమీషనర్ వెంకటేశ్వరావు, ఫాన్సీ గూడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు చెంచయ్య గుప్తా, నగర టీడీపీ అధ్యక్షులు బండారు మదన్, టీడీపీ నాయకులు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరి నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంత్రి గొట్టిపాటి

**జె.పంగులూరు మార్చి 1 ప్రభాతవార్త**

మండలంలోని ముప్పవరం గ్రామంలోని ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకుడు దాసరి నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కుక్కపల్లి పద్మ ఏడుకొండలు, రేణింగవరం మాజీ సర్పంచ్ చిన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోడిపందెం ఆడుతున్న స్థావరాలపై పోలీసుల దాడులు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ యు. సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్సై శివరామయ్య, చెంచయ్య, ఏఎస్ఐ మహబూబ్బాషా మరియు సిబ్బంది కలసి ఒంగోలు తాలూకాపోలీస్ స్టేషన్ పరిధిలోని గుండాయపాలెం,సముద్రం కాలువ ప్రాంతంలో కోడిపందెం స్థావరంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించి కోడిపందాలు నిర్వహిస్తున్న 15 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.10 సెల్‌ఫోన్లు, 2 కోళ్ళు, రూ.43750/ నగదుస్వాధీనం చేసుకున్నారు.అసాంఘిక కార్య కలాపాల కుపాల్పడేవారిపై చర్యలుతీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## చరిత్ర చదువుకో విజయేంద్రప్రసాద్

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



సినీ రచయిత విజయేంద్రప్రసాద్ చరిత్ర చదువుకోవాలని, చరిత్ర చదువుకోకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద వక్రీకరిస్తూ మాట్లాడితే ఊరుకునేది లేదని వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు హెచ్చరిక చేశారు. బహుజన రచయితల వేదిక ఆధ్వర్యంలో ఈ మేరకు విజయేంద్ర ప్రసాద్ వ్యాఖ్యలను నిరసిస్తూ ఒంగోలు ఎల్బీజీ భవన్ లో ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బహుజన రచయితల వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ కార్యవర్గ సభ్యులు అట్లూరి రాఘవులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చరిత్ర చదువుకోకుండా సినిమా రచయిత విజయేంద్రప్రసాద్ మాట్లాడదాం సరికాదని, అంబేద్కర్ చరిత్ర త్యాగాల చరిత్ర అని, ఆయన చరిత్ర ఈ దేశ ప్రజలందరికీ ఆదర్శమైనదని అన్నారు. మాల ఉద్యోగుల సంఘం జేఏసీ అధ్యక్షుడు తుళ్ళి మళ్ళి అశోక్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్రను తెలుసుకోకుండా, వక్రీకరించి మాట్లాడటం విజయేంద్రప్రసాద్ కావాలనే చేస్తున్నాడని, ఇది ఆర్ఎస్ఎస్ ఆడుతున్న కుట్రలో భాగమని, ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. విద్యావేత్త డి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించిన మహోన్నతుడి చరిత్ర మీదే వక్రీకరణకు పాల్పడడం సిగ్గుచేటైన విషయం అన్నారు. ఈ సమావేశంలో సాహితీవేత్త ఎద్దు విజయ్ కుమార్, ఉపాధ్యాయుడు ధర్నాసి చిరంజీవి, బండారు రామా నాట్యమండలి అధ్యక్షుడు మిట్నసల శాంతారావు, ట్రిబుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ టి. శ్రీకాంత్ తదితరులు పాల్గొని ప్రసంగించగా, ఇటీవల మరణించిన బహుజన కవి పిన్నిక శ్రీనివాస్ కు నివాళిగా సమావేశంలో కొద్దిసేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## రవిచంద్ర చారిని సత్కరించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

- బిజెపి ద్వారానే సామాజిక న్యాయం రవిచంద్ర

**జె.పంగులూరు మార్చి 1 ప్రభాతవార్త**



బాపట్ల జిల్లా బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చేబ్రోలు రవిచంద్ర చారిని పంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మండలంలోని స్థానిక భవిత పాఠశాల ప్రాంగణంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు చేబ్రోలు రవిచంద్ర చారిని ఆదివారం పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వక్తలు రవిచంద్ర చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ బిజెపి ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇచ్చేటువంటి పార్టీగా భారతీయ జనతా పార్టీ ఉందన్నారు. ప్రతి కార్యకర్త కి చివరిదాకా ప్రాధాన్యత ఇచ్చే పార్టీ బిజెపి రవిచంద్ర ఆచారి అన్నారు. విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా బలమైన నాయకుడుగా ఎదగాలని రవిచంద్ర ఆకాంక్షించారు. సభ పెట్టి సన్మానించినందుకు సంఘీయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బాపట్ల కర్లపాలెం యద్దనపూడి అద్దంకి మండలాల నుంచి విశ్వబ్రాహ్మలు వచ్చి రవిచంద్ర చారిని అభినందించారు . తన సేవలను గుర్తించి ఉపాధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించినందుకు బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు , ఓబీసీ అధ్యక్షులు గాలం ప్రభాకర్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తక్కె ళ్ళ పాటి నాగేంద్రప్రసాద్, కోశాధికారి రావి నూతల శ్రీనివాసరావు, కోల్లపూడి కామేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తక్కెళ్ళ పాటి రామకృష్ణ., ఉపాధ్యక్షులు కాజన అప్పయ్య, మేడూరి శ్రీహర్ష, మేడూరి నాగేశ్వరరావు, రమేష్, నరేష్ , అవినాష్, మచ్చ హనుమాచారి, మల్లి ఖార్జున రావు, ఓంకారశర్మ, సింగరకొండ ప్రసన్నాంజనేయ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం అధ్యక్షులు దంతనాల కనక రత్నాచారి, కొండముది బాపూజీ, మునగంటి నరసింహ చారి చో డా వెంకటేశ్వర్లు మరియు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## పుష్కరాక్ష్ పెట్రోలియమ్స్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

**జె.పంగులూరు మార్చి 1, ప్రభాతవార్త**



మండలంలోని ముప్పవరం గ్రామ సమీపంలో యక్కల వీరంబోట్లు, ధనలక్ష్మి స్థాపించిన పుష్కరాక్ష్ పెట్రోలియమ్స్ నూతన ప్రారంభోత్సం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని యజమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని మంత్రి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కుక్క పల్లి పద్మా ఏడుకొండలు,తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుల్ రెడ్డి, టిడిపి, జనసే ననాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండె చికిత్స చేసుకున్న నాయకులను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

**జె.పంగులూరు మార్చి 1 ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం లోని నాయకులు, కార్యకర్తలు ఆరోగ్యాం పట్ల జాగ్రత్త వహించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. మండలంలో ముప్పవరం గ్రామ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ఇంటూరి పూర్ణచంద్రరావు హార్ట్ స్టంట్ చేయించుకోగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ పూర్ణచంద్రరావుని పరామర్శించి ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో జాగర్లమూడి వారి పాలెం సొసైటీ ప్రెసిడెంట్ అల్లంనేని బ్రహ్మనంద స్వామి ఇటీవలే హార్ట్ స్టంట్ వేయించుకోగా వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, ఆరోగ్య విషయమై వాకబు చేసిన సకాలంలో మందులు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కరి. వెంకట సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్కపల్లి పద్మా ఏడుకొండలు లు, నార్ని శ్రీనివాసరావు, గరిమిడి జగన్మోహన్, బాచిన చౌదరి బాబు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోర్నాల సుందరయ్య కాలనీలో పోలీసులు కార్డెన్ సెర్చ్

## - ధృవపత్రాలు లేని 5 మోటారు బైకులు స్వాధీనం





**పెద్దదోర్నాల, మార్చి 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్దదోర్నాల సుందరయ్య కాలనీలో ఆదివారం పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్సై ఎస్.వెంకట రమణయ్య తన సిబ్బందితో ఇంటింటా పరిశీలన చేపట్టి అనుమానస్పద వ్యక్తులు,వాహనాలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆధారిత ధృవపత్రాలు లేని 5 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన పత్రాలను చూపించకపోవడంతోవాటిని స్టేషన్‌లకు తరలించారు. కార్డెన్ సెర్చ్ ద్వారా శాంతి భద్రతలను మెరుగుపరచడం, నిఘా పెంచడం ఇతర నేరాలను అరికట్టడం లక్ష్యమని అధికారులు తెలిపారు. ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన పూర్తి పత్రాలను వెంట ఉంచుకోవాలని, అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో ఎస్సై ఎస్.వెంకటరమణయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### వృద్దులకు దుస్తులు బహుకరణ



**మార్టూరు, మార్చి 1, ప్రభాతవార్త**
మార్టూరుకు చెందిన కి.శే షేక్ ఖాదర్ మస్తాన్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్థానిక అమ్మ ఆశ్రమంలోవృద్దులకు నూతనవస్త్రాలు బహుకరించారు. గన్నవరం వాస్తవ్యులు కి.శే కొల్లా వెంకటేశ్వర్లు మూడవ వర్ధంతి సందర్భంగా భార్య సింగమ్మ కుమారుడు, కోడలు కొల్లా శ్రీనివాసరావు, జ్యోతి అన్నదానం నిర్వహించారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# సంక్షేమానికి సారధి ఎమ్మెల్యే సాంబన్న

## - 61 మందికి రూ.38 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు

## - 20 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ





**మార్టూరు,మార్చి 1, ప్రభాతవార్త**
పర్చూరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 61 మంది లబ్దిదారులకు రూ.38 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఇదే సందర్భంగా నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, ఏలూరి చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆద్వర్యంలో 20 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లను అందజేశారు.

**బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా :**
అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ చెక్కులు కొంత ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు సహకరించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందించడం ద్వారా వారి దైనందిన జీవనంలో స్వయం ఆధారిత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, ఏలూరి చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ సేవ చేయడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు, లబ్దిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపుతున్న చొరవను అభినందించారు. ఎమ్మెల్యే ఏలూరి సేవానిరతి పట్ల దివ్యాంగుల భావోద్వేగ వాతావరణంలో కార్యక్రమం ముగిసింది.

# దోర్నాల శివసదనంలో ఆగమేఘాలతో నిర్మితమవుతున్న శ్రీశైల దేవస్థానం కళ్యాణ మండపం

## - పునాదులతో నిలిచిపోయిన శ్రీశైలం దేవస్థానం కళ్యాణ మండపం శీర్షికతో వచ్చిన వార్తకు స్పందన



**పెద్దదోర్నాల, మార్చి 1, ప్రభాతవార్త**
దోర్నాల శివసదనంలో నిర్మాణంలో ఉన్న శ్రీశైల దేవస్థానం కళ్యాణ మండపంపై వార్తలో టెండర్ ఒకరిది. పనులు చేసింది మరొకరు.. పునాదులతో నిలిచిపోయిన కళ్యాణ మండపం శీర్షికతో జనవరి 18న ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. టెండర్ పొందిన కాంట్రాక్టర్‌తో దేవస్థానం అధికారులు చర్చించి యుద్ద ప్రాతిపదికన కాంట్రాక్టర్‌తో శివర్తాఇ నుండి పనులు పునరుద్దరించారు. దీంతో పనులు ఆగమేఘాల మీద జరుగుతున్నాయి. కళ్యాణ మండపం చుట్టూ ఫిల్లర్స్ పూర్తయి స్లాబ్ వేసే దశ వరకు పనులు వచ్చాయి. దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాలలో శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో శివసదనం నిర్మించి యాత్రికులకు భక్తులకు బస చేసేందుకు ఎంతో సౌకర్యవంతంగా ఉంది. కళ్యాణ మండపం కూడా నిర్మిస్తే వివాహాది శుభకార్యాలకు ఈ ప్రాంత వాసులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇదిలా ఉండగా రాత్రి పూట 9 గంటలు దాటాక శ్రీశైలం వెళ్లేందుకు అటవీ శాఖ అనుమతి లేదు. దోర్నాల ఫారెస్టు చెక్ పోస్టు వద్ద రాత్రి వాహనాలు నిలిపివేస్తారు. దీంతో శ్రీశైలంలో వివాహాలు చేసుకునేందుకు ముహూర్తాలు పెట్టుకున్న వారికి తీవ్ర నిరాశ నిస్పృహలు ఎదురయ్యాయి. దీంతో ప్రజల విన్నపం మేరకు దేవస్థానం అధికారులు దోర్నాల శివసదనము ప్రాంగణంలో కళ్యాణ మండపం మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టారు.

# వైన్ షాపులో దొంగతనం








**నాగులుప్పలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో ముప్పాళ్ళ పోవు రోడ్డులో ఉన్న సీబీ వైన్ షాపులో శనివారం రాత్రి గుర్తు తెలియని దొంగ షాపు మెయిన్ డోర్‌కి వేసి ఉన్న తాళం పగలగొట్టి షాపులో ఉన్న రూ.1,75,000 నగదు తీసుకొని పోయినట్లు చెబుతున్నారు. ప్రతి రోజు వాచ్‌మెన్ ఉండే వాడని, దొంగతనం జరిగిన రాత్రి లేడని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నాయి.

# శ్రీపృథులగిరి లక్ష్మీ నరసింహస్వామి తిరునాళ్లకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**కొనకనమిట్ల, మార్చి 1, ప్రభాతవార్త**
మర్రిపూడి మండల పరిధిలోని శ్రీ పృథులగిరి లక్ష్మీ నరసింహస్వామి తిరునాళ్లకు వెళ్లే భక్తుల కోసం పొదిలి ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లుడిపో మేనేజర్ శంకరరావు తెలిపారు. సోమవారం పృదుల గిరి లక్ష్మీ నరసింహస్వామి తిరుణాల ఏర్పాట్లను ఒంగోలు ఆర్ఎం సత్యనారాయణ పరిశీలించినట్లు తెలిపారు. 10 బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భక్తుల రద్దీని బట్టి బస్సుల సంఖ్య పెంచుతామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్సులు నిలిపేస్థలాన్ని ఆర్ఎం సత్యనారాయణ,డిపో మేనేజర్ వి.శంకరరావు స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రయాణం సాఫీగా సాగేలా పాయింట్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు కీలక సూచనలు చేశారు.

# ప్రజా సేవ చేస్తున్న గొట్టిపాటి లక్ష్మీకి అండగా నిలవాలి

## - ఎమ్మెల్యే ఉగ్ర





**దర్శి, మార్చి 1, ప్రభాతవార్త**
ఒడినా.. గెలిచినా.. ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవ చేస్తున్న లక్ష్మీకి అండగా ఉందాం దర్శి అభివృద్ధికి పాటు పడదాం టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. దర్శి పట్టణంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో ఆదివారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, నారపుశెట్టి పాపారావు, నారపుశెట్టి పిచ్చయ్యలు మాట్లాడుతూ వారసత్వంగా వచ్చిన రాజకీయం ఈ తరం సరికొత్త నేత డాక్టర్ లక్ష్మి అని, ఒడినప్పటికి ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే తపనతో ప్రతినిత్యం ప్రజా సేవకు అంకితమై పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మి ఈనాటి యువ రాజకీయ నాయకులకు ఆదర్శనీయమన్నారు. పేద ప్రజలకు అండగా ఉండాలని ప్రజలకు మంచి చేయాలని తపనతో మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పెద్ద సంఖ్యలో మెడికల్ క్యాంపుకు దర్శి ప్రజానీకం హాజరై జయప్రదం చేయడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. పేద ప్రజలకు వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం, జబ్బుల నిర్ధారణ, ఉచితంగా మందులు పంపిణీ ఇలా పేద వర్గాలకు అండగా ప్రతి ఏటా మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్న డాక్టర్ లక్ష్మి సంకల్పం ఆదర్శనీయమన్నారు. అదే విధంగా దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపాలని గొట్టిపాటి లక్ష్మి చేసిన కృషిని చూశాను. ఇలా ప్రజల కోసం మేలు చేసే మంచి చేసే డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని ఆదరించడం అభిమానించండి వచ్చే ఎన్నికల్లో మన కూటమి అభ్యర్థిగా డాక్టర్ లక్ష్మిని అఖండ విజయవంతో గెలిపించాలని ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. 20 నెలల కూటమి పాలనలో దర్శిలో జరిగిన అభివృద్ధి, ప్రకాశం జిల్లాలో ఎక్కడ జరగలేదని ఒక్క దర్శి నియోజకవర్గంలోనే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం, పేద ప్రజల వైద్యానికి డాక్టర్ లక్ష్మి కృషితో ఎంజామ్ అంటే ప్రజల కోసం పేదలకు అండగా డాక్టర్ లక్ష్మి మీకు అండదండగా ఉంటున్నారు. మీరు అర్థం చేసుకోవాలని అలాంటి లక్ష్మిని ఆదరించండి అభిమానించండి మరోసారి ఆయన వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మెడికల్ మెగా క్యాంపుకు హాజరైన అశేష ప్రజానీకానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ముఖ్యంగా పేద ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం నిర్వహించే మెడికల్ క్యాంపు ఈ రోజు నిర్వహించామని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. దాదాపు 14 రకాల జబ్బులకు ఇక్కడ వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడ్డాయని అనేక రకాల మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఏదైనా పెద్ద జబ్బులు వస్తే వాటికి అవసరమైన వైద్యంకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసేందుకు సీఎంఆర్‌ఎఫ్ కూడా అందజేస్తామని అందుకు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు మనకు అండగా ఉన్నారని ఆమె వివరించారు. పేదల కోసం పేద ప్రజల కోసం మనం చేస్తున్న మంచి పనులను చూసి ప్రజలందరూ ఆదరించాలని కూటమి ప్రభుత్వానికి అండదండగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా పార్టీ అధ్యక్షులు ఉగ్ర నరసింహారెడ్డికి, పెద్దలు పాపారావుకి అదే విధంగా నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, కార్యకర్తలకు ముఖ్యంగా దర్శి ప్రజానీకానికి పేరుపేరునా ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మేడం వెంకటేశ్వరరెడ్డి, మోడీ ఆంజనయులు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, కాట్రాజు నాగరాజు, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు తిండి నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు రాచకొండ వెంకట్రావు, కర్ణా శ్రీను, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.

# కనిగిరి వరకు రైలు నడపాలి

## - సీపీఎం డిమాండ్




**దర్శి, మార్చి 1 ప్రభాతవార్త**
నడికుడి- శ్రీ కాళహస్తి రైల్వే లైన్‌లో కనిగిరి వరకు రైలునడపాలని సీపీఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు.ఆదివారం దర్శి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను సీపీఎం నియోజకవర్గ నాయకత్వ బృందం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడికుడి-శ్రీ కాళహస్తి రైల్వే లైన్ ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అని 2025 నాటికి పనులు పూర్తి చేసి రైలు నడుపుతామని ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటి వరకు నడపడం లేదని పామూరు, ఉదయగిరి ప్రాంతాలలో భూములు సేకరణలోనే ఉందని, ఇలా నత్తనడకన పనులు జరగకపోవడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడమే కారణం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన ఈ ప్రాంత ప్రజలను దృష్టిలో ఉంచుకుని నిధులు కేటాయించి రైల్వే లైన్ పూర్తి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయింపులు సరిగా చేయకపోవడంతో ఇప్పుడు నిర్మాణం బడ్జెట్ అంచనా కంటే 4,5 రేట్లు పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో సీపీఎం నాయకులు కేవీ పిచ్చయ్య మాట్లాడుతూ స్టేషన్‌లో టిక్కెట్ కౌంటర్, రెండు ప్లాట్ ఫారంలు, బిల్డింగ్‌లు రహదారి తదితర పనులు పూర్తి అయ్యాయని మిగిలిన చిన్న,చిన్న పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి అధికారులు ప్రకటించిన విధంగా రైలు నడపకపోతే ఆందోళనలు చేపడతామని అన్నారు.ఉప్పు నారాయణ, గోగు వెంకయ్య, ఎం.యలమందారెడ్డి, గర్నిపూడి జాన్, సామ్యేల్, బలుమూరి అంజిబాబు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.


# మారెళ్ళ వద్ద ఈదర వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి

## - సీపీఎం డిమాండ్




**ముండ్లమూరు, మార్చి 1, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ వద్ద ఈదర వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసినప్పుడు ఈ వాగు తీవ్రంగా వస్తుందని, దీని ఉదృతికి నాలుగైదు రోజుల పాటు రాకపోకలు స్తంభించిపోతాయని తెలిపారు. మారెళ్ళ వైపు నుండి వెళ్లే వారు, అటు వైపు జమ్ములమడక, మక్కెనవారిపాలెం, అనేక గ్రామాల వారు ప్రయాణాలు ఆపుకోవడం జరుగుతుందన్నారు. అత్యవసర వైద్య సేవలకు, ప్రమాదకరమైన పరిస్థితులు వస్తే చాలా తీవ్రంగా ఇబ్బంది పడటం అనేది జరుగుతా ఉందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం బ్రిడ్జిని హైలెవల్‌కు పెంచి, తూముల సైజును కూడా పెంచాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు బోడపాటి హనుమంతరావు, గంగినేని సత్యనారాయణ, పంటా ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, బొమ్మతోటి రాజా రమేష్, పి.సుబ్బారావు, ఎస్కే మీరావలి, మేకల పున్నారావు, కృష్ణ, పి.రామాంజనేయులు, వి.శ్రీను పాల్గొన్నారు.

### వృద్ధాశ్రమంలో అన్నదానం




**దర్శి, మార్చి 1, ప్రభాతవార్త**
దర్శి మెయిన్ బజార్ వాస్తవ్యులు కి.శే సుధామాధురి ఆశ రెండవ వర్ధంతి సందర్భంగా దర్శిలోని కురిచేడు రోడ్డులో గల శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒగ్గు వెంకట సత్యనారాయణ, శ్రీలక్ష్మి, ప్రియరామన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన





**దర్శి, మార్చి 1, ప్రభాతవార్త**
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో దర్శి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దర్శి నియోజకవర్గ ప్రజలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య శిబిరలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఆయా విభాగాలకు చెందిన వైద్యులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ఎంఎస్ జనరల్ సర్జన్,డాక్టర్ ఏఏవీ రామలింగారెడ్డి ఆప్తమాలజీ, డాక్టర్ లలిత్ సాగర్ యూరాలజీ, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గైనకాలజీ, డాక్టర్ శ్రీరామినేని సుధీర్ న్యూరాలజీ, డాక్టర్ శ్రీరామినేని హిందూజ ఎండోక్రైనాలజీ, డాక్టర్ కొనికినేని బ్రహ్మేశ్వరరావు ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ యెనిగండ్ల మధుసూదన్‌రావు ఈఎన్‌టీ, డాక్టర్ బాజీబాబు శాఖమూరి, కార్డియాలజీ, డాక్టర్ బోరుగడ్డ ప్రదీప్ విజయ్ కుమార్, జనరల్ సర్జన్, డాక్టర్ ఏలూరి శ్రీహర్షవర్ధన్ యూరాలజీ, డాక్టర్ రామచంద్ బండ్ల డెంటల్ సర్జన్, డాక్టర్ మిరియాల మాధురి, గైనకాలజీ, డాక్టర్ దేవరకొండ గీతాంజలి చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ మిన్నేకంటి సునీల్ కుమార్ రోడియోగ్రఫీ వైద్యలచే పరీక్షలు నిర్వహించారు.

# గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, మార్చి 1, ప్రభాతవార్త**
మండలం లోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు.ఆలయ అర్చకుడు ఎన్. కామేశ్వర శర్మ, అమ్మవారికిఅభిషేకాలు,కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్లు సమర్పించారు.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాతో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి,జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు.ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో నర్రా నారాయణరెడ్డి, ఆర్ఏలు కాటూరి ప్రసాదు, కోట శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

# నేడు మునగపాడు చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ల



**కొనకనమిట్ల, మార్చి 1, ప్రభాతవార్త**
మండలంలోని మునగపాడు గ్రామంలో కొలువైన చౌడేశ్వరి(చౌడమ్మ) అమ్మవారి తిరునాళ్ల ఈ నెల 2వ తేదీ సోమవారం అత్యంత వైభవంగా జరగనుంది. తొగట క్షత్రియుల ఇలవేల్పుగా చౌడేశ్వరి అమ్మవారిని ఆరాధిస్తారు. మునగపాడుతో పాటు సమీప గ్రామాలలో చౌడమ్మ చౌడయ్య అనే అమ్మవారి పేర్లు పెట్టుకొని చౌడమ్మ దేవతను ఆరాధిస్తున్నారు. ప్రతి ఏటా పాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు తిరునాళ్లను నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. గుంటూరు జిల్లాతో పాటు కొనకనమిట్ల, పొదిలి, మార్కాపురం, తర్లుపాడు, కురిచేడు, దొనకొండ, దర్శి, మర్రిపూడి మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. తిరునాళ్లలో రాత్రికి2 విద్యుత్ ప్రభలు, పాట కచ్చేరిలు ఏర్పాటుకు సిద్ధం చేశారు.

**తిరునాళ్లలో పటిష్ట బందోబస్తు :**
మునగపాడు తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పొదిలి సీఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## తరగతి గది దాటి పరిశ్రమలోకి .. విద్యార్థుల విజ్ఞాన విహారం





**హనుమంతునిపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలం మహమ్మదాపురం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 6,7,8 తరగతుల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహార యాత్రలో భాగంగా కనిగిరిలోని మాచవరం మడతల కస్తూరిరెడ్డి పీవీసీ పైపుల పరిశ్రమను సందర్శించారు. పాఠ్యాంశాలకు అనుసంధానంగా ప్రాయోగిక అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా పరిశ్రమ నిర్వాహకులు ముడి పదార్థాల స్వీకరణ నుంచి తుది ఉత్పత్తి సిద్ధం చేసే వరకు జరిగే ప్రతి దశను వివరించారు. పైపుల రూపకల్పనలో నాణ్యతప్రమాణాల పరిశీలన, భద్రతా చర్యలు,యంత్రాల పనితీరు వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందించారు.విద్యార్థులు యంత్రాలను సమీపంగా పరిశీలించి అవి పని చేసే విధానాన్ని గ్రహించారు. అనంతరం అక్కడి కార్మికులతో ముచ్చటించి వారి అనుభవాలు,సూచనలు తెలుసుకున్నారు. పరిశ్రమల పనితీరు, వృత్తి అవకాశాలపై అవగాహన పొందిన విద్యార్థులు తమకు ఇదివినూత్న అనుభవమని తెలిపారు. ఇటువంటి విజ్ఞానవిహారాలు విద్యార్థుల్లో వృత్తి విద్యా నైపుణ్యాలను పెంపొందించడమే కాక భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి దోహద పడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి,భారతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో కనపడ్డ ఆ జాడలు పెద్దపులి జాడలు కాదు

### - చిరుత పులి జాడలు





**యర్రగొండపాలెం, మార్చి 1, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండలం అటవీ సరిహద్దు గ్రామం గడ్డమీదపల్లి గ్రామ శివారు పంట పొలాల్లో పెద్ద పులి సంచారం అంటూ పుకార్లు రావడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. రైతులు పులి జాడలను గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించిన వెంటనే అటవీ అధికారులు రంగంలోకి దిగి పులి సంచరించిన ప్రదేశాలలో పాదల ముద్రలను గుర్తించారు. గడ్డమీద పల్లె గ్రామ పరిసర ప్రాంతాలు, గ్రామస్తుల వ్యవసాయ పొలాలు అటవీ సరిహద్దు ప్రాంతాల్లో రెండవ రోజు అధికారులు విస్తృతంగా పర్యటించి పరిశీలించినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా పొలాల్లో కనిపించిన పాదముద్రలు ఇతర ఆనవాళ్ళను సాంకేతికంగా పరిశీలించిన మీదట అవి పెద్దపులి జాడలు కావని అవి చిరుత పులి జాడలేనని అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. ఈ పాదముద్రలు చిరుతపల్లి అడుగు జాడలేనని అటవీశాఖ అధికారులు ధృవీకరించడంతో ఎద్దైనా పులే కదా అంటూ గడ్డమీద పల్లె చుట్టు పక్కల గ్రామస్తుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### గోపిక పూర్ణిమకు జమియతుల్ ఉలమా ఎ హింద్ 25 వేల ఆర్థిక సహాయం



**యర్రగొండపాలెం, మార్చి 1, ప్రభాతవార్త**
తలలో క్యాన్సర్ గడ్డతో బాధ పడుతున్న యర్రగొండపాలెంకు చెందిన నారాయణ కుమార్తె గోపిక పూర్ణిమ ఆరోగ్యం బాగు కోసం యర్రగొండపాలెం జమియతుల్ ఉలమా ఎ హింద్ ఆధ్వర్యంలో ముస్లీమ్ మత పెద్దలు, ముస్లిం సోదరులు రూ.25వేలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా మౌలానా మహమ్మద్ హీదాయతుల్లా మాట్లాడుతూ పట్టణానికి చెందిన తొమ్మిదేళ్ల చిన్నారి గోపిక పూర్ణిమ చదువుతు, ఆడుకునే వయస్సులో క్యాన్సర్ మహమ్మారి భారిన పడటం బాధాకరమని, పూర్ణిమ వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని అల్లాను ప్రార్ధిస్తున్నామని అన్నారు. ముస్లిమ్ యూత్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ చిన్నారి పూర్ణిమ ఆరోగ్యం బాగుపడేందుకు కుల మతాలకు అతీతంగా అందరూ ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం పవిత్ర మక్కా నుంచి వచ్చిన జం జం పవిత్ర నీటిని పూర్ణిమ సేవించడం కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్, షేక్ జీలాని, సయ్యద్ జబీల్, సయ్యద్ సర్దార్, షేక్ మహమ్మద్ కాశీం, మహమ్మద్ రఫీ, షేక్ మునాఫ్, షేక్ సత్తార్, సయ్యద్ సిద్దిక్, ముస్లీమ్ సోదరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి

## - ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వెల్లడి



**సంతనూతలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
అంగన్‌వాడీ సిబ్బంది, కేంద్రాల అభ్యున్నతకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఒంగోలులో తన కార్యాలయంలో ఆదివారం నాడు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో నడుం బిగించినట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంగన్‌వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచినట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు.గత ఎన్నికల్లో అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నడుంబిగించిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు మరుగుదొడ్ల నిర్మాణాలు,తాగునీరు, తదితర మౌలిక సదుపాయలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. 75 కోట్ల రూపాయలు వ్యయంతో అంగన్‌వాడీ ఉద్యోగులకు సెల్ ఫోన్లు పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. చిన్నారులు హాజరు శాతం 70 నుండి 95 శాతానికి పెరిగిందన్నారు. గత ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను భాగా దెబ్బతీసిందని అన్నారు. నేటి కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ఎంతగానో నడుంబిగిస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వెల్లడించారు.

7_7.qxd 3/2/2026 12:09 AM Page 1



## ఘనంగా శ్రీ కోటాసత్యమాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కంభం, మార్చి 1 ప్రభాతవార్త**



కంభం పట్టణంలోని గొట్టమిల్లు సమీపంలోగల శ్రీ కోటా సత్యమాంబ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విశేషంగా తరలివచ్చి అమ్మవారికి తమ మ్రొక్కులు చెల్లించుకున్నారు. కంభం, బేస్తవారిపేట, అర్థవీడు మండలాల నుంచి భక్తులు ఆదివారం తెల్లవారుజామున 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు వివిధ వాహనాలలో బోనాలు నైవేద్యాలతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. నూతన ద్విచక్ర వాహనాలను, కార్లను, ట్రాక్టర్లను కొనుగోలు చేసిన వారు తమ వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.

# మార్చి 4న విజయవాడలో ధర్నా

### - బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్

**మార్కాపురం, మార్చి 1, ప్రభాతవార్త**



గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం రూ.10వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మార్చి 4వ తేదీన విజయవాడలో నిర్వహించ నున్న ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మార్కాపురం ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి నక్కా గంగరాజు అధ్యక్షత వహించారు. సమావేశంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావుమాట్లాడుతూ వ్యవసాయం, పాడి పరిశ్రమల తర్వాత జిల్లాలో గొర్రెల పెంపకం కీలక వృత్తిగా వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోందన్నారు. ఈ వృత్తి ద్వారా ప్రభుత్వానికి కూడా ఏటా వేల కోట్ల రూపాయల ఆదాయం లభిస్తున్నదన్నారు. అయితే మేత, నీరు, వైద్యం, మందులు, రుణాలు, బీమా వంటి మౌలిక సమస్యలు తీవ్రమయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల గడిచినా ఎన్నికల హామీలు అమలు కాలేదని విమర్శించారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ హామీ మరిచిపోయారని, సామాజిక రక్షణ చట్టంపై మౌనం పాటిస్తున్నారని అన్నారు. గత ఎనిమిది నెలలుగా పశు వైద్యశాలలకు మందుల సరఫరా నిలిచిపోయిందని, నట్టల నివారణ మందులు సంవత్సరానికి నాలుగు సార్లు ఇవ్వాల్సిన చోట రెండు సార్లకే పరిమితమయ్యాయని పేర్కొన్నారు. బీమా పథకం అరకొర నిధులతో సక్రమంగా అమలు కావడం లేదని, టీ కాలు సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేత, నీరు అందుబాటులో లేక పెంపకం దారులు సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోందన్నారు. జిల్లాలోనూ రాష్ట్రంలోనూ సిబ్బంది, వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండగా, ఆర్థికంగా వెనుకబడిన పెంపకం దారులకు 50శాతం సబ్సిడీ రుణాలు ఒక్కరికీ అందలేదన్నారు. ఈ అన్ని సమస్యల పరిష్కారానికి మార్చి 4న విజయవాడలో జరిగే ధర్నాకు ఈ ప్రాంతంలోని గొర్రెలు-మేకల పెంపకం దారులు, సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కె బాలకృష్ణ, బి శివయ్య, మండల కార్యదర్శి సంపతి శ్రీను, సొసైటీ అధ్యక్షులు గోస్ చెన్నయ్య, పిన్ని బోయిన అనిల్, బాలయ్య, తాళ్ల బాదరయ్య, బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జార్జి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

**మార్కాపురం, మార్చి 1,ప్రభాతవార్త**




స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపాల్ డా చి రాజబాబు, డీన్ డా ఎం.మస్తానయ్య, ఫ్రెష్‌మన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా కె డేనియల్ తదితరులు కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారతరత్న సివి రామన్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ ద్వారా భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా గౌరవం లభించిందని తెలిపారు. కళాశాలకు నాక్ ఏ గ్రేడ్‌తోపాటు యూజీసీ 2(ఎఫ్), 12(బి) గుర్తింపు లభించడం వల్ల విద్యార్థులు పరిశోధన రంగంలో మరింతగా ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. డా కె డేనియల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ గుర్తుగా జాతీయ సైన్స్ డేను నిర్వహిస్తారని తెలిపారు. రామన్ ఎఫెక్ట్ ద్వారా పదార్థాల నిర్మాణ లక్షణాలు తెలుసుకోవచ్చని, ఇది శాస్త్ర, వైద్య, పరిశ్రమలు, ఫోరెన్సిక్ సైన్స్ తదితర రంగాల్లో విస్తృతంగా ఉపయోగపడుతోందని వివరించారు. విద్యార్థులు నెట్, గేట్ పరీక్షల ద్వారా ఫెలోషిప్‌లు సాధించి పరిశోధన రంగంలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సాంకేతిక సలహాదారు,మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ సందేశాన్ని గుర్తు చేస్తూ, విక్షిత్ భారత్ లక్ష్య సాధనలో విజ్ఞానానికి, ముఖ్యంగా మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కాపురం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**మార్కాపురం, మార్చి 1,ప్రభాతవార్త**



మార్కాపురం కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00గంటల వరకు జరుగుతుందన్నారు. మార్కాపురం జిల్లాలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజేయాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా ఈ వేదికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మార్కాపురం కలెక్టరేట్లో జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

## ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులు దురాక్రమణే : డి రమాదేవి

### - సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మార్కాపురంలో నిరసన

**మార్కాపురం, మార్చి 1,ప్రభాతవార్త**



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఏకపక్షంగా చేసిన దాడులు దురాక్రమణ పూరితమైనవని, ఇవి అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి తీవ్రంగా ఖండించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ సెంటర్‌లో ఇరాన్‌పై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ స్వతంత్ర దేశమైన ఇరాన్లోని క్రూడ్ ఆయిల్ నిక్షేపాలు, సహజ వనరులను కొల్లగొట్టేందుకే కుంటి సాకులతో దాడులు చేయడం సామ్రాజ్యవాద దుర్మార్గాలకు నిదర్శనమని అన్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలను సృష్టిస్తూ లక్షలాదిమంది ప్రజల ప్రాణనష్టానికి కారణమవుతోందని, అదే సమయంలో తామే శాంతికాముకులమని చెప్పుకోవడం ద్వంద్వ వైఖరని విమర్శించారు. పాలస్తీనా, ఇరాన్‌లపై జరుగుతున్న దురాక్రమణ చర్యలను ప్రపంచ దేశాలన్నీ ఖండించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) మార్కాపురం జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య, ప్రకాశం మాజీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కమిటీ సభ్యులు ఉసా వెంకటేశ్వర్లు, పిసి కేశవరావు, కొమ్మాలపాటి మాల్యాద్రి, గిద్దలూరు ఏరియా కార్యదర్శి ఆవులయ్య, పొదిలి ఏరియా కార్యదర్శి పిల్లి బాల నరసయ్య, దోర్నాల మండల కార్యదర్శి డి తిరుపతిరెడ్డి, పట్టణ కమిటీ నాయకులు పందిటి రూబేను, జవ్వాజి రాజు, దర్శి శారా, వెలిగండ్ల ఏరియా కార్యదర్శి రాయల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ గోడౌన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

**రాచర్ల, మార్చి 1 ప్రభాతవార్త**



మండలంలోని యడవల్లి గ్రామ సమీపంలో గిద్దలూరు పట్టణానికి చెందిన దప్పిలి పద్మావతి భాస్కర్ రెడ్డిలు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతనంగా నిర్మించిన వ్యవసాయ గోడౌన్‌ను ఆదివారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటలను నిల్వ ఉంచుకునేందుకు గోడౌన్‌లు ఉపయోగపడతాయని తద్వారా ఆర్థిక లాభాలు కూడా పెరుగుతాయని అన్నారు.అన్ని హంగులతో గోడౌన్ నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం సొసైటీ బ్యాంక్ చైర్మన్ భవనం పుల్లారెడ్డి, మండల టిడిపి నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కార్యదర్శిగా దగ్గుపాటి సోమయ్య ఏకగ్రీవ ఎన్నిక

**మార్కాపురం, మార్చి 1,ప్రభాతవార్త**



మార్కాపురంలో నూతన జిల్లా ఏర్పాటు లక్ష్యంగా ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో సిపిఎం మార్కాపురం జిల్లా ప్లీనరీ సమావేశాలు జరిగాయి.ఈ సమావేశానికి సీనియర్ నాయకుడు సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహించారు. ప్లీనరీలో మార్కాపురం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా దగ్గుపాటి సోమయ్య ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా సయ్యద్ హనీఫ్, ఉసా వెంకటేశ్వర్లు, పిసి కేశవరావు, కొమ్మాలపాటి మాల్యాద్రి, డీకేఎం రఫీ, గుమ్మా బాల నాగయ్యలను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో వి శ్రీనివాసరావు, డి రమాదేవి పాల్గొనగా, నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.

# మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకే శాపం

### - బీజేపీ రాష్ట్ర నాయకుడు పివి కృష్ణారావు

### - 14 నెలలుగా కౌన్సిల్ సమావేశాలు లేక అభివృద్ధి నిలిచిపోయింది

**మార్కాపురం, మార్చి 1,ప్రభాతవార్త**




మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ ప్రవర్తన కారణంగా పట్టణ ప్రజానికం తీవ్రంగా నష్టపోతుందని పి వి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ప్రజలు కౌన్సిలర్లు, చైర్మన్‌ను ఎన్నుకుంటే అదే మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకే శాపంగా మారిందని విమర్శించారు. గత 14 నెలలుగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరగకపోవడంతో అనేక బిల్లులు నిలిచిపోయాయని, ఫలితంగా మార్కాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. సిద్ధాంతాలు, పద్ధతులు లేని పార్టీలను ప్రజలు ఎన్నుకోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని ఆయన వ్యాఖ్యానించారు. మున్సిపల్ కౌన్సిల్ నిరక్ష్యపు ప్రవర్తన వల్ల అనేక కుటుంబాలు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తమ కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ పాలకులు తమ పద్ధతులు, ప్రవర్తన మార్చుకుని ప్రజల అవసరాలను గుర్తించి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని కోరారు.మార్కాపురం మున్సిపాలిటీకి అవసరమైన అభివృద్ధి పనులను రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, అధిక నిధులు రాబట్టేందుకు మున్సిపల్ పాలకులు ప్రయత్నాలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కోటపాటి శ్రీకాంత్, మర్రిపూడి రామకృష్ణ, డి. శ్రీను, కమల్, మద్దెల ప్రసాద్, నవీన్, బంగారు బాబు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సీవీకే నిలయం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మార్కాపురం, మార్చి 1,ప్రభాతవార్త**




ప్రసిద్ధ శ్రీ కొప్పరపు వెంకట కృష్ణ సొసైటీ (ఎస్‌సీవీకే) నిలయం సభ్యుల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఐ బాల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలోఅధ్యక్షులుగా డాక్టర్ ఐ బాల సుబ్బారావు, సెక్రటరీగా గుంటక సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా శాసనాల వీరబ్రహ్మం, జాయింట్ సెక్రటరీగా కనిగిరి బాల వెంకట రమణ, కోశాధికారిగా యక్కలి రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిరిగి సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ రీడింగ్ రూమ్ సొసైటీ ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంతోపాటు సామాజిక దృక్పథంతో పలు సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సొసైటీ సభ్యులు పూల బొకేలు అందజేసి ఘనంగా అభినందనలు తెలిపారు.

## ఘనంగా అప్పిశెట్టి వివాహదినోత్సవ కార్యక్రమం

**గిద్దలూరు, మార్చి 1 ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణ బిజేపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ వివాహ దినోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని బిజేపి కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా పార్టీ నాయకులు,మీడియా మిత్రుల మధ్యలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా అప్పిశెట్టి ఉదయ్ శంకర్ దంపతులు మరిన్ని పెళ్లి రోజులు జరుపుకోవాలని మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్‌సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, సీనియర్ నాయకులు కె.చంద్రమోహన్, వినోద్‌కుమార్ రెడ్డి,బిజెవైఎం పట్టణ ఉపాధ్యక్షులు బి సంతోష్ కుమార్, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు వీరచక్రం పాల్గొన్నారు.

### నేడు శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, మార్చి 1, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు శనగల కొనుగోలు కేంద్రాన్ని నేడు సోమవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి గిద్దలూరు, కొమరోలు, రాచర్ల మండలాల అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గురుకుల పాఠశాలలో ప్రశాంతంగా ప్రవేశ పరీక్షలు

**రాచర్ల, మార్చి 1, ప్రభాతవార్త**

రాచర్ల ఫారంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాలలో 5వ తరగతి ప్రథమ ఇంటర్ విద్యార్థుల ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయని ప్రిన్సిపల్ మేరీ మంజుల తెలిపారు. 5వ తరగతికి 65 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకొని పరీక్షకు 21 మంది హాజరుకాగా 44 మంది గైర్హాజరయ్యారని, ప్రథమ ఇంటర్ కు 87 మంది దరఖాస్తు చేసుకొని పరీక్షకు 82 మంది హాజరు కాగా 5 మంది గైర్హాజరయ్యారని, నీట్ పరీక్షకు 85 మంది దరఖాస్తు చేసుకొని 80మంది మాత్రమే హాజరయ్యారని ఆమె తెలిపారు. పరీక్షలు జరిగే తీరును మండల ఎంఈఓ షేక్ మొయినుద్దీన్ పరిశీలించారని ఆమె తెలిపారు.

## క్రాకర్స్ గోడౌన్‌ను తనిఖీ చేసిన సిఐ రామకోటయ్య

**రాచర్ల, మార్చి 1, ప్రభాతవార్త**



మండలంలోని యడవల్లి సమీపంలోగల క్రాకర్స్ గోడౌన్‌ను ఆదివారం గిద్దలూరు రూరల్ సిఐ జె రామకోటయ్య ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణసంచా సామాగ్రిని (క్రాకర్స్) లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచిన విక్రయించిన యెడల కేసు నమోదు చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత శనివారం బాణసంచా పేలి ప్రాణనష్టం జరగడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన ఈ తనిఖీ చేపట్టారు. మండలంలో అనుమతి లేకుండా ఎక్కడైనా బాణసంచా నిల్వ ఉంచినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండల ప్రజలు ఈ విషయం గమనించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట రాచర్ల ఏఎస్ఐలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఎడమకల్లు చర్చ్ అభివృద్ధికి బోనేని రూ.10వేలు విరాళం

**కొమరోలు, మార్చి 1, ప్రభాతవార్త**



కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎడమకల్లు గ్రామంలోని ఆర్‌సిఎంచర్చ్ అభివృద్ధి కోసం ఆదివారం రూ.10వేల ను విరాళంగా అందించారు. చర్చ్ అభివృద్ధి కార్యక్రమానికి సహకారం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు మరింత అభివృద్ధి చెందాలని బోనేని ఆకాంక్షించారు. చర్చ్ ప్రతినిధులు బోనేని వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనేని ప్రసాదు, అనిల్, రవి, క్రిస్టోఫర్, బద్దిటి శేఖర్, బద్దిటి రవి, సుధాకర్, మీగడ సుధాకర్, మల్లెపోగు నాగరాజు లతో పాటు స్థానిక నాయకులు, చర్చ్ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రక్షణ కల్పించండి - వైరలవుతున్న వీడియో

**కందుకూరు మార్చి 1,ప్రభాతవార్త**



పలుకూరులో పేకాటశిబిరం నిర్వహిస్తున్న సమాచారం పోలీసులుకు అందచేశానన్న ఆరోపణలతో తనను చంపడానికి పలువురు ప్రయత్నిస్తున్నారని పలుకూరు సర్పంచ్ వీరమల్లు శ్రీను పేర్కొన్నారు. ఇందులో బాగంగా తన చొక్కాచింపి తనపై దాడిచేశారని ఆరోపిస్తున్నరు.తనను చంపుతామని బ్లేడులు పట్టుకొని తిరుగుతున్నారని వివరించారు.తనకు రక్షణ కల్పించాలని పోలీసులకు ఆయన విజ్ఞప్తిచేస్తున్నారు.ఈ మేరకు ఆయన విడుదల చేసిన వీడియో రికార్డు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఈ విషయం గ్రామాల్లో చర్చనీయాంశమైంది.

# ఈ నెల 31వరకు నిరసనలు నిషేధం

### - డీఎస్పీ సుబ్రహ్మణ్యం

**కందుకూరు మార్చి 2,ప్రభాతవార్త**

కందుకూరు సబ్‌డివిజన్ పరిధిలో భారతీయ పోలీస్ చట్టం,1861లోని సెక్షన్ 30 మరియు 30(ఏ) ప్రకారం ఈ నెల 31వరకు బహిరంగ సభలు,ధర్నాలు,ఊరేగింపులు, ర్యాలీలు,బంద్‌లు మరియు ఇతర నిరసన కార్యక్రమాలును నిషేదించినట్లు కందుకూరు డీఎస్పీ సుబ్రహ్మణ్యం ఆదివారం ఉత్తర్వులు విడుదల చేశారు.కావున ముందస్తు అనుమతి లేకుండా కందుకూరు టౌన్,కందుకూరు రూరల్, ఉలవపాడు,గుడ్లూరు,వి.పాలెం, లింగసముద్రం,కొండేపి, మర్రిపూడి మరియు పొన్నలూరు పోలీస్ స్టేషన్ల పరిదిలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టరాదని ఆయన వివరించారు.

## ఈద్గా ఆవరణలోని ఖబరస్థాన్‌కు సీసీ రోడ్డు పనులు పూర్తి

**యర్రగొండపాలెం, మార్చి 1, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణంలోని జామీయ మసీదు వద్ద ఉన్న ఈద్గా ఆవరణలోని ఖబరస్థాన్‌కు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు ఎరిక్షన్‌బాబు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. అడిగిందే తడువు రహదారిని మంజూరు చేసిన ఎరిక్షన్‌బాబుకు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ విభాగపు నాయకులు షేక్ ఇస్మాయిల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రజా దర్బార్‌లో ముస్లింల ప్రధాన సమస్య అయిన ఈ రహదారి విషయాన్ని ఆయన దృష్టికి తీసుకుపోవడమే తడువు సుమారు 10 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ముస్లింల అభివృద్ధి విషయంలో ఎరిక్షన్‌బాబు కట్టుబడి ఉన్నట్లు ఇస్మాయిల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు సయ్యద్ అల్లా మాలిక్, షేక్ గఫార్ ఉన్నారు.

### దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యానికి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

#### - టీడీపీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్

**సింగరాయకొండ,మార్చి 1, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసినందుకు రాష్ట్ర ప్రతిభావంతుల సంఘం కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన 'ఇంద్రధనుస్సు' పథకంలోని ఏడు వరాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ఆర్‌పిడబ్ల్యూడీ చట్టం 2016 ప్రకారం 40 శాతం మరియు అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు అర్హత గల సేవల్లో పూర్తిగా ఉచిత ప్రయాణం కల్పించనున్నారు.దివ్యాంగులతో పాటు ప్రయాణించే తోడుప్రయాణికుడికి 50 శాతం రాయితీ వర్తించనుంది. అలాగే నాన్‌స్టాప్, అంతర్రాష్ట్ర, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్ బస్సుల్లో కూడా పీడబ్ల్యూడీలకు మరియు వారితో వచ్చే వారికి 50 శాతం రాయితీ కొనసాగుతుందని తెలిపారు.ఈ నిర్ణయంతో దివ్యాంగులపై పడే ఆర్థిక భారం తగ్గి, రాష్ట్రవ్యాప్తంగా సులభంగా ప్రయాణించే అవకాశం కలుగుతుందని షేక్ అబ్దుల్ అజీమ్ అభిప్రాయపడ్డారు.

# రామసేతు నిర్మాణం ఒక అద్భుతం

### - భక్తి విజ్ఞానం కలిసిన అద్భుతం రామేశ్వరం





**కనిగిరి, మార్చి 1, ప్రభాతవార్త**

స్థానిక కాకి పిచ్చుక పాఠశాలలో ఆదివారం రామసేతు నిర్మాణం గురించి అందులో దాగి ఉన్న భక్తి భావన గురించి డైరక్టర్ ప్రవీణ్‌కుమార్ చిన్నారులకు తెలియజేశారు. తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామేశ్వరంలో కనిపించే తేలియాడే రాళ్లు భక్తులలో ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. నీటిపై కొంతసేపు తేలే ఈ రాళ్లు రామసేత రాళ్లుగా ప్రజల్లో ప్రాచుర్యం పొందాయి. హిందూ ఇతిహాసమైన రామాయణం ప్రకారం, శ్రీరాముడు లంకకు వెళ్లేందుకు వానరసేనతో కలిసి సముద్రంపై వంతెన నిర్మించాడని విశ్వసిస్తారు. ఈ వంతెనను రామసేత(ఆడమ్స్ బ్రిడ్జ్)అని పిలుస్తారు. భారత్‌లోని రామేశ్వరం నుంచి శ్రీలంక వరకు విస్తరించిన ఇసుక దీవుల సరళిని ఈ పేరుతో గుర్తిస్తారు. ఇక్కడ ప్రదర్శనలో ఉంచిన కొన్ని రాళ్లు నీటిలో ఉంచినప్పుడు కొంత సేపు తేలుతున్నట్లు కనిపిస్తాయి. శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, ఇవి ప్యూమిస్ రాళ్ల తరహాలో ఉండవచ్చని భావిస్తున్నారు. అగ్ని పర్వత విస్ఫోటనాల వల్ల ఏర్పడే ఈ రాళ్లలో గాలి రంధ్రాలు అధికంగా ఉండడంతో వాటి బరువు తక్కువగా ఉంటుంది. అందువల్ల అవి నీటిపై తేలగలుగుతాయి. అయితే ఇవి శాశ్వతంగా తేలవు. కొంత సేపటి తరువాత నీరు లోనికి చేరి మునిగిపోతాయి. భక్తుల దృష్టిలో ఇవి ఆధ్యాత్మిక అద్భుతానికి నిదర్శనమైతే, శాస్త్రీయంగా ఇది సహజ పక్రియగా నిపుణులు వివరిస్తున్నారు. భక్తి, విజ్ఞానం కలిసిన ఈ విశేషం దేశ వ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.రామేశ్వరం తేలియాడే రాళ్లు విశ్వాసం,చరిత్ర,శాస్త్రం కలిసిన అరుదైన ఆకర్షణగా నిలుస్తున్నాయని ఆయన వివరించారు.

## నల్లకుంట పూడిక తీత పనులను పరిశీలించిన ఉఫీ బృందం సభ్యులు


**కొనకనమిట్ల, మార్చి 1, ప్రభాతవార్త**



కొనకనమిట్లలో అసిస్ట్ ఆధ్వర్యంలో ఓఎఫ్ఐ సహకారంతో చేపట్టిన నల్లకుంట పూడికతీత పనులను ఆదివారం అసిస్ట్ ఆఫరేషనల్ డైరక్టర్ డాక్టర్ జే.రంగారావు పర్యవేక్షణలో ఓఎఫ్ఐ(ఉఫీ) బృందం సభ్యులు పరిశీలించారు. కుంట నిర్మాణం వల్ల వర్షపు నీరు చేరి చుట్టు పక్కల పొలాల బోర్లలో నీటి ధార పెరిగే అవకాశం ఉందని, పశువులకు దాహార్తి తీరుతుందని డైరక్టర్ రంగారావు వివరించారు. మహిళా రైతులతో మాట్లాడారు. కుంట ఏర్పాటు వల్ల ప్రయోజనాలు గురించి తెలియజేశారు. తొలుత ఉఫీ బృందం సభ్యులకు విలేజ్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘన స్వాగతం తెలిపారు. ప్రకృతి సేద్యం వల్ల ప్రయోజనాలు, రసాయనిక ఎరువుల వడకం వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉఫీ(ఓఎఫ్ఐ) మెంబర్ ఆఫ్ బోర్డు బెర్నాడ్ హెప్, డెలిఫినెల్లెమెంట్, ఎవెన్ జీన్ లుక గుఎన్నెక్ ఐటీడైరెక్టర్ మారిఇజో అన్నెబియిడెట్, ప్రోగ్రామ్ డైరక్టర్ జిమ్మి చెరియన్, అసిస్ట్ అసోసియేషన్ డైరక్టర్ విష్ణు ప్రియ, డిప్యూటీ డైరక్టర్ టి.రామారావు, అసిస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ స్థాపనకు రూ.50,116 విరాళం

### - కమతం వెంకటేశ్వరరెడ్డి ఔదార్యం




**కనిగిరి, మార్చి 1, ప్రభాతవార్త**

కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ పరిసర ప్రాంతంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు కోసం లింగారెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ కమతం వెంకటేశ్వరరెడ్డి రూ.50,116లను జనని చారిటబుల్ ట్రస్టుకు జమ చేశారు. సమాజ సేవా భావంతో ఆయన అందించిన ఈ విరాళాన్ని విగ్రహ కమిటీ సభ్యులు అభినందించారు. ఆదివారం లింగారెడ్డి సింగిల్ విండో చైర్మన్ కమతం వెంకటేశ్వరరెడ్డిని అంబేద్కర్ కాంస్య విగ్రహ కమిటీ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు ద్వారా యువతకు స్ఫూర్తి లభిస్తుందని వారు పేర్కొన్నారు. విగ్రహ స్థాపన కార్యక్రమాన్ని త్వరలో పూర్తి చేయడానికి సమాజంలోని దాతలు ముందుకు రావాలని కమిటీ సభ్యులు కోరారు.

8_8.qxd 3/2/2026 12:11 AM Page 1



## తరగతి గది నుంచి పీవీసీ పరిశ్రమను పరిశీలించిన విద్యార్థులు




**కనిగిరి, మార్చి 1, ప్రభాతవార్త**
తరగతి గదిలో పాఠ్యాంశాలకే పరిమితమవకుండా, పరిశ్రమల పనితీరును ప్రత్యక్షంగా అవగాహన చేసుకునే దిశగా హనుమంతునిపాడు మండలం మహమ్మదాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం కనిగిరి సమీపంలోని మాచవరం వద్ద ఉన్న మడతల కస్తూరిరెడ్డి పీవీసీ పైపుల తయారీ ఫ్యాక్టరీని సందర్శించారు. ఎక్స్‌పోజర్ విజిట్‌గా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రాయోగిక జ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సాగింది. ఫ్యాక్టరీ సిబ్బంది పీవీసీ ముడి పదార్థాల స్వీకరణ నుంచి తుది ఉత్పత్తి సిద్ధం చేసే వరకు జరిగే ప్రతి దశను వివరణాత్మకంగా వివరించారు. ఎక్స్‌ట్రూజన్ యంత్రాల ద్వారా పైపులు ఎలా తయారవుతాయి, వివిధ పరిమాణాల పైపుల రూపకల్పన, నాణ్యత ప్రమాణాల రిశీలన, భద్రతా చర్యలు వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందించారు. యంత్రాల పనితీరును సమీపంగా గమనించిన విద్యార్థులు అనేక ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బి.కృష్ణారెడ్డి, ఎం.భారతీ విద్యార్థులను మార్గనిర్థేశం చేస్తూ పరిశ్రమల సందర్శనల ప్రాధాన్యతను వివరించారు. పాఠ్యాంశాలను ప్రాయోగిక అనుభవంతో అనుసంధానించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెరుగుతుందని, భవిష్యత్ వృత్తి ఎంపికల్లో స్పష్టత కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ పరిశ్రమ సందర్శన తమకు కొత్త దృక్పథాన్ని అందించిందని, సాంకేతిక రంగంపై ఆసక్తి మరింత పెరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముసిగింది.

## బాణసంచా ప్రమాదంపై దద్దాల తీవ్ర దిగ్భ్రాంతి



**కనిగిరి, మార్చి 1, ప్రభాతవార్త**
కాకినాడ జిల్లా వేటపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు జరిగి, పలువురు మృతి చెందటం పట్ల కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా అమలు అవుతున్నాయా లేదా అన్నదానిపై పరిశీలన చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు.

## సీమ ఎత్తిపోతల పథకం పూర్తికై వైఎస్సార్‌సీపీ చర్చా వేదికలో దద్దాల



**కనిగిరి, మార్చి 1, ప్రభాతవార్త**
రాయలసీమ ప్రాంతానికి జీవనాధారంగా భావిస్తున్న సీమ ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆదివారం కడప రామాంజనేయపురంలోని సభాభవనంలో చర్చా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో దాదాపు పూర్తికి చేరుకున్న సీమ ఎత్తిపోతల పనులు ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిలిచిపోవడం దురదృష్టకరమన్నారు. రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల భవిష్యత్తుకు ఈ పథకం కీలకమని పేర్కొన్నారు. సాగునీటి అవసరాలకే కాకుండాతాగునీటిభద్రతకు కూడాఇది ఎంతోఅవసరమనితెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ పథకాల పట్ల నిర్లక్ష్య వైఖరిఅవలంభిస్తున్నారని ఆయన విమర్శించారు. సీమకు ప్రాణప్రదమైన ఈ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు రాయలసీమ పరిధిలోని పలు జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాంబశివరావు





**పుల్లలచెరువు, మార్చి1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పుల్లలచెరువు పోలీసుస్టేషన్‌లో నూతన ఎస్సైగా ఎస్‌బి సాంబశివరావు ఆదివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అదే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు కూడా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చట్ట సమ్మత పరిపాలనతో పాటు ప్రజలతో స్నేహపూర్వక వైఖరిని అవలంభించడం తన ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. నేరాల నియంత్రణలో ఎలాంటి రాజీ పడబోమని తెలిపారు. అక్రమ మద్యం, జూదం, ఇసుక అక్రమ రవాణా, మత్తు పదార్థాల వినియోగం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు– ప్రజల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా సమాజంలో నమ్మకం పెంచడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని, వారి ఫిర్యాదులకు తక్షణ స్పందన అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళల భద్రత, బాలల రక్షణ అంశాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి వైపు దృష్టి సారించాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని గ్రామస్తులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని ఎస్సై సాంబశివరావు వెల్లడించారు. ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేస్తూ మండల అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## బాణసంచా దుకాణాలు, గోడౌన్లలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**పెద్దదోర్నాల, మార్చి 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో బాణసంచా దుకాణాలు గోడౌన్లలో ఆదివారం పోలీసులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కాకినాడ జిల్లాలో జరిగిన పేలుడు ఘటనల నేపథ్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఎస్సై ఎస్.వెంకటరమణయ్య తన సిబ్బందితో దోర్నాలలో పలుషాపులను తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా భద్రతా ప్రమాణాలపై దృష్టి సారించారు. సందర్భంగా లైసెన్సులు, నిల్వ పరిమితులు, భద్రత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. అనుమతులకు మించి బాన సంచాలు షాపులలో లేదా గోడౌన్లలో ఉండరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఘనంగా చీకటి వెంకట సుబ్బయ్య జన్మదిన వేడుకలు



**హనుమంతునిపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య 66వ జన్మదిన వేడుకలు కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు చీకటి వెంకట సుబ్బయ్యకి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బలసాని కోటయ్య, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కోటపాటి శేషయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, టౌన్ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోన ప్రతాప్, బుల్ల బాలబాబు, శివ కాశయ్య, మోహన్‌రావు, చియాద్రి బ్రహ్మయ్య, ప్రేమ్ కుమార్, రావినూతల కోటయ్య, మాసిపోగు ఎర్రయ్య, చింతలపూడి వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండయ్య, తగరం ఇమ్మానియేలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సంతనూతలపాడులో వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవ వేడుకలు

### - వేడుకల్లో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్






**సంతనూతలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆదివారం నాడు వైభవంగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ద్వితీయ బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీనివాస్ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. గుంటూరుకు చెందిన నల్లూరి జగదీష్ కుమారాచార్యులు, బృందం ఆధ్వర్యంలో శ్రీనివాస్ కళ్యాణాన్ని విశేష భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్, తదితరులు శ్రీనివాస్ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ కమిటీ పర్యవేక్షణలో దాతల సహకారంతో ఫిబ్రవరి 27వ తేదీ నుండి ఈ బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్చి 2వ తేదీ వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. శ్రీనివాస్ కళ్యాణ మహోత్సవానికి ఉభయ దాతలుగా అనువాలశెట్టి చెంచు రత్నం, కమలా కుమారి కుటుంబీకులు వ్యవహరించారు. సుమారు 100 మందికి పైగా దంపతులు శ్రీ కళ్యాణ మహోత్సవం వేడుకల పూజల్లో కూర్చున్నారు. ఉభయ దాతలు ఏ.చెంచు రత్నం కుటుంబీకులు శ్రీనివాస్ కళ్యాణ మహోత్సవం పూజల్లో కూర్చున్నారు. ఆలయ అర్చకులు పరాంకుశం అజయ్ బాబు చార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు పలు కేంద్రాల నుండి శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి విశేషంగా తరలివచ్చారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన వేడుకలు నిర్వహించారు. సతనూతలపాడులోని శ్రీనివాస్ కళ్యాణ మహోత్సవం ఒక పండుగ వాతావరణంలో జరిగింది. ఆదివారం సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమం, గరుడ వాహన సేవ గ్రామోత్సవం ఘనంగా జరిగింది. వేద పండితులు నల్లూరి జగదీష్ కుమారాచార్యులు తదితర బృందం ఆధ్వర్యంలో ప్రతి రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ పర్యవేక్షణలో దాతల సహకారంతో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దుంపా రమణమ్మ, మాజీ ఎంపీపీ దుంపా చెంచిరెడ్డి, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి, త్రిపురాంతకం దేవస్థానం చైర్మన్ శిఘాకొల్లి ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ శిఘాకొల్లి వెంకట సుబ్బారావు, గ్రామాల అభివృద్ధి నాయకులు అబ్బూరి శ్రీనివాసరావు, చిట్టిచిట్టెంశెట్టి శ్రీనివాసరావు, షేక్ నాయబ్ రసూల్, కే.నాగాంజనేయులు, టి.మోహన్‌రావు, కే.ఆంజనేయులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలను ఆలయ అభివృద్ధి ప్రతినిధులు ఏ.చెంచురత్నం, ఎస్‌వి సుబ్బారావు, శిఘాకొల్లి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న, ఏ.ధనశేఖర్, గ్రందె శరత్‌బాబు, పాదర్తిసుబ్రహ్మణ్యం, పబ్బిశెట్టిఆంజనేయులు, ఎస్.ఉమామహేశ్వరరవు, మట్టా మురళీకృష్ణ, జి.శివ, జి.ఉదయ్, కే.లక్ష్మణ్, జి.బదిరి నాఆయణ, కే.భార్గవ్, ఎన్‌వి సుబ్బారావు, వేమూరి వెంకట శేషారావు, వేమా సుబ్బారావు, ఎస్.శివ, శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు.

## హాస్పిటల్‌కు వీల్ చైర్స్, స్ట్రెచర్స్ బహుకరణ



**చీరాల, మార్చి 1, ప్రభాతవార్త**
సాయంకాలం చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ నందు 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్‌వీ రాంప్రసాద్ చేతుల మీదుగా రూ.38వేలు విలువ గల 2 వీల్ చైర్స్, 2 స్ట్రెచర్స్ హాస్పిటల్ డాక్టర్ లక్ష్మీ నారాయణకి అందజేశారు. అసిస్టెంట్ గవర్నర్ నాగబైరు శ్రీనివాసరావు, కొల్లా సింగారావు, ప్రెసిడెంట్ జాలాది కృష్ణమూర్తి, సెక్రటరీ టి.లక్ష్మీ ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, డాక్టర్ బాబురావు, డాక్టర్ నాగేశ్వరరావు, బి.హేమంత్‌కుమార్, రాఘవరావు, సుభాషిణి, ప్రసాద్, శ్రీనివాసరావు, రమేష్, స్వామి, రామారావు, సుభాషిణి, వెంకటేశ్వర్లు, పుల్లయ్య నాయుడు, ఆంజనేయులు, హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి



**లింగసముద్రం, మార్చి 1, ప్రభాతవార్త**
మండలంలోని పెద్ద పవని ఎస్టీ కాలనీ శివారు ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి 1.20 నిమిషాలకు ఎస్సై జి.రాంబాబు తన సిబ్బందితో దాడులు నిర్వహించి, ముగ్గురు వ్యక్తులను రూ.13,210 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు జి.రాంబాబు తెలిపారు.

## రేపు వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో లక్ష్మీ జయంతి వేడుకలు



**సింగరాయకొండ, మార్చి 1, ప్రభాతవార్త**
మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో 3వ తేదీ మంగళవారం లక్ష్మీజయంతి (లక్ష్మీ అమ్మవారి తిరునక్షత్రం) సందర్భంగా వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన ధర్మకర్తలి మండలి చైర్మన్ సన్నీ బోయిన శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు రాజ్యలక్ష్మీ అమ్మవారికి పంచామృత స్నపన నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 8 గంటల నుండి రాజ్యలక్ష్మీ అమ్మవారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి దైవ కృపకు పాత్రులు కావాలని దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు మరియు కార్యనిర్వహణాధికారి కోరారు.

## సింగరకొండలో డిఎస్‌పి ప్రత్యేక పూజలు



**అద్దంకి ,మార్చి 1,ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో డిఎస్‌పి లక్ష్మీనారాయణ, దంపతు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆశీర్వాదించి, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎసి తిమ్మానాయుడు, చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, పాలకమండలి సభ్యులు ఎ.కోటేశ్వరమ్మ, బి.చంద్రశేఖర్, నూతి ప్రసాద్, మద్దా సునీత, వెంకటనారాయణమ్మ, వెంకటరత్నం, గొర్రెపాటి పద్మజ, నాగమ్మ, సురేష్‌బాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మజ్జిగ, బిస్కెట్ల పంపిణీ



**అద్దంకి ,మార్చి 1,ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల లో 4వ తరగతి నుండి 5 వ తరగతి లోకి ఎంట్రన్స్ పరీక్ష, టెన్త్ నుండి ఇంటర్ కు అడ్మిషన్స్ కొరకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు హాజరైన 500 మంది విద్యార్థినీ విద్యార్థులకు రోటరీ క్లబ్ సింగరకొండ ఆధ్వర్యంలో మహాలక్ష్మిరెడ్డి, గోపాల్‌రెడ్డి, పంచాగ్నుల ఉదయ భాస్కర్, పువ్వాడ రామకోటేశ్వరరావు సౌజన్యంతో, మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు, అళహరి హరి ప్రసాద్, పువ్వాడ రామ్ కోటేశ్వరరావు, మహాలక్ష్మి రెడ్డి, చప్పిడి వీరయ్య పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మంత్రి శుభాకాంక్షలు



**అద్దంకి ,మార్చి 1,ప్రభాతవార్త**
అద్దంకిలోని కామేపల్లి కళ్యాణ మండలంలో గట్టుపల్లి రామారావు, ధనలక్ష్మి, కుమారుని వివాహం సందర్భంగా నూతన వధూవరులు భువనసాయి, స్వర్ణాంజలిలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్రశేఖర్‌కు అశోక్‌కుమార్ నివాళి



**అద్దంకి, మార్చి 1, ప్రభాతవార్త**
విజయవాడ నగరంలోని గొల్లపూడి నందు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, శాసన మండలి సభ్యులు తలశిలరఘురాం తండ్రి తలశిల చంద్రశేఖర్‌రావు దశ దిన కార్యక్రమం ఆదివారం జరిగింది. అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడిఅశోక్ కుమార్ చంద్రశేఖర్‌కు నివాళులర్పించిన వారిలో వున్నారు.

## యర్రగొండపాలెం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దేవకుమార్



**యర్రగొండపాలెం, మార్చి 1, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండల నూతన ఎస్సైగా ఆదివారం ఎం.దేవకుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకు ముందు ఒంగోలు డీసీఆర్బీలో విధులు నిర్వహించారు. యర్రగొండపాలెం ఎస్సైగా ఉన్న పి.చౌడయ్య ఒంగోలు వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై దేవకుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికి అందుబాటులో ఉంటూ పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. బాధిత ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, మండలంలోని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఇంటిలిజెంట్ సిఐ వేలమూరి శ్రీరామ్‌కు ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ పురస్కారం




**పెద్దదోర్నాల ,మార్చి 1, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచే సంఘటన చోటు చేసుకుంది. ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న వేలమూరి శ్రీరామ్ ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ పురస్కారానికి ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పలు కీలక కేసులను సమర్థవంతంగా ఛేదించడం, నిఘా విభాగంలో విశిష్ట సేవలు అందించడం ఆయనకు ఈ గౌరవాన్ని తీసుకొచ్చింది. వేలమూరు శ్రీరామ్ గతంలో దోర్నాల ఎస్సైగా తన ప్రస్థానాన్ని ఆరంభించి అసాంఘిక కార్యకలాపాలను అణిచివేయటంలో తనదైన శైలిలో చురుకైన పాత్ర పోషించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన శ్రీరామ్ తాను పనిచేసిన సర్కిల్ పరిధిలోని ప్రతిష్టాత్మమైన కేసులను ఛేదించి పోలీస్ అంటే వీడే రా అని నిరూపించారు. ఆ తదుపరి విజిలెన్స్, ఇంటెలిజెన్స్, పని చేసి చేస్తూ నేర నియంత్రణలో ప్రత్యేక గుర్తింపు పొందారు. క్లిష్ట పరిస్థితులలో నేరగాళ్ల కదిలికలను ముందుగానే పసిగట్టి చర్యలు తీసుకోవడం ద్వారా పై అధికారుల ప్రశంసలందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులు ఆయనను అభినందిస్తూ యువ పోలీసు అధికారులకు శ్రీరామ్ ఆదర్శమని పేర్కొన్నారు. సహచరులు, స్నేహితులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కేంద్ర స్థాయిలో లభించిన ఈ పురస్కారం ప్రకాశం జిల్లా పోలీస్ విభాగ ప్రతిష్టను మరింత పెంచిందని అధికారులు అభిప్రాయపడుతున్నారు

# తిరునాళ్ళ రెండవ రోజున విశేష పూజలు

### - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు - నేడు తిరునాళ్ళ ప్రధాన ఉత్సవం




**అద్దంకి మార్చి 1, ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయస్వామిల 71వ వార్షిక తిరునాళ్ళ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజున ఆదివారం సుప్రభాతసేవ, బిందెతీర్థం, స్వామి వారికి విశేష అభిషేకంతో ప్రత్యేక పూజలు జరిగాయి. మొదటి రోజు రాత్రి స్వామి వారి గరుడసేవ విశేషంగా జరిగింది. భజనా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం ప్రదర్శనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉష్ట్రవాహన సేవ కార్యక్రమాలు స్వామి వారికి నిర్వహించారు. ఆలయ అధికారులు, పాలక మండలి, భక్తులు, అధిక సంఖ్యలో ఆయా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రధానంగా 3వ రోజున రథోత్సవంతో ప్రధాన తిరునాళ్ళ ఉత్సవం ప్రారంభం అవుతుంది. ఉదయం 4.30 గంటలనుండే సుప్రభాతసేవ, బిందెతీర్థం, ప్రాతఃకాల అర్చన, దేవస్థాన వేదపండితులు, అర్చకులు, వేద విద్యార్థులచే మన్యు సూక్త పారాయణ, హోమం నిర్వహించబడును, ఉదయం నుండే భక్తుల దర్శనం కోసం ఆలయ అధికారులు, పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆర్‌టిసి, పోలీస్, రెవిన్యూ, హెల్త్, ఫైర్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, శానిటేషన్, తదితర విషయాలలో ఏర్పాట్లు అన్నింటినీ పూర్తి చేసి ఆయా శాఖల అధికారులు, ప్రధానతిరునాళ్ళ ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు, కృషిచేస్తున్నారు. ఆదివారం రాత్రికే అన్ని శాఖల అధికారులు తిరునాళ్ళకు చేరుకొని వున్నారు. రాత్రికి సుమారు 7 నుండి 8 వరకు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసేందకు ఆదివారం రాత్రికే తిరునాళ్ళలో ఆయా ఏర్పాట్లలో నిమగ్నమై వున్నారు. టిడిపి, వైసిపి, జనసేన పార్టీల సానుభూతి పరులు, ప్రభలను ఏర్పాటు చేసేందుకు నిమగ్నమై వున్నారు. లక్ష్మీనరసింహాస్వామి, ప్రసన్నాంజనేయస్వామి, దేవస్థాన చరిత్రను తెలియజేస్తూ ఆహ్వాన పత్రికలను ఆలయ అధికారులు, పాలకమండళ్ళు పెద్ద ఎత్తున భక్తులకు అందజేశారు. ఆదివారం రాత్రికే సింగరకొండ పైన, దిగువ వున్న ఆలయాలను విద్యుత్ దీపాలతో ఆలంకరించారు. ఇక తిరునాళ్ళ పరిధిలో వున్న వివిధ సామాజిక వర్గాల అన్నదాన సత్రాలలో అన్నదానాన్ని నిర్వహించేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా ఆలయానికి రాత్రి ముఖమండపం ఏర్పాటు చేసిన తరువాత స్వామివారిని దర్శించికునేందుకు ఈ తిరునాళ్ళ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో రానున్నట్లుసమాచారం. ఈ నేపద్యంలో స్వామివారిని ప్రధాన గర్భాలయం లో దర్శనం చేసుకునే భక్తులకు ఉచితంగా తిరుపతి తరహాలో లడ్డును తయారు చేసి, ఉచితంగా ఒక లడ్డు అందజేసేందుకు ఏర్పాట్లు చేశారు. కౌంటర్లులోఒక్కొక లడ్డు15 రూపాయల చొప్పున భక్తులకు అందజేసేందుకు కూడ ప్రత్యేక ఏర్పాట్లను తిరునాళ్ళ సందర్భంగా ఏర్పాటు చేశారు.






02-03pg10 12 ONG_02-03pg10.qxd 02/Mar/26 12:21 AM Page 1



# దుమ్మురేపిన భారత్

## * సంజూ ధాటికి విండీస్ చిత్తు
## * సెమీస్‌లో ఇంగ్లాండ్‌తో పోరు



### బుమ్రా ఒకే ఓవర్లో 2 వికెట్లు

మొదట బ్యాటింగ్ చేసిన వెసిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 రన్స్ చేసింది. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు షాయ్ హోప్(32), రోస్టన్ ఛేజ్(40) ధాటిగా ఆరంభించారు. అర్షదీప్ తొలి ఓవర్లో పొదుపుగా పరుగులు ఇచ్చినా, హార్దిక్ ఓవర్లో ఓ సిక్స్, ఓ ఫోర్ బాదారు. పవర్ ప్లే 6 ఓవర్లలో 45 పరుగులు రాబట్టారు. 68 పరుగులు తొలి వికెట్ భాగస్వామ్యానికి వరుణ్ చక్రవర్తి తెరదించాడు. రోస్టన్ ఛేజ్, క్రీజ్‌లోకి వచ్చిన హెట్మైర్ చెలరేగి ఆడే ప్రయత్నం చేశారు. దీంతో వెస్టిండీస్ తొలి పది ఓవర్లలో 82 పరుగులకు చేర్చారు.

**బూమ్ బూమ్ బుమ్రా**

యార్కర్ల కింగ్ బుమ్రా ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి విండీస్ జోరుకు బ్రేక్ లేశాడు. మొదట హెట్మైర్(12 బంతుల్లో 27)ను బోల్తా కొట్టించాడు. సంజూ క్యాచ్‌తో పెవిలియన్‌కు చేర్చాడు. ఆవెంటనే రోస్టన్ ఛేజ్‌ను కూడా అవుట్ చేశాడు. ఒకే ఓవర్లో 2 వికెట్లు కోల్పోవడంతో విండీస్ స్కోరు వేగం తగ్గింది.

**పావెల్, హోల్డర్ దూకుడు**

స్లాగ్ ఓవర్లలో రోవ్‌మాన్ పావెల్(34 నాటౌట్), జాసన్ హోల్డర్(37 నాటౌట్) ధాటిగా బ్యాటింగ్ చేశారు. భారత బౌలర్ల పై సిక్స్‌లు, ఫోర్లతో విరుచుకుపడుతూ స్కోరు వేగాన్ని పెంచారు. వీరిద్దరూ 35 బంతుల్లోనే 76 పరుగులు జోడించడంతో విండీస్ 195కు చేరుకుంది. భారత బౌలర్లలో బూమ్రా2 వికెట్లు సాధించగా.. పాండ్యా,వరుణ్‌లకు తలో వికెట్ దక్కింది.

**పావెల్ అరుదైన ఘనత**

ఈ మ్యాచ్‌లో రెండు సిక్సర్లు కొట్టడం ద్వారా రోవ్‌మాన్ పావెల్ అరుదైన ఘనత సాధించాడు. 150 సిక్సర్ల మార్కును చేరుకుని విండీస్ తరుఫున టీ20ల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా నిలిచాడు. నికోలస్ పూరన్ 149 సిక్సర్లు, వెవిన్ లూయిస్ 136 సిక్సర్లతో తరువాతి స్థానంలో ఉన్నారు.

*సెమీస్ చేరకుండానే పాక్ ఇంటికెళ్లింది. మరి మనం. సెమీస్ చేరుతుందా? గెలిచి నిలుస్తారా? కోల్‌కతా మ్యాచ్‌కు ముందు ఏ మూలనో భారత్ ఫ్యాన్స్‌లో కాస్తంత సంశయం. కానీ మరోసారి సూర్యసేన గెలిచి నిలిచింది. ఈడెన్‌లో సూపర్ గేమ్‌తో అదరగొట్టింది.జింబాబ్వేపై చూపిన జోరును కంటిన్యూ చేసింది.సంజూ శామ్సన్ మొదలు పెడితే.. సూర్య కుమార్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య తలో చేయి వేశారు. వీరి దెబ్బకు విండీస్ కుదేలైంది. కోల్‌కథ సుఖాంతమైంది. టీమిండియా సెమీస్ చేసింది. మార్చి 5న వాంఖడేలో ఇంగ్లాండ్‌తో సెమీఫైనల్ పోరుకు సిద్ధమైంది.*

**కోల్‌కతా:** టీ20 ప్రపంచకప్‌లో డిపెండింగ్ ఛాంపియన్ టీమిండియా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. సూపర్8 దశలో చావోరేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో వెస్టిండీస్ ను ఓడించి ముందడుగు వేసింది. 196 పరుగుల లక్ష్యాన్ని మరో నాలుగు బంతులుండానే 5 వికెట్లు కోల్పోయి అందుకుంది. సంజూ శాంమ్సన్ కడదాకా క్రీజలో నిలిచి సూపర్ విక్టరీ అందించాడు.

భారత్ ఇన్నింగ్స్‌ను మరోసారి అభిషేక్ శర్మ, సంజూ శాంమ్సన్ ఆరంభించాడు. జింబాబ్వేపై హాఫ్ సెంచరీతో జోరు మీదికొచ్చిన అభిషేక్ ఈసారి స్ట్రయిక్ తీసుకున్నాడు. రెండో బంతికే బౌండరీతో ఖాతా తెరిచాడు. అయితే అభిషేక్ ఇన్నింగ్స్ ఎంతో సేపు నిలవ లేదు. భారీ షాట్‌కు యత్నించి అవుటయ్యాడు. క్రీజ్‌లోకి వచ్చిన ఇషాన్ కూడా రెండు బౌండరీలు బాదినా వెంటనే అవుటయ్యాడు. దీంతో టీమిండియా 41రన్స్‌కే 2వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది.

**సంజూ సూపర్ ఇనింగ్స్**

స్పినర్ హోసెన్ రెండో ఓవర్లో తొలి బంతిని బౌండరీ బాదిన సంజూ.. అదే ఓవర్లో మరో రెండు సిక్స్‌లు బాది తన ఉద్దేశ్యమేమిటో చాటిచెప్పాడు. ఇక అక్కడి నుంచి వెనక్కి తగ్గలేదు. విండీస్ బౌలర్లపై విరుచుకుపడుతూ పరుగుల వరద పారించాడు. ఆరో ఓవర్లో 50 పరుగుల మార్కు దాటించిన సంజూ ధాటికి... భారత్ స్కోరు 11వ ఓవర్‌కు వంద పరుగులు, 16వ ఓవర్‌కు 150 పరుగులకు చేరుకుంది. ఈ క్రమంలో 26బంతుల్లోనే ఆరు బౌండరీలు, మూడు సిక్స్‌లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. సూర్యకుమార్(18)తో కలిసి మూడో వికెట్‌కు 58 రన్స్, తిలక్ వర్మ(27)తో కలిసి నాలుగో వికెట్‌కు 42 రన్స్, హార్దిక్(17)తో కలిసి ఐదో వికెట్‌కు 38 రన్స్ విలువైన భాగస్వామ్యాలు నిర్మించాడు. 20వ ఓవర్ మొదటి బంతికి స్క్వేర్ మీదుగా సిక్స్, రెండో బంతికి మిడాన్ మీదుగా బౌండరీతో భారత్‌కు గెలుపందించాడు.మొత్తంగా సంజూ 50బంతుల్లో 12ఫోర్లు, 4సిక్స్‌లతో 97 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు.




**తిలక్ వర్మ మెరుపులు**

హైదరాబాదీ తిలక్ వర్మ మిడిల్ ఆర్డర్‌లో దుమ్మురేపుతున్నాడు. జింబాబ్వేపై కీలక పరుగులు చేసిన తిలక్.. ఈడెన్‌లోనూ రిపీట్ చేశాడు. 13వ ఓవర్లో జేసన్ హల్డర్ బౌలింగ్ లో నాలుగు బౌండరీలు బాదాడు. అంతకు ముందు ఓ భారీ సిక్స్‌తో అలరించాడు. 15 బంతుల్లోనే మెరుపు వేగంతో 27 రన్స్ చేసి భారత్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు.హార్దిక్ కూడా బాధ్యతాయుతంగా ఆడి రెండు బౌండరీలతో 17 రన్స్ చేశాడు.




# సఫారీ సూపర్ షో

## తొలి సెమీఫైనల్లో న్యూజిలాండ్‌తో ఢీ

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా అజేయంగా కొనసాగుతోంది. సూపర్8లోనూ హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. న్యూఢిల్లీ వేదికగా జింబాబ్వేతో జరిగిన సూపర్8 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గ్రూప్ 1 నుంచి అగ్రస్థానంతో సెమీస్‌లో అడుగు పెట్టింది. గ్రూప్ స్టేజ్‌లో ఆస్ట్రేలియా, శ్రీలంకపై సంచలన విజయాలతో టాపర్‌గా నిలిచిన జింబాబ్వే అదే జోరును సూపర్8లో కొనసాగించలేక చతికిలపడింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓటములే ఎదురయ్యాయి. 28 పరుగులకే ఓపెనర్లు మరుమణి, బెన్నెట్ వికెట్లు కోల్పోయిన దశలో క్రీజ్‌లోకి వచ్చిన సికిందర్ రజా కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. సఫారీ బౌలర్లపై విరుచుకుపడుతూ పరుగుల వరద పారించాడు. 5 ఫోర్లు, మూడు సిక్స్‌లతో కేవలం 29 బంతుల్లోనే వేగంగా అర్ధసెంచరీ పూర్తి చేశాడు.జింబాబ్వే స్కోరును వంద దాటించాడు. చివరకు 73 రన్స్ చేసిన రజాను మఫాకా అవుట్ చేశాడు. రజా ఇన్నింగ్స్‌లో8 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉన్నాయి. స్లాగ్ ఓవర్లలో క్లివ్ మదాండే(26) వేగంగా ఆడడంతో జింబాబ్వే స్కోరు 150 రన్స్ దాటింది. సఫారీ బౌలర్లలో మఫాకా, బాష్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. పడగొట్టారు.

అనంతరం దక్షిణాఫ్రికా 17.5 ఓవర్లలో 5 వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్లు మార్క్రమ్(4), క్వింటన్ డికాక్(0) తొందరగానే పెవిలియన్ చేరినా... మిగతా బ్యాట్స్‌మెన్ రాణించడంతో సౌతాఫ్రికా విజయం సులువైంది. బ్రెవిన్(42) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రికల్టన్(31), డేవిడ్ మిల్లర్(22), ట్రిస్టన్ స్టబ్స్(21), జార్జ్ లిండే(30) దాటిగా ఆడడంతో సౌతాఫ్రికా మరో 13 బంతులుండగానే గెలుపొందింది. బ్యాటింగ్‌లో రాణించిన సికిందర్ రజా బౌలింగ్‌లోనూ వణికించి మూడు వికెట్లు పడగొట్టాడు. ఆల్‌రౌండ్ షోతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.గ్రూప్-1 టాపర్‌గా సెమీస్‌లో పవేశించిన సఫారీలు...మార్చి4న న్యూజిలాండ్‌తో తలపడనుంది. కోల్‌కతా వేదికగా తొలి సెమీఫైనల్ జరగనుంది.

# దుబాయ్‌లో చిక్కుకున్న పీవీ సింధూ



**దుబాయ్:** భారత అగ్రశ్రేణి షట్లర్, రెండు సార్లు ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధూ దుబాయ్‌లో చిక్కుకుంది. గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ దాడులు కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోవడంతో ఆమె ప్రయాణానికి అంతరాయం కలిగింది. సింధూ బర్మింగ్ హామ్‌లో జరగనున్న ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్స్ కోసం దుబాయ్ మీదుగా లండన్‌కు బయల్దేరింది.దుబాయ్ ట్రాన్సిట్‌లో ఉన్న సమయంలో గల్ఫ్ ఎయిర్‌స్పేస్‌లో మిసైల్ దాడుల కారణంగా అన్ని విమాన సర్వీసులు నిలిపి వేశారు.దీంతో సింధూ విమానాశ్రయంలోనే ఉండాల్సి వచ్చింది. అక్కడి పరిస్థితులపై సింధు ఓ పోస్ట్ పెట్టింది. విమానాశ్రయ సిబ్బంది తమను సురక్షి త ప్రాంతానికి తరలించారని పేర్కొంది. కాగా బర్మింగ్హామ్‌లో రేపటినుంచి మార్చి 8వరకు ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ జరగనుంది.మహిళల సింగిల్స్‌లో పీవీ సింధూతో పాటు ఉన్నతి హూడా, మాల్వికబరిలోకి దిగుతున్నారు. పీవీ సింధూ తొలి రౌండ్‌లో థాయిలాండ్ క్రీడాకారిణి కటతాంగ్‌తో

# వన్డేల్లో అమ్మాయిలు వైట్‌వాష్

**హోబర్ట్:** ఆస్ట్రేలియా గడ్డపై టీ20 సిరీస్ నెగ్గిన భారత్ విమెన్స్ టీమ్...వన్డేల్లో మాత్రం బోల్తా కొట్టింది. మూడు వన్డేల సిరీస్‌లో వైట్ వాష్ అయింది. మూడో, ఆఖరి వన్డేలోనూ ఆస్ట్రేలియా 185 పరుగులతో గెలుపొందింది.


తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 409 పరుగుల భారీ స్కోరు చేసింది. హీలే, బెత్ మూనీ శతకాల మోత మోగించారు. అలీసా హీలే (98 బంతుల్లో 27 ఫోర్లు, 2సిక్స్‌లతో 158),జార్జియా వోల్ (62) రెండో వికెట్‌కు 104 రన్స్ భాగస్వామ్యం నిర్మించారు. వోల్ అవుట్ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన బెత్ మూనీ కూడా ధాటిగా ఆడి 84 బంతుల్లో 10 ఫోర్లు,ఒక సిక్స్‌తో 158 రన్స్ చేశారు.మూడో వికెట్‌కు 145రన్స్ జోడించారు.దీంతో ఆసీస్ స్కోరు 400 పరుగులు దాటింది. భారత బౌలర్లలో శ్రీ చరణి రెండు వికెట్లు తీశారు.

అనంతరం లక్ష్య ఛేదనలో తడబడ్డ భారత్ విమెన్స్ 45.1 ఓవర్లలో 224 పరుగులకే ఆలౌటైంది. భారత ఇన్నింగ్స్‌లో స్నేహ్ రాణా (44) టాప్ స్కోరర్‌గా నిలిచింది.. జెమీమా రోడ్రిగ్స్ (42) ఫర్వాలేదనిపించగా.. మిగతావారు బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో అలానా కింగ్ 4, జార్జియా 2 వికెట్లు తీశారు.ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా హీలే నిలిచింది. ఇరు జట్ల మధ్య ఏకైక టెస్టు మ్యాచ్ పెర్త్ వేదికగా మార్చి 6న ప్రారంభమవుతుంది.


అలీసా హీలే(158)

# ఇరాన్ వార్ ఎఫెక్ట్! భారీగా పెరుగుతున్న వెండి, బంగారం ధరలు

**ముంబయి, మార్చి 1:** బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా పెరుగుతున్నాయి. అమెరికా ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు పసిడి ధరలను అమాంతం పెంచేశాయి. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ క్షిపణులతో విరుచుకపడడం, ఊహించని విధంగా ఇరాన్ ప్రతిదాడులు చేయడం ఇప్పుడు ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. తులం బంగారం రేటు ఏకంగా రూ.7 వేల పైన పెరిగింది. కిలో వెండి రేటు ఒక్కరోజే రూ.25000 మేర పెరిగింది. ఈ క్రమంలో దేశీయ మార్కెట్లో బంగారం, వెండి రేట్లు మార్చి 1వ తేదీన భారీస్థాయిలోపెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు ఒక్కరోజే 100 డాలర్ల పైన పెరిగింది. ఔన్స్ పసిడి రేటు 5278 డాలర్ల పైకి ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు ఒక్కరోజే 7.59 శాతం పెరిగింది. ఔన్స్ వెండి రేటు 93.72 డాలర్ల పైకి చేరుకుంది. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు దేశీయ మార్కెట్ పై ప్రభావం చూపించాయి. హైదరాబాద్ మా ర్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఈరోజు 24 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు ఏకంగా రూ.7140 మేర పెరిగింది. తులం బంగారం ధర రూ. 1,68,710 వద్దకు చేరుంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములపై రూ. 6,550 మేర పెరి తులం రేటు రూ.1,54,650 వద్దకు చేరుకుంది. బంగారంతో పాటు వెండి రేటు సైతం భారీగా పెరిగింది. గత రెండు రోజులు స్థిరంగా కొనసాగుతూ వచ్చిన వెండిపై ఇరాన్ అమెరికా దాడులు ప్రభావం చూపించాయి. దీంతో ఒక్కరోజే కిలో వెండి రేటు రూ.25000 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ. 3,20,000 వద్దకు చేరుకుంది.



# గెయిల్ సిఎండిగా దీపక్ గుప్తా!

**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇంధనరంగంలో చీఫ్ఎగ్జిక్యూటివ్‌గా విశేష అనుభవం ఉన్న దీపక్ గుప్తా గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ గెయిల్ ఛైర్మన్‌మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీ ఇంజినీరింగ కళాశాలలో మెకానికల్ ఇంజినీర్ అయిన గుప్తా సహజవాయు రంగంలో విశేషానుభవం కలిగి ఉన్నారు. ట్రాన్స్‌మిషన్, మార్కెటింగ్, మౌలిక వనరుల అభివృద్ధి విభాగాల్లో విశేషానుభవం కలిగి ఉన్నారు. గెయిల్‌లోకూడా కీలక విభాగాలను ర్యవేక్షించారు. ఆపరేషన్స్, బిజినెస్ డెవలప్‌మెంట్, కార్పొరేట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాలుచూసారు. బోర్డుస్థాయి నాయకత్వ లక్షణాలున్నాయి. సాంకేతికంగా కూడా ఆయనకు విశేషానుభవం ఉంది. ప్రాజెక్టు, నిర్మాణ యాజమాన్యం, అంతర్జాతీయ కొనుగోళ్లు, కాంట్రాక్టులు, టెక్నాలజీ ఎంపిక, బిజినెస్ డెవలప్‌మెంట్, ఆపరేషన్స్ నిర్వహణ వంటి వాటిలో ఆయనకు అపారమైన అనుభవం ఉందని గెయిల్‌ప్రకటించింది. ఇప్పటివరకూ పనిచేసిన సందీప్‌కుమార్ గుప్తా స్థానంలో ఆయన బాద్యతలు స్వీకరించారు.



# మార్కెట్లకు వచ్చే వారం మూడు ఐపిఒలు

**ముంబయి, మార్చి 1:** వచ్చేవారం మార్కెట్లకు మూడు ఐపిఒలు వస్తున్నాయి. మెయిన్‌బోర్డు ఇష్యూల్లో ఒకటి మిగిలినవి ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌పై ఉన్నాయి. కొనుగోళ్ల స్థాయి, గ్రేమార్కెట్‌ప్రీమియమ్‌లతోపాటు లిస్టింగ్ తీరు వంటి వాటిపైనే ఇన్వెస్టర్లు ఎక్కువ ఫోకస్ ఉంటుందని రేటింగ్ సంస్థల అంచనా. మెయిన్‌బోర్డు ఐపిఒల్లో సెడెమాక్ మెచాట్రానిక్స్ ఇష్యూ మార్చి 4న ప్రారంభం అయి ఆరోతేదీ ముగుస్తుంది. ఆఫర్‌ఫర్‌సేల్‌కింద 80 లక్షల షేర్లు విక్రయిస్తుంది. మొత్తం 1087.45 కోట్లు ఆర్జించే లక్ష్యంతో ఉంది. ప్రస్తుతం ఉన్న వాటాదారులు తమ షేర్లను ప్రత్యక్షంగా పబ్లిక్‌కు విక్రయించే వెసులుబాటు ఉంటుంది. ఈ ఐపిఒ మొత్తం కేవలం షేర్‌హోల్డర్లకే వెళుతుంది.కంపెనీకి ఉండదు. తొమ్మిదో తేదీ షేర్ల కేటాయింపు ఉంటుంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో లిస్టింగ్ ఈనెల 11వ తేదీ ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ఇక ఎస్ఎంఇ విభాగంలో రెండు కొత్త ఐపిఒలు వస్తున్నాయి. ఎల్ఫిన్ ఆగ్రో ఇండియా ఐదోతేదీ ప్రారంభం అయి తొమ్మిదో తేదీ ముగుస్తుంది. ఇష్యూనుంచి రూ.25.03 కోట్లు ఆర్జించే లక్ష్యంతో ఉంది. మొత్తం 53 లక్షల వాటాలను ఐపిఒకు తెచ్చింది. శ్రీనిబాస్ ప్రధాన్ కన్‌స్ట్రక్షన్స్ ఐపిఒకు వస్తోంది.ఆరోతేదీ నుంచి పదోతేదీవరకూ ఓపెన్‌చేసి ఉంటుంది. బుక్ బిల్ట్ ఇష్యూ రూ.20.32కోట్లు ఆర్జించే లక్ష్యంతో ఉంది. మొత్తంగా 17 లక్షల షేర్లు కేటాయించింది. అంటే వీటి విలువ రూ.16.79 లక్షలకోట్లుగా ఉంది. ఆఫర్‌ఫర్‌సేల్‌లో నాలుగు లక్షల షేర్లు రూ.3.53 కోట్ల విలువైనవి విక్రయిస్తోంది.



# ఫిబ్రవరి నెల జిఎస్టి వసూళ్లు రూ.1.83 లక్షలకోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 1:** వస్తుసేవల పన్ను జీఎస్టీ రాబడులు ఫిబ్రవరి నెలలో రూ.1.83 లక్షలకోట్లకు చేరాయి. గత ఏడాది ఫిబ్రవరిలో రూ.1.69 లక్షలకోట్లు మాత్రమే వసూలయిన ఈ వృద్ధి 8.1శాతం పెరిగిందని కేంద్రం ప్రకటించింది. జనవరిలో జిఎస్టీ వసూళ్లు రూ.1.71 లక్షలకోట్లుగా ఉన్నాయి. వార్షికపద్దతిలోచూస్తే జీఎస్టీ స్థూల వసూళ్లు రూ.20,27,033 కోట్లుగా ఉంది. 8.3శాతం వృద్ధిని నమోదుచేసాయి. ఫిబ్రవరిలో స్థూల జిఎస్టీ వసూళ్లు రీఫండ్‌లు కూడా 7.9శాతం పెరిగాయి. రీఫండ్‌ల తర్వాత రూ.1.61 లక్షలకోట్లుగా ఉంది. అయితే ఫిబ్రవరినెల రీఫండ్లు ప్రస్తుతం సమీక్షలో ఉన్నాయి. ఇలాంటి రివ్యూలు 10.2శాతంపెరిగి రూ.22,595 కోట్లవరకూ ఉన్నట్లు అంచనా. ఆర్థికసంవత్సరానికి గాను ప్రభుత్వం జిఎస్టీ వసూళ్లలో 11శాతం వృదిధ అంచనాలువేసింది. వార్షిక రాబడులు రూ.11.78 లక్షలకోట్లుగా ఉంటాయని తెలిపింది. వాటిలోనే కేంద్ర జిఎస్టీ, పరిహారం సెస్సులు కూడా ఉంటాయి. గతనెలలో మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటకల్లో భారీ వసూళ్లు ఉన్నాయి. హర్యానా, యూపి, ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

లక్షద్వీప్, అండమాన్‌న ఇకోబార్ దీవులు, లడక్, మిజోరమ్, నాగాలాండ్; మణిపూర్‌లలో తక్కువ జిఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. అలాగే ఫిబ్రవరినెలకుగాను పరిహారం సుంకం రూ.5063 కోట్లుగా ఉంది.

# రూ.26.84 లక్షలకోట్ల యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, మార్చి 1:** యుపిఐ లావాదేవీలు ఫిబ్రవరిలో ఆరుశాతం తగ్గాయి. 20.39 బిలియన్ లావాదేవీలు జరిగాయని అంచనా. విలువలపరంగా కూడా ఐదుశాతం తగ్గి రూ.26.84 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. ఫిబ్రవరి నెలలో తక్కువ రోజులు ఉండటమే ఇందుకు కారణమని నిపుణుల అంచనా. జనవరిలో లావాదేవీలు 21.70 బిలియన్ లావాదేవీలుజరిగి రూ.28.33 లక్షలకోట్లు విలువైన చెల్లింపులు జమలు జరిగాయి. ఫిబ్రవరిలో రోజువారి లావాదేవీలు 728 మిలియన్లుపెరిగాయి. విలువలు 95,865కోట్లుగా ఉన్నాయి. జనవరిలో అయితే 700 మిలియన్ లావాదేవీల్లో రూ.91,403 కోట్లవరకూ ఉన్నట్లు అంచనా. నెలవారీగా కూడా స్వల్పస్థాయిలో మాత్రమే పెరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా యుపిఐ లావాదేవీలకు మరింత బూమ్ వచ్చింది. నిరంతరాయంగా చెల్లింపులు, 24 గంటల్లో ఎప్పుడైనా చేసుకునే వెసులుబాటు రావడంతో యుపిఐ లావాదేవీలుభారీస్థాయిలోనే జరుగుతున్నట్లు క్యాఫ్‌ఫ్రీ పేమెంట్స్ సిఇఒ ఆకాష్ సిన్హా అన్నారు. డిసెంబరులో ఈ చెల్లింపులు 21.63 బిలియన్‌లవరకూ జరిగి రూ.27.97లక్షలకోట్లుగా ఉన్నాయి. వార్షిక పద్ధతిలోచూస్తే యుపిఐ లావాదేవీలు 27శాతంపెరిగాయి. విలువలపరంగా కూడా 22శాతం పెరిగినట్లు ఆయన చెప్పారు. ఇక బ్యాంకుల్లో ఉన్న ఐఎంపిఎస్ లావాదేవీలు 10శాతం తగ్గి 336 మిలియన్ల లావాదేవీలుజరిగాయి. అదే జనవరిలో 374 మిలియన్లుజరిగాయి. డిసెంబరులో 6.62 లక్షలకోట్ల విలుఐవన 380 మిలియన్ల ఐఎంపిఎస్ లావాదేవీలుజరిగాయి. అదే జనవరిలో 12.07 మిలియన్ల లావాదేవీలుజరిగాయి. ఇక రోజువారి ఐఎంపిఎస్ లావాదేవీలు రూ.21,709 కోట్లుగా ఉన్నట్లు అంచనా. ఇక ఫాస్టాగ్ లావాదేవీలు ఫిబ్రవరిలో ఆరుశాతం తగ్గి 350 మిలియన్లుగానే ఉన్నాయి. అదే జనవరిలో 373 మిలియన్లుజరిగాయి. విలువలపరంగా కూడా 4శాతం క్షీణించి 6925 కోట్లుగా ఉన్నాయి. జనవరిలో 7232 కోట్లు ఉన్నట్లు అంచనా. ఆధార్‌అనుసంధానితచెల్లింపులు 90 మిలియన్లుగా ఉన్నాయి.




వాణిజ్యం

# వాణిజ్య సిలిండర్ ధరలు పెంచిన చమురు కంపెనీలు!



**ముంబయి, మార్చి 1:** ఇండియన్ చమురు మార్కెటింగ్ కంపెనీలు వాణిజ్య సిలిండర్ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. 19 కిలోల కమర్షియల్ సిలిండర్‌పై రూ.28 నుంచి రూ.31 వరకు పెరగ్గా.. డొమెస్టిక్ 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచాయి. ప్రతీ నెలా 1వ తేదీన గ్యాస్ సిలిండర్ కొత్త ధరలను కంపెనీలు ప్రకటిస్తూ ఉంటాయి. అందులో భాగంగా మార్చి 1న గ్యాస్ సిలిండర్ ధరల్లో కంపెనీలు మార్పులు చేశాయి. డొమెస్టిక్ సిలిండర్ ధరలు గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు జరగలేదు. హైదరాబాద్‌లో 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.905.00 వద్ద కొనసాగుతోంది. రవాణా, నిర్వహణ ఛార్జీల కారణంగా ప్రాంతాలను బట్టి గ్యాస్ ధరల్లో మార్పులు ఉంటాయి. చివరిసారిగా గత ఏడాది ఏప్రిల్ 8న వీటి ధరలను సవరించగా అప్పటినుంచి ఎలాంటి మార్పు లేదు. రెస్టారెంట్లు, హోటల్స్, ధాబాలు ఇతర వ్యాపార అవసరాల కోసం ఉపయోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయి. ఫిబ్రవరిలో 19 కిలోల సిలిండర్ ధరలు రూ.48 నుంచి రూ.50 వరకు పెరగ్గా ఈనెల 1న మళ్లీ పెంచాయి. ప్రాంతాలను బట్టి రూ.28 నుంచి రూ.31 వరకు ధరలు పెరిగాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఢిల్లీలో 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.1768.50గా ఉంది. గతంలో రూ.1740.50గా ఉండేది కోల్‌కత్తాలో రూ.1844.50గా ఉండగా ఇప్పుడు రూ.1875.50కి పెరిగింది ముంబైలో గతంలో రూ.1692గా ఉండగా ఇప్పుడు రూ.1720.50కి చేరుకుంది చెన్నైలో గతంలో రూ.1899.50గా ధర ఉండగా ఇప్పుడు రూ.1929కి పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps